వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

సోమవారం 7, సెప్టెంబర్ 2026 | 16 పేజీలు

వినూత్న ఉత్పత్తులతో స్వయం ఉపాధికి అవకాశాలు

16లో.. జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి..

ఉక్కపోతతో ఉక్కిరి బిక్కిరి

- తీవ్రమవుతున్న ఎల్ నినో ప్రభావం
- వర్షఋతువులో జాడ లేని వర్షాలు
- రుతుపవనాలపై ప్రభావం చూపుతున్న ఎల్ నినో
- అడుగంటుతున్న భూగర్భ జలాలు
- తగ్గిన వరి సాగు విస్తీర్ణం, తగ్గనున్న పంట దిగుబడి

పెరిగిన ఉష్ణోగ్రతలతో బెంబేలెత్తుతున్న జనం

ప్రభాతవార్త, హన్మకొండ టౌన్:

శ్రావణ మాసాన్ని వర్షఋతువుగా పేర్కొంటారు. శ్రావణ మాసంలో ఆశించిన వర్షాలు కురుస్తాయని ప్రతి ఒక్కరూ భావించారు. వ్యవసాయ పనులు ముందుకు సాగుతాయని సంతోషపడ్డారు. వర్ష ఋతువులో కష్టాలు గట్టెకుతాయని ఆశించిన అన్నదాతకు నిరాశే ఎదురైంది. శ్రావణమాసం ప్రారంభమై 20 రోజులు గడిచిన వర్షాలు జాడ లేకుండా పోయాయి. వాతావరణం చల్లబడి అధిక వర్షపాతం నమోదవుతుందని ఆశించిన ప్రజలకు తీవ్ర వర్షాభావ పరిస్థితులు ఏర్పడ్డాయి. భూగర్భ నీటిమట్టం రోజురోజుకు అడుగంటుతుంది. దీంతో సాగు, తాగునీటి సమస్య తీవ్రమౌతుంది. వరి సాగు విస్తీర్ణం ఈ వానాకాలంలో తగ్గింది. పంట దిగుబడి కూడా తగ్గే అవకాశాలు మెండుగా కనిపిస్తున్నాయి. కొందరు రైతులు క్రాఫ్ హాలిడే ప్రకటించారు. వ్యవసాయ పనులకు పుల్ స్టాప్ పెట్టి ఆకాశం వైపు ఎదురుచూస్తున్నారు.

2లో..

రైతుల చిరకాల స్వప్నం నెరవేరుతున్న వేళ

-పాఖాల వాగుపై పూర్తికావస్తున్న బ్రిడ్జి, చెక్‌డ్యామ్ నిర్మాణం

-బ్రిడ్జి నిర్మాణంతో పెరిగిన భూముల ధరలు

-పదివేల ఎకరాల ఆయకట్టు రైతులకు మేలు

-తగ్గనున్న దూర భారం, తీరనున్న కష్టాలు

-హర్షాతిరేకం వ్యక్తం చేస్తున్న రైతన్నలు

16లో..

2లో..

కరువు నీడలో వినాయక ఉత్సవాలు...!

చెరువులు, కుంటల్లో నీటి జాడలేవి?

వినాయక చవితికి తప్పని ఎల్ నినో ఎఫెక్ట్

చిన్న విగ్రహాలకే ప్రాధాన్యం

ఉత్సవ కమిటీల ముందున్న గణనాధుల నిమజ్జనం సవాల్

(పరకాల ప్రభాత వార్త)

ఎల్ నినో ప్రభావం ఈసారి వ్యవసాయాన్నే కాదు.. వినాయక చవితి ఉత్సవాలనూ వెంటాడుతోంది. ఇప్పటికే వర్షాభావ పరిస్థితులతో పరకాల డివిజన్ వ్యాప్తంగా పంటలు ఎండిపోతుండగా రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. చెరువులు, కుంటలు, వాగులు, వంకలు నీటి జాడ లేక వెలవెలబోతుండగా, ఇప్పుడు గణేష్ నిమజ్జనం ఎలా నిర్వహించాలనే ప్రశ్న అధికార యంత్రాంగం, ఉత్సవ కమిటీల ముందున్న ప్రధాన సవాల్ గా మారింది.ప్రతి ఏడాది పరకాల పట్టణంలో వందకు పైగా వినాయక విగ్రహాలను ప్రతిష్ఠిస్తారు. చిన్న, పెద్ద విగ్రహాలను చలివాగు వద్ద నిమజ్జనం చేస్తుంటారు. అయితే ఈసారి పరిస్థితి పూర్తిగా భిన్నంగా కనిపిస్తోంది.

ఉక్కపోతతో ఉక్కిరి బిక్కిరి

మొదటి పేజీ తరువాయి..

నాలుగైదు రోజులుగా ఎండ తీవ్రతతో పాటు ఉక్క పోత అధికమైంది. ఉక్క పూతకు జనం ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. విద్యుత్తు వాడకం పెరిగింది. ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లేవారు కార్యాలయాల్లోనే ఉండాల్సిన పరిస్థితి నెలకొంది. వాతావరణం లో మార్పుల ప్రభావంతో ఉష్ణోగ్రతలు పెరగడం తద్వారా ఉబ్బ తీవ్రతరం కావడంతో జనజీవనం అస్తవ్యస్తంగా తయారైంది. శ్రావణ మాసంలో సైతం కూలర్లను ఏసీలను వినియోగించాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. ఎప్పుడు ఈ రకమైన పరిస్థితి శ్రావణమాసంలో కనిపించలేదని ప్రజలు పేర్కొంటున్నారు. సూపర్ ఎల్ నినో వచ్చేస్తుందని అంతర్జాతీయ వాతావరణ సంస్థ పేర్కొంది. సూపర్ ఎల్ నినో ప్రభావం 2027 ఫిబ్రవరి వరకు ఉంటుందని అంతర్జాతీయ వాతావరణ సంస్థ సూచించింది. ఇకముందు ఈ ప్రభావము పెరగవచ్చని పేర్కొంది. దీంతో జనం ఆందోళన చెందుతున్నారు. ఎల్ నినో ప్రభావం కారణంగా కీలకమైన నైరుతి రుతుపవనాలపై ప్రభావం చూపుతుంది. వర్షాలు కురవకుండా అడ్డుపడుతుంది. ఋతుపవనాలు బలహీనంగా ఉండడంతోపాటు వడగాల్పులు పెరుగుతుంటాయి. ఈ సంవత్సరం ఏర్పడ్డ ఎల్ నినో చరిత్రలో ఎన్నడూ లేనంత తీవ్రంగా ఉంటుందని అంతర్జాతీయ వాతావరణ సంస్థ సూచించింది. పసిఫిక్ మహాసముద్ర ప్రాంతంలోని ఉపరితల ఉష్ణోగ్రతలు అసాధారణ రీతిలో ఉండడం ఇందుకు కారణం అంటున్నారు. జూన్ మాసం నుండి ఉష్ణోగ్రతలను పరిశీలిస్తే పెరుగుతున్నాయి. భూగర్భ నీటిమట్టం సైతం అడుగంటుతుంది. భారతదేశంలో ఎల్ నినో ప్రభావం ఎక్కువగా ఉందని పేర్కొంటున్నారు. రానున్న రెండు మూడు నెలలు దేశవ్యాప్తంగా ఉష్ణోగ్రతలు పెరుగుతాయని అంతర్జాతీయ వాతావరణ సంస్థ సూచించింది. దీంతో భూగర్భ జలం మరింత అడుగంటక తప్పదు. తీవ్ర తాగునీటి సమస్య కూడా ఏర్పడుతుంది. వాతావరణ శాఖ అంచనాల మేరకు భూగర్భ నీటిమట్టం మైనస్ మీటర్లలోకి పడిపోయింది. సూపర్ ఎల్ నినో ప్రభావము భారతదేశంపై తీవ్రంగా చూపుతున్న నేపథ్యంలో రానున్న మూడు మాసాలలో పరిస్థితులను అంచనా వేసుకొని జనం ఆందోళన చెందుతున్నారు. రైతులు మాత్రం బోర్లు, వ్యవసాయ బావుల నిర్మాణం చేపట్టి పంటల సాగుపై దృష్టి సారించారు. భూగర్భ నీటిమట్టం అడుగంటుతున్న నేపథ్యంలో బోర్లు బావుల నుండి పూర్తిస్థాయిలో నీరు అందకపోవడంతో ఇబ్బందులు తప్పడం లేదు. ఎక్కువ శాతం మంది రైతులు బోర్ల నిర్మాణం చేపడుతున్న నేపద్యంలో నీటి అధిక వినియోగం కారణంగా భూగర్భ నీటిమట్టం తగ్గుతుంది. ఒకవైపు గృహ రంగం, మరోవైపు వ్యవసాయ రంగాలలో విద్యుత్ వినియోగం పెరగడంతో ఎలినినో ప్రభావం తీవ్రమవుతే విద్యుత్తు కూడా సక్రమంగా సరఫరా అయ్యే పరిస్థితి కనిపించడం లేదు. ఈ రెండు రంగాలపై విద్యుత్ ప్రభావం కూడా పడనుంది. విద్యుత్తు కోతలు విధిస్తారా అనే సందేహం ప్రజల్లో వ్యక్తం అవుతుంది. ఉదయం, రాత్రి వేళల్లో కూడా కూలర్లు, ఏసీలు వినియోగిస్తుండడంతో విద్యుత్ వినియోగం పెరిగింది. ఒకవైపు వ్యవసాయ రంగం మరోవైపు గృహ రంగాలలో విద్యుత్ వినియోగం పెరుగుతున్న నేపథ్యంలో భవిష్యత్తు ఎలా ఉంటుందా అని ఆందోళన చెందుతున్నారు. ఈ వానాకాలంలో వరి సాగు విస్తీర్ణం కూడా 50!! తగ్గిపోయింది. పంట దిగుబడి తగ్గుతుంది. తద్వారా డిమాండ్ పెరగడంతోపాటు ధరలు కూడా పెరుగుతాయి. ఇప్పటికే సన్న బియ్యం ధర కిలో 80 రూపాయల పైచిలుకు పలుకుతుంది. వానాకాలం సీజన్ పూర్తి అయ్యేనాటికి 100 రూపాయలు దాటే అవకాశాలు లేకపోలేదు. ఆరుతడి పంటలు సాగు చేసినప్పటికీ తీవ్ర వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో అన్నదాత నష్టపోతున్నారు. కందులు, పెసలు, వేరుశనగ, మొక్కజొన్న ధరలు కూడా చుక్కలనంటే పరిస్థితులు ఏర్పడుతున్నాయి. తీవ్ర వర్షాభావ పరిస్థితులు పంటల సాగు, తాగు సాగునీటి, వివిధ రకాల వస్తువుల ధరలపై తీవ్ర ప్రభావాన్ని భవిష్యత్తులో చూపనున్నాయి. ఈ సంవత్సరం ప్రజలు గడ్డు పరిస్థితులను ఎదుర్కోక తప్పదని అర్థమవుతుంది.

రాష్ట్రంలో కన్నతల్లిలాంటి కాంగ్రెస్ పాలన నడుస్తుంది

- మండలకాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వగలబోయిన యాదగిరిగౌడ్

తరిగొప్పుల, సెప్టెంబరు 6 ప్రభాతవార్త :

రాష్ట్రంలో నడుస్తున్నది రాబందుల పాలన కాదని, కన్నతల్లి లాంటి కాంగ్రెస్ పాలన నడుస్తుందని తరిగొప్పుల మండలకాంగ్రెస్ అధ్యక్షుడు వగలబోయిన యాదగిరిగౌడ్ ఆదివారం అన్నారు. జిల్లాకేంద్రంలో నిర్వహించిన ప్రజాపాలన వెయ్యిరోజుల వేడుకలపై బిఆర్ఎస్ నాయకులు చేసిన తప్పుడు వ్యాఖ్యలను ఆయన తీవ్రంగా ఖండించారు. గతంలో పదేళ్లు ప్రజలను దోచుకుని, భూకబ్జాలు చేసిన బిఆర్ఎస్ నాయకులు, కాంగ్రెస్ సంక్షేమపథకాలతో ప్రజలు సంతోషంగా ఉండడంచూసి ఓర్వలేక తప్పుడు ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. ఇందిరమ్మ ఇండ్లు, ఉచితబస్సు, సన్నబియ్యం, 200యూనిట్లు ఉచితవిద్యుత్, సీసీరోడ్లు, విఓ భవనాలు, ఎస్సి వర్గీకరణ, బీసీ కులగణన, 70వేలఉద్యోగాలు, రైతు రుణమాఫీ, రైతుభరోసా, సన్నవడ్లకు రూ.500బోనస్, కొత్త రేషన్‌కార్డులు వంటి పథకాలు కాంగ్రెస్ ప్రభుత్వంలో అందుతున్నాయన్నారు. జనగామలో దొంగఓట్లతో గెలిచి 6ఏళ్లు ఎమ్మెల్సీగా ఉండి ఏంఅభివృద్ధి చేశారో చెప్పాలని ప్రశ్నించారు. కాంగ్రెస్ ఇస్తున్న ఇండ్లకు, భవనాలకు భూమిపూజలు చేసి కొబ్బరికాయలు కొట్టి, మళ్లీ కాంగ్రెస్ ఏమీ చేయలేదనడం సిగ్గుచేటన్నారు. బిఆర్ఎస్ పాలనకు ప్రజలు స్వస్తిపలికారని, మరో పదేళ్లు కాంగ్రెస్ ప్రభుత్వమే ఉంటుందన్నారు. కార్యక్రమంలో తరిగొప్పుల గ్రామ అధ్యక్షుడు పండుగ కనకయ్య, నాయకులు బృంగి శివకుమార్, పింగిలి ఇంద్రారెడ్డి, సిరిగిరి దాను, పలుచని రవి పాల్గొన్నారు.

కరువు నీడలో వినాయక ఉత్సవాలు...!

మొదటి పేజీ తరువాయి..

ఎండిపోయిన చలివాగు...

గత కొన్నేళ్లలో ఎన్నడూ లేని విధంగా చలివాగు లో నీటి ప్రవాహం దాదాపు కనిపించకుండా పోయింది. దీంతో పట్టణంలోని ప్రధాన నిమజ్జన కేంద్రం నీటి కొరతను ఎదుర్కొంటున్నాయి.సాధారణంగా నిమజ్జన రోజున వందలాది మంది భక్తులు, వందలాది వాహనాలు పాల్గొంటాయి. పెద్ద విగ్రహాలను వాగులో కి తరలించడం కోసం తగినంత నీటి మట్టం అవసరం. కానీ ప్రస్తుతం ఆ పరిస్థితి లేకపోవడంతో ప్రత్యామ్నాయ ఏర్పాట్లపై చర్చ జరుగుతోంది.

చిన్న విగ్రహాలకే ప్రాధాన్యం:

నీటి కొరత దృష్ట్యా ఈసారి భారీ విగ్రహాల కంటే చిన్న పరిమాణంలోని విగ్రహాలను ప్రతిష్ఠించాలని ప్రజలకు సూచిస్తున్నారు. పర్యావరణహిత మట్టి విగ్రహాలను ప్రోత్సహించడమే కాకుండా, కృత్రిమ నిమజ్జన కుంటల ఏర్పాటుపైనా అధికారులు దృష్టి సారిస్తున్నారు. వినాయక ఉత్సవ కమిటీలకు కూడా నిమజ్జన ఏర్పాట్లపై ముందుగానే సూచనలు జారీ చేసే అవకాశం ఉందని తెలుస్తోంది. ముఖ్యంగా పట్టణ పరిధిలో ఎక్కువ విగ్రహాలు ఉండే ప్రాంతాల వద్ద ప్రత్యేక ఏర్పాట్లను పరిశీలిస్తున్నారు.

పట్టణానికే కాదు.. గ్రామాలకూ కష్టాలే..!

పరకాల పట్టణమే కాకుండా శాయంపేట, ఆత్మకూరు దామెర,నడికూడ వంటి ప్రాంతాల్లో కూడా ఇదే పరిస్థితి నెలకొంది. ఇటీవల గ్రామీణ ప్రాంతాల్లో కూడా వినాయక ఉత్సవాలు పెద్ద ఎత్తున నిర్వహించడం ఆనవాయితీగా మారింది. తొమ్మిది రోజులు విగ్రహాలను ఉంచి ఘనంగా నిమజ్జనం చేస్తుంటారు.అయితే ఈసారి గ్రామాల్లోని చెరువులు, కుంటలు పూర్తిగా ఎండిపోవడంతో నిమజ్జనానికి అనువైన ప్రదేశాలు కనిపించడం లేదు. కొన్ని గ్రామాల్లో బోర్లు, వ్యవసాయ కుంటలు లేదా తాత్కాలిక ట్యాంకులలో నిమజ్జనం నిర్వహించే అవకాశాలను పరిశీలిస్తున్నారు.

కరవు తీవ్రతకు మరో నిదర్శనం:

వ్యవసాయానికి నీరు లేదు.. పశువులకు మేత లేదు... ప్రజలకు తాగునీరు కరువైంది.. ఇప్పుడు దేవుడి నిమజ్జనానికీ నీరు వెతుక్కోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఒకప్పుడు సెప్టెంబర్ నాటికి నిండుగా కనిపించే చెరువులు, ప్రవహించే కాలువలు, కళకళలాడే వాగులు ఇప్పుడు వెలవెలబోతుండటం డివిజన్ లో నెలకొన్న కరవు తీవ్రతకు అద్దం పడుతోంది. వినాయక చవితి వేడుకలు ప్రారంభమవుతున్న వేళ నిమజ్జనం కోసం ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయడం అధికార యంత్రాంగానికి పెద్ద సవాల్ గా మారింది. నీటి కొరత మధ్య భక్తుల మనోభావాలు దెబ్బతినకుండా, పర్యావరణానికి హాని కలగకుండా నిమజ్జన కార్యక్రమాలను నిర్వహించేందుకు అధికారులు, ఉత్సవ కమిటీలు, ప్రజలు సమన్వయంతో ముందుకు రావాల్సిన అవసరం ఏర్పడింది.

గుండ్లగడ్డ కిష్టబావి శ్రీ లక్ష్మీగణపతి ఆలయానికి నూతనకమిటీ

జనగామ టౌన్, సెప్టెంబరు 6 ప్రభాతవార్త :

జనగామ పట్టణంలోని గుండ్లగడ్డ కిష్టబావివద్ద ఉన్న శ్రీలక్ష్మీగణపతి దేవాలయానికి నూతన కమిటీని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గత 39ఏళ్లుగా స్థానికులు, పెద్దలు, యువతీ యువకులు ఐకమత్యంతో గణేష్ నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు. ఉత్సవాల సందర్భంగా వార్డులో పండుగ వాతావరణం నెలకొంటోంది.కిష్టబావివద్ద కొలువైన గణపతిని భక్తిశ్రద్ధలతో పూజిస్తే కోరిన కోరికలు నెరవేరుతాయనే విశ్వాసం భక్తుల్లో ఉంది. ఆలయాన్ని మరింత అభివృద్ధి చేయడంతోపాటు భవిష్యత్‌లో ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు వార్డులోని ప్రముఖులు, పెద్దలు, యువకులు సమావేశమై నూతన ఆలయ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

- శ్రీలక్ష్మీగణపతి ఆలయ నూతన కమిటీ..:

నూతన కమిటీ అధ్యక్షుడిగా గట్టు రమేశ్, ఉపాధ్యక్షుడిగా చిదిరాల బాబురావు, కోశాధికారిగా కోయల్కర్ శేషు విరాట్‌జీ, ప్రధాన కార్యదర్శిగా గుధినేని త్రయంబకేశ్, గౌరవ అధ్యక్షుడిగా వడ్డల లింగమూర్తి ఎన్నికయ్యారు.సహాయ కార్యదర్శులుగా ఆకుల నరేష్, గోగికర్ శివాజి, కొత్తపల్లి సత్తయ్య, ఆర్గనైజర్‌గా చెల్లోజు నవీన్‌చారి బాధ్యతలు చేపట్టారు. ముఖ్య సలహాదారులుగా ఎర్రమళ్ల సుధాకర్, మిర్యాల రమేష్, కొండ వీరేశం, ఆర్మీ ప్రవీణ్‌కుమార్, మురళిలను ఎన్నుకున్నారు.నూతన కమిటీ రెండేళ్ల పాటు కొనసాగుతూ ఆలయ అభివృద్ధికి కృషిచేయాలని, భక్తులకు మరిన్ని సౌకర్యాలు కల్పించడంతోపాటు గణేష్ నవరాత్రి ఉత్సవాలను మరింత వైభవంగా నిర్వహించాలని నిర్ణయించింది.

ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చని కాంగ్రెస్ ప్రభుత్వం

- బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పింగిలి జగన్మోహన్‌రెడ్డి

తరిగొప్పుల, సెప్టెంబరు 6 ప్రభాతవార్త :

మోసపూరిత హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ రాష్ట్రప్రభుత్వం ప్రజలగోస పుచ్చుకుంటుందని బీఆర్ఎస్ మండలఅధ్యక్షుడు పింగిలి జగన్మోహన్‌రెడ్డి అన్నారు. ఆదివారం తరిగొప్పుల మండలకేంద్రంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలకు అనేకసంక్షేమ పథకాలు అందజేసిందని, అటువంటి బిఆర్ఎస్‌పై కాంగ్రెస్ నాయకులు అసత్య ప్రచారాలు చేయడం మానుకోవాలని హెచ్చరించారు. గతంలో కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న పదేళ్లలో కట్టిన డబుల్‌బెడ్ రూం ఇండ్లు, కాళేశ్వరం, రైతుబంధు, కల్యాణ లక్ష్మి, కేసీఆర్ కిట్‌వంటి పథకాలు కాంగ్రెస్

ప్రభుత్వానికి కనిపించడం లేదాఅని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయకుండా ప్రజలను మభ్యపెడుతోందని, ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నిస్తే కాంగ్రెస్ నాయకులు వ్యక్తిగత విమర్శలకు దిగుతున్నారని, ఇది సరైన పద్ధతి కాదని, ప్రజాసమస్యలపై తప్పకుండా సమాధానం చెప్పాలని సూచించారు. ప్రజలంతా కేసీఆర్ పాలనకోసం ఎదురు చూస్తున్నారని, రాబోయే రోజుల్లో కాంగ్రెస్‌కు ప్రజలే బుద్ధి చెబుతారని హెచ్చరించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండలఅధికార ప్రతినిధి చిలువేరు లింగం, నాయకులు ఏడెల్లి శ్రీనివాస్ రెడ్డి, బత్తిని సురేందర్, నేతుల సత్తయ్య చింతల జైపాల్, సుంకరి కనకరాజు, కొండకుమార్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామ పంచాయతీకి 550 గజాల భూదానం

- పంచాయతీ భవనం, రామమందిర నిర్మాణానికి స్థలం అప్పగింత

ధర్మసాగర్, సెప్టెంబర్ 6 (ప్రభాతవార్త):

గ్రామాభివృద్ధి కోసం ముప్పారం గ్రామానికి చెందిన చింతలపాటి సుధీర్‌రెడ్డి, చింతలపాటి సుకన్యలు తమకు చెందిన 550 గజాల ఖాళీ స్థలాన్ని ఎలాంటి ఆర్థిక ప్రతిఫలం ఆశించకుండా గ్రామ పంచాయతీకి దానం చేశారు. పంచాయతీ భవనం, రామమందిర నిర్మాణం కోసం ఆదివారం నోటరీ పూర్వకంగా స్థలాన్ని సర్పంచ్ గుంటుపల్లి రేణుక వెంకట్, మాజీ ఎంపీటీసీ పెద్ది శ్రీనివాస్‌లకు అప్పగించారు.ఈ సందర్భంగా దాతలు మాట్లాడుతూ, తమ తండ్రి దివంగత చింతలపాటి రామచంద్రారెడ్డి పేరిట ఉన్న స్థలాల్లో తమ వాటాను గ్రామాభివృద్ధికి అందించడం ద్వారా ఆయన జ్ఞాపకాలను చిరస్థాయిగా నిలుపుతున్నామని తెలిపారు. ప్రజా ప్రయోజనాల కోసం విలువైన స్థలాన్ని దానం చేసిన దాతలను గ్రామస్థులు అభినందించారు.మన ఊరి అభివృద్ధి కోసం మన వంతు బాధ్యత అనే స్ఫూర్తితో దాతలు తీసుకున్న నిర్ణయం ఆదర్శనీయమని సర్పంచ్ రేణుక, ఉపసర్పంచ్ కుమారస్వామి అన్నారు. గ్రామంలో ప్రభుత్వ భవనాలు, ఇతర అభివృద్ధి కార్యక్రమాలకు దాతలు ముందుకు వచ్చి సహకరించాలని సర్పంచ్ రేణుక కోరారు.

ప్రమాదంలో గాయపడిన ఉపాధ్యాయుడికి రూ.1,21,000 ఆర్థిక సాయం

కమలాపూర్: ప్రభాతవార్త: ఇటీవల హసన్ పర్తిలో జరిగిన రోడ్డు

ప్రమాదంలో గాయపడి చికిత్స అనంతరం ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్న కమలాపూర్ మోడల్ స్కూల్ పీడీ రాజును ఆయన పూర్వ సహోద్యోగుల బృందం పరామర్శించింది.2013 నుండి 2023 వరకు కలిసి పనిచేసిన సహోద్యోగులు శుక్రవారం కమలాపూర్ లోని ఆయన స్వగృహానికి వెళ్లి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు.ఈ సందర్భంగా సహోద్యోగులందరూ స్వచ్ఛందంగా సేకరించిన రూ.1,21,000 ఆర్థిక సహాయాన్ని రాజు కుటుంబానికి అందజేశారు.అనంతరం వారు మాట్లాడుతూ కష్టకాలంలో సహోద్యోగికి అండగా నిలవడం తమ మానవీయ బాధ్యత అని, రాజు సార్ త్వరగా సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకుని మళ్లీ విధుల్లో చేరాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామని తెలిపారు. సహకరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో స్వప్న, నాగమణి, కల్పన, వీరకుమార్, ప్రభాకర్, మహేందర్, శ్రీనివాస్, రాజు, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

మాసు సమ్మక్క మృతి తీరని లోటు: పవన్ కళ్యాణ్

కమలాపూర్: ప్రభాతవార్త:

కమలాపూర్ మండలంలోని మర్రిపల్లిగూడెం గ్రామానికి చెందిన మాసు సమ్మక్క మృతి తీరని లోటని పూర్వ విద్యార్థి నాయకుడు ఒస్కుల పవన్ కళ్యాణ్ అన్నారు.ఆదివారం సమ్మక్క దశదినకర్మ సందర్భంగా ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ జమ్మికుంట, హుజురాబాద్, వరంగల్ ఎంజీఎం ప్రాంతాల్లో దాదాపు 100 మంది నిరుపేదలు, ఆకలితో అలమటిస్తున్న వారికి అన్నదానం చేశారు.ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ సమ్మక్క తాను పస్తులుండి అయినా ఇతరుల ఆకలి తీర్చే గొప్ప మనసున్న మహిళ అని కొనియాడారు. చిన్నప్పటి నుండే పిల్లలను ప్రయోజకులను చేయాలని ఉన్నత విద్యను అందించిందని, తన కుమారుడిని ఉపాధ్యాయుడిగా తీర్చిదిద్ది వేలాది మంది విద్యార్థులకు పరోక్షంగా విద్యను అందించిన గొప్ప తల్లి అని అన్నారు. ఇంటికి వచ్చిన వారికి లేదనకుండా అన్నం పెట్టే ఆమె గుణం స్ఫూర్తిదాయకమన్నారు.సమ్మక్క ఆలోచనలకు అనుగుణంగానే ఈరోజు ఫుడ్ డొనేషన్ కార్యక్రమాన్ని చేపట్టామని పవన్ తెలిపారు.

ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నా: ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి

- పోచమ్మకుంటలో రూ.40 లక్షల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే నాయిని

ప్రభాతవార్త సుబేదారి: వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలోని 54వ

డివిజన్ పోచమ్మకుంటలో రూ.40 లక్షలతో చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి శంకుస్థాపన చేశారు. పోచమ్మ బోనాల సందర్భంగా పోచమ్మ దేవాలయంలో అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని మాట్లాడుతూ.. ఎన్నికల ముందు పాదయాత్రలు, ప్రజలతో సమావేశాల సందర్భంగా ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తుండటం తనకు ఎంతో సంతోషంగా ఉందన్నారు. ప్రజల నుంచి వచ్చిన ప్రతి సమస్యపై ప్రత్యేక దృష్టి సారించి, సాధ్యమైనంత త్వరగా పరిష్కరించేందుకు కృషి చేస్తున్నానని తెలిపారు.పోచమ్మకుంట తనకు ప్రత్యేకమైన ప్రాంతమని, తన ఇల్లు కూడా ఇదే డివిజన్‌లో ఉండటంతో ఈ ప్రాంత అభివృద్ధిపై మరింత శ్రద్ధ వహిస్తున్నానని చెప్పారు. ప్రజలు తమకు అవసరమైన అభివృద్ధి పనులపై ప్రతిపాదనలు అందిస్తే వాటిని ప్రాధాన్యత క్రమంలో పూర్తి చేస్తానని హామీ ఇచ్చారు.పోచమ్మకుంటలో కమ్యూనిటీ భవన్ నిర్మాణం, పోచమ్మ దేవాలయ అభివృద్ధి, అంతర్గత రోడ్ల నిర్మాణం తదితర పనులకు నిధులు కేటాయించినట్లు ఎమ్మెల్యే తెలిపారు. రోడ్లకు సంబంధించిన పనులను త్వరలోనే పరిశీలించి, ఏయే ప్రాంతాల్లో రోడ్లు అవసరమో గుర్తించి పనులు చేపడతామని చెప్పారు.అదేవిధంగా పోచమ్మకుంట శ్మశానవాటికను ఆధునికంగా, సుందరంగా అభివృద్ధి చేయనున్నట్లు వెల్లడించారు. గార్డెన్ తరహాలో ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించడంతో పాటు అవసరమైన గదులు, ఇతర మౌలిక వసతులు ఏర్పాటు చేస్తామని తెలిపారు.ప్రజలు ఎలాంటి భయాందోళనలకు గురికావాల్సిన అవసరం లేదని, అభివృద్ధి పనుల విషయంలో తాను ప్రజలకు అందుబాటులో ఉంటానని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. రెవెన్యూ, పోలీస్ శాఖల సమన్వయంతో అవసరమైన సమస్యలను పరిష్కరిస్తామని చెప్పారు.పోచమ్మకుంట ప్రజలు రాజకీయ పార్టీలకు అతీతంగా గత పాలనలో జరిగిన అభివృద్ధి, ప్రస్తుత ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధిని బేరీజు వేసుకుని నిర్ణయం తీసుకోవాలని సూచించారు. కులం, పార్టీ పేరుతో కాకుండా ప్రజలకు ఎవరు అభివృద్ధి చేస్తారో వారిని ఆదరించాలని కోరారు.ఇళ్లులేని పేదలకు ఇందిరమ్మ ఇళ్లతో పాటు ప్రభుత్వం ప్రతిపాదిస్తున్న కొత్త గృహ నిర్మాణ పథకాల ద్వారా ప్రయోజనం కల్పించేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే నాయిని తెలిపారు. అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు.పోచమ్మకుంటను ప్రత్యేకంగా దత్తత తీసుకుని అభివృద్ధి కార్యక్రమాలను మరింత వేగంగా ముందుకు తీసుకెళ్తానని ఎమ్మెల్యే నాయిని పునరుద్ఘాటించారు.

నూతన సీఐ కొండ్ర శ్రీనును కలిసిన బీఆర్ఎస్ నాయకులు

ఎల్కతుర్తి సెప్టెంబర్ 6 ప్రభాతవార్త: హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలానికి నూతనంగా వచ్చిన సీఐ కొండ్ర శ్రీనును బీఆర్ఎస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.మండల ప్రజలకు పారదర్శకంగా సేవలు అందిస్తూ, శాంతిభద్రతల పరిరక్షణలో సమర్థవంతంగా విధులు నిర్వహించాలని నాయకులు కోరారు.ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ శ్రీపతి రవీందర్ గౌడ్, మండల పార్టీ అధ్యక్షుడు పిట్టల మహేందర్, కడారి రాజు, గోల్లే మహేందర్, గుండా ప్రతాపరెడ్డి, మునిగడప శేషగిరి, ఎల్తూరి స్వామి, గోలిపెల్లి రవి, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

నేరాలు-దారుణాలు

కరుణాపురం స్టేజి వద్ద వీధి కుక్క బీభత్సం

- వ్యక్తిపై అకస్మాత్తుగా దాడి.. తీవ్ర గాయాలు

- 108 సిబ్బంది అప్రమత్తతతో ఎంజీఎంకు తరలింపు

ధర్మసాగర్, సెప్టెంబర్ 6 (ప్రభాతవార్త):



హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం కరుణాపురం గ్రామంలోని ఆటో స్టాండ్ స్టేజి వద్ద ఆదివారం సాయంత్రం వీధికుక్క దాడిలో పెద్దపెండ్యాలకు చెందిన బచ్చలకూర ప్రభాకర్ (తండ్రి నరసయ్య) తీవ్రంగా గాయపడ్డారు. పనిమీద కరుణాపురం వచ్చిన ప్రభాకర్‌పై ఒక్కసారిగా కుక్క దాడి చేసి ఎడమ కాలి చీలమండ వద్ద కరిచింది. గాయంతో తీవ్ర రక్తస్రావం కావడంతో స్థానికులు కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. ఆదివారం కావడంతో ధర్మసాగర్ పీహెచ్‌సీలో వైద్యులు అందుబాటులో లేకపోవడంతో సమాచారం అందుకున్న 108 సిబ్బంది పైలట్ ప్రవీణ్, ఈఎంటీ దినేష్ వెంటనే స్పందించి బాధితుడిని ఎంజీఎం ఆసుపత్రికి తరలించి చికిత్స కోసం చేర్పించారు. సకాలంలో స్పందించిన 108 సిబ్బందికి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.కరుణాపురం స్టేజి, ఆటో స్టాండ్ ప్రాంతాల్లో వీధికుక్కల సంచారం పెరిగిందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తూ, అధికారులు వెంటనే చర్యలు తీసుకుని ప్రజలకు రక్షణ కల్పించాలని కోరుతున్నారు.

వడ్డేపల్లి పోచమ్మ తల్లి బోనాల సందర్భంగా అమ్మవారిని దర్శించుకున్న మాజీ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్

ప్రభాతవార్త సుబేదారి:

వడ్డేపల్లిలో పోచమ్మ తల్లి బోనాల ఉత్సవాలను పురస్కరించుకుని మాజీ చీఫ్ విప్, మాజీ శాసనసభ్యులు దాస్యం వినయ్ భాస్కర్ గారు కుటుంబ సమేతంగా పోచమ్మ తల్లి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయానికి చేరుకున్న దాస్యం వినయ్ భాస్కర్ గారికి ఆలయ నిర్వాహకులు, స్థానికులు, భక్తులు ఘన స్వాగతం పలికారు. అనంతరం అమ్మవారికి ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని, వర్షాలు సమృద్ధిగా కురిసి రైతులకు మంచి పంటలు పండాలని ఆయన ఆకాంక్షి చించారు.బోనాల పండుగ తెలంగాణ ప్రజల జీవన విధానంతో, ఆధ్యాత్మిక విశ్వాసాలతో ముడిపడి ఉన్న గొప్ప సాంప్రదాయ పండుగ అని దాస్యం వినయ్ భాస్కర్ గారు పేర్కొన్నారు. తరతరాలుగా వస్తున్న ఆచార సంప్రదాయాలను కాపాడుతూ భక్తిశ్రద్ధలతో బోనాల ఉత్సవాలను నిర్వహించడం మన సంస్కృతి, సంప్రదాయాల గొప్పతనానికి నిదర్శనమన్నారు.వడ్డేపల్లిలో పోచమ్మ తల్లి బోనాల సందర్భంగా పెద్ద సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ పరిసరాల్లో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నిర్వాహకులు చేపట్టిన ఏర్పాట్లను ఆయన అభినందించారు. ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు సహకరిస్తున్న స్థానికులు, భక్తులు, ఆలయ నిర్వాహకులకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.తెలంగాణ పల్లె సంస్కృతికి ప్రతీకగా నిలిచే బోనాల పండుగలో ప్రజలంతా భక్తిశ్రద్ధలతో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని ఆయన కోరారు. పోచమ్మ తల్లి దీవెనలు ప్రతి కుటుంబంపై ఉండాలని, ప్రజలందరికీ మంచి ఆరోగ్యం, ఆనందం, శాంతి, సౌభాగ్యం కలగాలని ఆకాంక్షి చించారు.

గిరిజన గురుకుల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులకు ఘన సత్కారం...

- పదో తరగతిలో 100 ఉత్తీర్ణత సాధించినందుకు

ఆర్‌సిఓ పద్మిని చేతుల మీదుగా ప్రశంసా పత్రాల అందజేత

కాటారం, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త: ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక గిరిజన గురుకుల బాలుర కళాశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులను ములుగు జిల్లా కేంద్రంలో ఘనంగా సత్కరించారు. మార్చి 2026లో జరిగిన పదో తరగతి పబ్లిక్ పరీక్షల్లో గురుకులానికి చెందిన 66 మంది విద్యార్థులకు గాను 66 మంది ఉత్తీర్ణత సాధించి, 100 శాతం ఫలితాలు నమోదు చేసినందుకు ఈ పురస్కారాన్ని అందజేశారు. ఏటూరునాగారం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి (పిఓ) మరియు ములుగు జయశంకర్ జిల్లాల ప్రాంతీయ సమన్వయాధికారి (ఆర్‌సిఓ) పద్మిని

ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సోమోజితో పాటు పదో తరగతికి బోధించిన ఉపాధ్యాయులను శాలువాలు కప్పి, పుష్పగుచ్ఛాలు, ప్రశంసా పత్రాలు అందజేసి ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థులను ఉత్తమ ఫలితాల వైపు నడిపించిన ఉపాధ్యాయుల కృషిని ఈ సందర్భంగా ఆర్‌సిఓ కొనియాడారు. ఈ కార్యక్రమంలో కళాశాల బోధన మరియు బోధనేతర సిబ్బంది పాల్గొని, సత్కారం పొందిన ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులకు తమ శుభాకాంక్షలు తెలియజేశారు.

యోగాతోనే పరిపూర్ణ ఆరోగ్యం...

- కాటారం డీఎస్పీ సూర్యనారాయణ

కాటారం, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త :

నిత్యం యోగా సాధన చేయడం వల్ల శారీరక, మానసిక ఆరోగ్యం పెంపొందడంతో పాటు ఏకాగ్రత, ఆత్మవిశ్వాసం పెరుగుతాయని కాటారం డీఎస్పీ ఏ.సూర్యనారాయణ తెలిపారు. ఆదివారం కాటారంలోని ఆదర్శ హైస్కూల్‌లో జిల్లా యోగా అసోసియేషన్ అధ్యక్షుడు జనగామ కరుణాకర్ రావు, అథ్లెటిక్స్ చైర్మన్ పంతకాని సమ్మయ్యల ఆధ్వర్యంలో జిల్లా స్థాయి

యోగాసన పోటీల బహుమతి ప్రదానోత్సవం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డీఎస్పీ విజేతలకు స్వర్ణ, రజత, కాంస్య పతకాలను అందజేశారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ.. పిల్లలు చిన్ననాటి నుంచే యోగాను దైనందిన జీవితంలో భాగం చేసుకోవాలని సూచించారు. యోగా కేవలం వ్యాయామమే కాకుండా ఒత్తిడిని తగ్గించి ప్రశాంతతను అందిస్తుందన్నారు. అంతకుముందు ఈ పోటీలను స్థానిక సర్పంచ్ పంతకాని సడవలి, ఏఎంసీ చైర్‌పర్సన్ పంతకాని తిరుమలసమ్మయ్య, సీడీపీఓ రాధిక, ఎస్సై శ్రీనివాస్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో యోగా అసోసియేషన్ ప్రతినిధులు, యోగా గురువులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

కాటారం వార్త

నేడు కాటారంలో మండల స్థాయి ప్రజావాణి

- మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపిడిఓ బాబు వెల్లడి....

- ఎంపీడీఓ కార్యాలయంలో ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు నిర్వహణ...

కాటారం, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త:

కాటారం మండల ప్రజల సమస్యల పరిష్కారం కోసం నేడు (సోమవారం) మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయంలో మండల స్థాయి ప్రజావాణి (గ్రీవెన్స్ డే) నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ అడ్డూరి బాబు తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు ఈ కార్యక్రమం కొనసాగుతుందన్నారు. ఈ సందర్భంగా మండల స్థాయి అధికారులందరూ తప్పనిసరిగా హాజరుకావాలని, ప్రజలు తమ సమస్యలు, వినతులను అర్జీల రూపంలో సమర్పించి పరిష్కరించుకోవాలని కోరారు. అలాగే ఈ కార్యక్రమానికి ప్రజలు, స్థానిక ప్రజాప్రతినిధులు హాజరై జయప్రదం చేయాలని ఎంపీడీవో విజ్ఞప్తి చేశారు.

గారెపల్లిలో ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి ముగ్గు పోసిన నాయకులు...

- లబ్ధిదారురాలు కొడపర్తి కవిత వెంకటస్వామికి శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు...

కాటారం, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త:

మండలంలోని గారెపల్లి గ్రామానికి చెందిన లబ్ధిదారురాలు కొడపర్తి కవిత వెంకటస్వామికి నూతనంగా మంజూరైన ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి సాంప్రదాయబద్ధంగా శంకుస్థాపన (ముగ్గు పోసే) కార్యక్రమాన్ని నిర్వహించారు. రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీనుబాబుల ఆదేశాల మేరకు స్థానిక కాంగ్రెస్ నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొని లబ్ధిదారునికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ...రాష్ట్ర ప్రభుత్వం

పేద, బడుగు, బలహీన వర్గాల సంక్షేమాన్నే ధ్యేయంగా పెట్టుకుని ప్రజా సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని పేర్కొన్నారు. రానున్న రోజుల్లో అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందేలా ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు చీమల సందీప్, ఓబీసీ విభాగం అధ్యక్షుడు కొట్టే ప్రభాకర్, వార్డు సభ్యులు పసుల మొగిలితో పాటు పలువురు స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

తెలంగాణను ఫోటోనిక్స్, క్వాంటం హబ్‌గా తీర్చిదిద్దుతాం...

- రాష్ట్ర ఐటీ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు

- సచివాలయంలో నీతి ఆయోగ్ సభ్యుడు డా.వీకే సారస్వత్‌తో ఐటీ మంత్రి భేటీ..

- ఫోటోనిక్స్ మిషన్‌పై సుదీర్ఘ చర్చ...

కాటారం, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్రంలో సెమీకండక్టర్లు, ఫోటోనిక్స్, క్వాంటం కంప్యూటింగ్ వంటి తదుపరి తరం (నెక్స్ట్ జనరేషన్) సాంకేతిక రంగాలను భారీగా ప్రోత్సహించడమే ప్రభుత్వ లక్ష్యమని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు తెలిపారు. ఆదివారం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ తెలంగాణ సచివాలయంలో నీతి ఆయోగ్ సభ్యుడు డాక్టర్ వీకే సారస్వత్‌తో మంత్రి ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా "తెలంగాణ సిలికాన్ ఫోటోనిక్స్ మిషన్"కు దశలవారీ వ్యూహాత్మక రోడ్‌మ్యాప్‌ను రూపొందించడంపై వీరిద్దరూ సుదీర్ఘంగా చర్చించారు. రాష్ట్రంలో డిజైన్, పరిశోధన, తయారీ, ప్యాకేజింగ్, టెస్టింగ్ నుంచి సరఫరా వ్యవస్థ వరకు సమగ్ర ఎకోసిస్టమ్‌ను అభివృద్ధి చేయడంపై తమ అభిప్రాయాలను పంచుకున్నారు. ఇండియా సెమీకండక్టర్ మిషన్-2.0తో తెలంగాణ

సిలికాన్ ఫోటోనిక్స్ మిషన్‌ను అనుసంధానించే అవకాశాలపై సమీక్షించారు. విద్యాసంస్థలు, పరిశోధనా కేంద్రాలు, పరిశ్రమల మధ్య సహకారాన్ని పెంచి, పరిశోధనా ఫలితాలను వాణిజ్య ఉత్పత్తులుగా మార్చాలని నిర్ణయించారు. త్వరలో ప్రారంభించనున్న ఖిసెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఇన్ క్వాంటం కంప్యూటింగ్‌ఖిలో భాగస్వామి కావాలని, అలాగే ప్రభుత్వం ఏర్పాటు చేయబోయే అడ్వైజరీ కౌన్సిల్‌కు నేతృత్వం వహించాలని డా. వీకే సారస్వత్‌ను మంత్రి ఆహ్వానించారు. తెలంగాణ ప్రభుత్వ ప్రతిపాదనలపై నీతి ఆయోగ్ సభ్యుడు డా. వీకే సారస్వత్ సానుకూలంగా స్పందించారు. ఫోటోనిక్స్, క్వాంటం కంప్యూటింగ్ రంగాల్లో నైపుణ్యాభివృద్ధి, ఆవిష్కరణలకు తన వంతు పూర్తి సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ భేటీలో ఐటీఈ సీ సంయుక్త కార్యదర్శి అనుదీప్ దురిశెట్టి, ఫోటోనిక్స్ వ్యాలీ కార్పొరేషన్ సీఈవో ఏఎస్ రమేష్ తదితర ముఖ్య అధికారులు పాల్గొన్నారు.

మంథని నియోజకవర్గ ఆడబిడ్డలకు మహర్దశ...

- ఫాక్స్‌కాన్ సంస్థలో ఉద్యోగాలు సాధించిన యువతులు

- మంత్రి శ్రీధర్ బాబు చేతుల మీదుగా నియామక పత్రాల అందజేత...

- గ్రామీణ యువతకు శిక్షణతో ఆర్థిక స్వావలంబన...

కాటారం, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త :

వెనుకబడిన మంథని నియోజకవర్గంలోని పేద కుటుంబాల ఆడబిడ్డలు బహుళజాతి సంస్థలో ఉద్యోగాలు సాధించి సరికొత్త చరిత్ర సృష్టించారు. మంథని మారుమూల గ్రామాల నుంచి ఎంపికైన యువతులకు ప్రత్యేక శిక్షణ అందించి, ప్రముఖ ఎలక్ట్రానిక్స్ తయారీ సంస్థ ఖిఫాక్స్‌కాన్‌ఖిలో ఉద్యోగాలు పొందేలా చూశారు. ఎంపికైన అభ్యర్థులకు రాష్ట్ర సమాచార సాంకేతిక, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు ఆదివారం స్వయంగా నియామక పత్రాలను అందజేశారు. మండలాల వారీగా ముత్తారం, రామగిరి, కాటారం, పలిమెల, మహాదేవపూర్, మహాముత్తారం, కమాన్‌పూర్ మరియు మంథని ప్రాంతాలకు చెందిన పలువురు విద్యార్థినులు ఈ అవకాశాన్ని దక్కించుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. మాటలతో కాకుండా చేతలతో మార్పు చూపించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ప్రతి ఇంట్లో ఆత్మవిశ్వాసం పెంపొందించడం, ప్రతి ఆడబిడ్డకు ఆర్థిక స్వావలంబన చేకూర్చడమే ధ్యేయంగా పనిచేస్తున్నామని తెలిపారు. గ్రామీణ ప్రాంత యువతకు సరైన వేదిక కల్పిస్తే ప్రపంచస్థాయి సంస్థల్లో కూడా రాణించగలరని నిరూపించడమే ఈ అభివృద్ధి కార్యక్రమం వెనుక ఉన్న ముఖ్య ఉద్దేశమని ఆయన స్పష్టం చేశారు.చేతికి నియామక పత్రాలు అందడంతో యువతులు, వారి కుటుంబ సభ్యులు తీవ్ర ఆనందం వ్యక్తం చేస్తూ, తమ జీవితాల్లో కొత్త వెలుగులు నింపిన మంత్రి శ్రీధర్ బాబుకు కృతజ్ఞతలు తెలిపారు.

123 మంది లబ్ధిదారులకు సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే నాయిని

సెప్టెంబర్ 06, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :

పేద, మధ్యతరగతి కుటుంబాలకు అండగా నిలుస్తూ ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సహాయాన్ని వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో అర్హులైన లబ్ధిదారులకు అందజేస్తున్నట్లు వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా నియోజకవర్గానికి చెందిన 123 మంది లబ్ధిదారులకు మొత్తం రూ.32,40,000 విలువైన సీఎం సహాయనిధి చెక్కులను బాలసముద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పంపిణీ చేశారు. అనారోగ్యంతో చికిత్స పొందిన కుటుంబాలకు సీఎం సహాయనిధి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ఆయన పేర్కొన్నారు. పేద కుటుంబాలకు వైద్య ఖర్చులు భారంగా మారకుండా ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఆర్థిక భరోసా కల్పిస్తోందని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, నియోజకవర్గ ప్రజలకు అవసరమైన సమయంలో అండగా నిలిచి వారి సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తామని నాయిని రాజేందర్ రెడ్డి తెలిపారు.

యువత ఆధ్యాత్మికత వైపు దృష్టి పెట్టాలి

- యోగ మానసిక స్థిరత్వాన్ని పెంపొందిస్తుంది

- మీడియా పాయింట్ అధ్యక్షుడు సదానందం

హసన్ పర్తి, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త:

నేటి యువత ఆధ్యాత్మికతవైపు దృష్టి పెట్టి, యోగా ద్వారా మానసిక స్థితిని పెంపొందించుకోవాలని హసన్ పర్తి మీడియా పాయింట్ అధ్యక్షుడు ఎలుక రాజు సదానందం తెలిపాడు. ఆదివారం మండల కేంద్రంలోని ఆర్య సమాజ్ మందిరంలో జరిగిన సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న సదానందం మాట్లాడుతూ, నేటి యువత సోషల్ మీడియా వైపు ఆకర్షతులై తాత్కాలికమైన వ్యసనాలకు బానిసలవుతూ తమ జీవితాలను అస్తవ్యస్తం చేసుకుంటున్నారని, చిన్నతనం నుంచే ఆధ్యాత్మికత వైపు పిల్లల దృష్టిని మళ్లించి మానసిక స్థిరత్వం కోసం యోగా లాంటి కార్యక్రమాల్లో పాల్గొనేటట్లు తల్లిదండ్రులు చొరవ చూపాలని ఆయన పేర్కొన్నాడు. ఆర్య సమాజ్ కార్యక్రమాల ద్వారా సమాజానికి ఉపయోగపడే ఆర్య సైనికులను తయారు చేయుటకు కావలసిన ప్రణాళికలను రూపొందించి గ్రామంలోని యువతను సన్మార్గంలో నడిపించాలని ఆయన ఆర్య సమాజ్ కమిటీ సభ్యులకు సూచించాడు. ఆర్య సమాజ్ నిర్వహించే కార్యక్రమాల్లో స్థానిక ప్రజలు పాల్గొని మెరుగైన సమాజాన్ని నిర్మించడంలో తమ వంతు సహకారాన్ని అందించాలని హసన్ పర్తి గ్రామ ప్రజలను కోరాడు. ఈరోజు మీడియా పాయింట్ అధ్యక్షుని తో పాటు ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు శీలం పృథ్వీరాజ్, మాజీ అధ్యక్షుడు పిట్టల కుమారస్వామి, ఆర్య సమాజం సభ్యుడు కందగట్ల కుమారస్వామి, గుండమిది రాజేందర్, సెయింట్ మేరీస్ హై స్కూల్ డైరెక్టర్ గడ్డం వెంకటేశ్వర్లు తదితరులను సన్మానించారు. ఈ సన్మాన కార్యక్రమంలో ఆర్య సమాజ్ అధ్యక్షుడు పోలం రవీందర్, తోపేల రమేష్, శీలం వెంకటస్వామి, పెద్దమ్మ సారంగపాణి, శీలం రమేష్, గోపరాజు సారయ్య, గౌరిశెట్టి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

రామప్ప కళాశాల చైర్మన్ శ్రీ ఐలి కర్ణాకర్‌కు భారత్ గురు రత్న అవార్డు

- గురుపూజోత్సవం సందర్భంగా రవీంద్రభారతిలో ఘనంగా సన్మానం

సెప్టెంబర్ 06, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్:

విద్యారంగంలో విశిష్ట సేవలకు గుర్తింపుగా రామప్ప కళాశాల చైర్మన్ శ్రీ ఐలి కర్ణాకర్ కు " భారత్ గురు రత్న " అవార్డు లభించింది. గురువుల సేవలను స్మరించుకుంటూ, విద్యారంగంలో విశిష్ట సేవలు అందిస్తున్న ఉపాధ్యాయులు, విద్యావేత్తలు, విద్యాసంస్థల నిర్వాహకులను గౌరవించే ఉద్దేశంతో నిర్వహించిన గురుపూజోత్సవ వేడుకలు హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో ఘనంగా నిర్వహించబడ్డాయి. శారదా ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమం విద్యారంగ ప్రముఖులు, ఉపాధ్యాయులు, విద్యాసంస్థల ప్రతినిధులు, విద్యార్థులు మరియు పలువురు ప్రముఖుల సమక్షంలో అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర లేబర్, ఎంప్లాయ్‌మెంట్ అండ్ మైన్స్ జియాలజీ శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. పాలమూరు యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ జి.ఎన్. శ్రీనివాస్ ప్రత్యేక అతిథిగా పాల్గొన్నారు. శారదా ఎడ్యుకేషనల్ సొసైటీ చైర్మన్ పట్నం కమలా మనోహర్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వరంగల్‌కు చెందిన రామప్ప జూనియర్ అండ్ డిఫెన్స్ కళాశాలల చైర్మన్ ఐలి కర్ణాకర్‌ను విద్యారంగంలో ఆయన అందిస్తున్న విశిష్ట సేవలకు గుర్తింపుగా "భారత్ గురు రత్న " అవార్డు తో ఘనంగా సత్కరించారు.విద్యార్థులకు కేవలం విద్యను అందించడం మాత్రమే కాకుండా, వారిలో క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలు, దేశభక్తి మరియు పోటీ పరీక్షలను ఎదుర్కొనే సామర్థ్యాన్ని పెంపొందించేందుకు కర్ణాకర్ చేస్తున్న కృషికి ఈ అవార్డు గుర్తింపుగా నిలిచింది. ముఖ్యంగా జూనియర్ కళాశాల విద్యతో పాటు డిఫెన్స్, ఎన్ డి ఏ మరియు ఇతర పోటీ పరీక్షలకు విద్యార్థులను సిద్ధం చేసే విధంగా వినూత్న విద్యా విధానాలను అమలు చేయడం, విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని నూతన ఆలోచనలకు ప్రాధాన్యత ఇవ్వడం ఆయన విద్యా ప్రస్థానంలో ప్రత్యేకతగా నిలుస్తోంది. విద్యారంగం నిరంతరం మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు, ఆధునిక బోధనా పద్ధతులను అందుబాటులోకి తీసుకురావడానికి, విద్యార్థుల ప్రతిభను గుర్తించి వారికి సరైన మార్గదర్శకత్వం అందించడానికి కర్ణాకర్ చేస్తున్న ప్రయత్నాలను ఈ సందర్భంగా పలువురు అభినందించారు. అవార్డు స్వీకరించిన అనంతరం శ్రీ ఐలి కర్ణాకర్ గారు మాట్లాడుతూ, ఈ గౌరవం తన ఒక్కరి విజయం కాదని, తన వద్ద కలిసి పనిచేస్తున్న ఉపాధ్యాయులు, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు మరియు తల్లిదండ్రుల సమిష్టి కృషికి లభించిన గుర్తింపని అన్నారు. విద్యార్థుల జీవితాలను తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకమని, ప్రతి విద్యార్థిలోని ప్రతిభను గుర్తించి, వారికి సరైన దిశానిర్దేశం చేయడం ఉపాధ్యాయుల ప్రధాన బాధ్యత అని ఆయన పేర్కొన్నారు. విద్యార్థుల విజయాల వెనుక ఉపాధ్యాయుల అంకితభావం, తల్లిదండ్రుల సహకారం, విద్యాసంస్థల నిరంతర కృషి ఉంటుందని తెలిపారు." భారత్ గురు రత్న " అవార్డును తన కళాశాలల్లో పనిచేస్తున్న ప్రతి ఉపాధ్యాయుడికి, అధ్యాపకుడికి అంకితం చేస్తున్నట్లు కర్ణాకర్ ఈ సందర్భంగా ప్రకటించారు. ఈ అవార్డు తనపై మరింత బాధ్యతను పెంచిందని, భవిష్యత్తులో విద్యార్థులకు మరింత మెరుగైన విద్యా అవకాశాలు కల్పించేందుకు, వారి లక్ష్య సాధనకు మరింత కృషి చేస్తానని తెలిపారు. తన సేవలను గుర్తించి ఈ ప్రతిష్ఠాత్మక గౌరవాన్ని అందించిన శారదా ఎడ్యుకేషనల్ సొసైటీ నిర్వాహకులకు, ముఖ్య అతిథి మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి కి, ప్రత్యేక అతిథి ప్రొఫెసర్ జి.ఎన్. శ్రీనివాస్ కి, శారదా ఎడ్యుకేషనల్ సొసైటీ చైర్మన్ శ్రీ పట్నం కమలా మనోహర్ కి మరియు కార్యక్రమ నిర్వాహకులందరికీ ఐలి కర్ణాకర్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. గురుపూజోత్సవం సందర్భంగా నిర్వహించిన ఈ సన్మానం విద్యారంగంలో మరింత నిబద్ధతతో పనిచేసే వారికి స్ఫూర్తిగా నిలుస్తుందని పలువురు అభిప్రాయపడ్డారు.

భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్న ఆంధ్ర ప్రదేశ్ దేవాదాయ శాఖ అడిషనల్ కమిషనర్ చంద్రశేఖర్ ఆజాద్

సెప్టెంబర్ 06, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్:

వరంగల్ మహానగరంలో చరిత్ర ప్రసిద్ధిగాంచిన శ్రీ భద్రకాళీ దేవస్థానమును ఆదివారం ఉదయం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ అడిషనల్ కమీషనర్ చంద్రశేఖర్ ఆజాద్ ఆలయాన్ని నందర్శించారు. ఆలయానికి విచ్చేసిన ఆజాద్ కి ఆలయ ఈఓ రామల సునీత, ప్రధానార్చకులు శ్రీ భద్రకాళి శేషులు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆజాద్ ఆలయంలోకి ప్రవేశించి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహింపజేశారు. పూజానంతరం ప్రధానార్చకులు శ్రీ భద్రకాళి శేషు మహదాశీర్వచనం నిర్వహించి అమ్మవారి శేషవస్త్రములు బహూకరించి ప్రసాదములు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆజాద్ వెంట మాజీ కార్యనిర్వహణాధికారులు జ్ఞానేశ్వర్ రెడ్డి, రాజేంద్రం, మరియు మేడారం ఈ.ఓ యం. వీరస్వామి, రత్నాకర్ శర్మ తదితరులున్నారు.అనంతరం వరంగల్ పోలీస్ కమీషనర్ శ్వేత కుటుంబ నతమేతంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహింపజేశారు పూజానంతరం సి.పి కుటుంబ సభ్యులకు మహదాశీర్వచనం నిర్వహించి అమ్మవారి శేషవస్త్రములు బహూకరించారు. ఆదివారం కూడా కావడంతో భక్తులు పెద్ద సంఖ్యలు అమ్మవారిని దర్శించుకున్నారు.

జిల్లా స్థాయి ఉత్తమ ప్రధానోపాధ్యాయురాలిగా నిర్మలకు పురస్కారం

కమలాపూర్: ప్రభాతవార్త: జాతీయ ఉపాధ్యాయ దినోత్సవ వేడుకల్లో

భాగంగా హనుమకొండ జిల్లా ఉత్తమ ప్రధానోపాధ్యాయురాలిగా ఉప్పల్ బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నిర్మల ఎంపికయ్యారు.హనుమకొండ జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో నిర్వహించిన వేడుకల్లో ఆమె అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా ఉప్పల్ గ్రామ ప్రజలు, తల్లిదండ్రులు, తోటి ఉపాధ్యాయులు ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం పాఠశాలలో ప్రత్యేకంగా సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉపాధ్యాయ బృందం ఘనంగా సత్కరించి ఆనందం వ్యక్తం చేసింది. తమ పాఠశాలకు జిల్లా స్థాయి గుర్తింపు రావడం గర్వకారణమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాజేందర్, రఘుపతి, సదాశివరెడ్డి, మాధవి, ప్రకాష్ బాబు, ఉమారాణి, కళావతి, మహేందర్, స్వప్న, ఆదర్శ పాఠశాల కమిటీ సభ్యులు, విద్యార్థులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

నూతన సీఐ ని కలిసిన మాజీ కౌన్సిలర్ దంపతులు

పరకాల సెప్టెంబర్ 6(ప్రభాతవార్త): పరకాల పోలీస్ స్టేషన్ నూతన సర్కిల్ ఇన్స్పెక్టర్ (సీఐ)గా బాధ్యతలు చేపట్టిన ప్రవీణ్ కుమార్ ను అదివారం పరకాల పురపాలక సంఘం మాజీ కౌన్సిలర్ పంచగిరి జయమ్మ హరిప్రసాద్ దంపతులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు శాలువా కప్పి ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.శాంతిభద్రతల పరిరక్షణతో పాటు ప్రజలకు మెరుగైన పోలీసు సేవలు అందించాలని, ప్రజల సమస్యల పరిష్కారంలో పోలీసులు, ప్రజాప్రతినిధులు పరస్పర సహకారంతో పనిచేయాలని పంచగిరి జయమ్మ హరిప్రసాద్‌ఆకాంక్షి ంచారు.అనంతరం సిఐ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ.. శాంతిభద్రతల పరిరక్షణ,ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ పోలీసు శాఖ అందించే సేవలకు తమవంతు పూర్తి సహకారం ఉంటుందని అన్నారు.

నియోజకవర్గ అభ్యున్నతికి నిరంతరం శ్రమిస్తా

డీసీసీ అధ్యక్షుడు ఇనగాల వెంకట్రామ్‌రెడ్డి

ఘనంగా ఇనుగాల జన్మదిన వేడుకలు

132 మంది స్వచ్ఛందంగా రక్తదానం

పరకాల సెప్టెంబర్ 6(ప్రభాత వార్త) నియోజకవర్గ అభ్యున్నతికి, కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి నిరంతరం శ్రమిస్తానని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు ఇనగాల వెంకట్రామ్‌రెడ్డి పేర్కొన్నారు.ఆదివారం తన 58వ జన్మదినాన్ని పురస్కరించుకుని పరకాల నియోజకవర్గంలో సేవా కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. జన్మదిన వేడుకలను కేవలం సంబరాలకే పరిమితం చేయకుండా రక్తదానం, అన్నదానం వంటి కార్యక్రమాలు చేపట్టారు. రక్తదానం చేసి ఆపదలో ఉన్న వారి ప్రాణాలను కాపాడేందుకు ముందుకు వచ్చిన యువతను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. పరకాల పట్టణం లోని స్వర్ణ గార్డెన్ లో కాంగ్రెస్ నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, యువత సంయుక్తంగా ఇనగాల వెంకట్రామ్‌రెడ్డి జన్మదిన వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఇనగాల ఛారిటబుల్ ట్రస్ట్, రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో భారీ రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, యువత పెద్ద సంఖ్యలో తరలివచ్చి 132 మంది స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. రక్తదానం చేసిన వారికి ఇనగాల ఛారిటబుల్ ట్రస్ట్ తరఫున ప్రత్యేకంగా రూపొందించిన టీ షర్టులను అందజేశారు. రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో రక్తదాతలకు ధ్రువపత్రాలను అందించారు.జన్మదినం సందర్భంగా సేవా కార్యక్రమాలు నిర్వహించిన నాయకులు, కార్యకర్తలకు ఇనగాల వెంకట్రామ్‌రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. కార్యకర్తలు, అభిమానులు తనపై చూపిస్తున్న ప్రేమాభిమానాలే తన బలమని పేర్కొన్నారు. వారు తనపై ఉంచిన నమ్మకాన్ని ఎప్పటికీ వమ్ము చేయకుండా నియోజకవర్గ అభ్యున్నతికి, కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానన్నారు. జన్మదిన వేడుకలను సేవా కార్యక్రమాలతో నిర్వహించడం ఆనందంగా ఉందని తెలిపారు. రక్తదానం ప్రాణదానంతో సమానమని, ఆపదలో ఉన్న ఎంతో మందికి రక్తదాతల సేవ ప్రాణాధారంగా నిలుస్తుందని అన్నారు. యువత స్వచ్ఛందంగా ముందుకొచ్చి రక్తదానం చేయడం అభినందనీయమని పేర్కొన్నారు. సమాజానికి ఉపయోగపడే సేవా కార్యక్రమాలను భవిష్యత్తులోనూ కొనసాగిస్తామని ఇనగాల వెంకట్రామ్‌రెడ్డి తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో రక్తం అందుబాటులో లేక ఇబ్బందులు పడుతున్న వారికి స్వచ్ఛంద రక్తదాతలు అందగా నిలవడం ఎంతో గొప్ప విషయమన్నారు. యువతలో ఉన్న సేవా స్ఫూర్తిని మరింతగా ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఇనగాల అవంతి వెంకట్రామ్‌రెడ్డి, రెడ్‌క్రాస్ సొసైటీ రాష్ట్ర పాలక మండలి సభ్యుడు ఈవీ శ్రీనివాస్‌రావు, వైద్యులు డాక్టర్ లక్ష్మీ స్వరణ్, డాక్టర్ ఐశ్వర్య, డాక్టర్ జార్జిన్ తదితరులు పాల్గొన్నారు.

హిమోఫిలియా పేషెంట్లకు ప్రత్యేక వార్డు ఏర్పాటు చేయాలి

ప్రభాతవార్త సుబేదారి :

వరంగల్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నూతన భవనంలో హిమోఫిలియా పేషెంట్ల కోసం ప్రత్యేక వార్డు, హిమోఫిలియా ట్రీట్‌మెంట్ సెంటర్ ఏర్పాటు చేసి, 24 గంటల పాటు క్లాటింగ్ ఫ్యాక్టర్ ఇంజెక్షన్లు, వైద్యులు, నర్సింగ్ సిబ్బంది అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని హిమోఫిలియా సొసైటీ వరంగల్ చాప్టర్ ప్రభుత్వాన్ని కోరింది.ఈ మేరకు సొసైటీ కార్యదర్శి ఎన్. సుమన్ కుమార్, ఉపాధ్యక్షుడు నరెడ్ల శ్రీనివాస్ వరంగల్ ఎంజీఎం ఆస్పత్రి సూపరింటెండెంట్ డా. కాటం రాంకుమార్ రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. ప్రస్తుతం వరంగల్‌తో పాటు చుట్టుపక్కల ఐదు జిల్లాలకు చెందిన సుమారు 150 మంది హిమోఫిలియా పేషెంట్లు ఎంజీఎం ఆస్పత్రిపై ఆధారపడుతున్నారని తెలిపారు.అత్యవసర సమయంలో సకాలంలో ఫ్యాక్టర్ ఇంజెక్షన్లు అందకపోతే ప్రాణాపాయం, శాశ్వత అంగవైకల్యం వంటి తీవ్ర పరిణామాలు ఎదురయ్యే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఈ విషయంపై సూపరింటెండెంట్ సానుకూలంగా స్పందించినట్లు సొసైటీ ప్రతినిధులు తెలిపారు.

జాతి జనగణనలో బిసిల లెక్కలు చేపట్టాల్సిందే

ఈ నేల 11న ఏకశిల పార్క్ వద్ద నిరసన దీక్ష

బీసీ కులగణన సాధన సమితి, కన్వీనర్ కె.మురళి మనోహర్

ఎడ్యుకేషన్ కేయూ సెప్టెంబర్ 6, ప్రభాతవార్త : జాతి జనగణనలో ఖిఓబీసీఖి కాలమ్ ఏర్పాటు చేయాలి అనే అంశం పైన హన్మకొండ కాకతీయ యూనివర్సిటీ జాఫర్ నిజాం హాల్ లో ఈ రోజు బిసి సంఘాల ముఖ్య నాయకు లతో కాకతీయ యూనివర్సిటీ రిటైర్డ్ ప్రొఫెసర్ కె. మురళి మనోహర్ అధ్యక్షతన రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చెయ్యడం జరిగింది. ఈ సందర్భంగా మురళి మనోహర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం త్వరలో చేపట్టబోయే జాతీయ జనగణన లో ఓబీసీ వర్గాలకు ప్రత్యేక కాలమ్ ఏర్పాటు చెయ్యాలని డిమాండ్ చేశారు. రాబోయే జనాభా లెక్కల్లో బీసీల జనగణన చేపట్టకపోతే భవిష్యత్తులో బీసీలు విద్యా, ఉద్యోగ, మరియు రాజకీయ రంగాల్లో విపరీతంగా నష్టపోతారని అన్నారు. జనాభా దామాషా ప్రకారం బడ్జెట్, విద్యా సంస్థల్లో సీట్లు, రాజకీయ ప్రాతినిధ్యం దక్కాలంటే కచ్చితమైన లెక్కలు ఉండాలి. జనాభాలో సగభాగము కన్న ఎక్కువ ఉన్న బిసి కులాల అభిప్రాయాన్ని గౌరవించి కేంద్ర ప్రభుత్వం తక్షణమే జనాభా లెక్కల ఫారంలో ఓబీసీ కాలమ్‌ను ఏర్పాటు చేయాలని అన్నారు. జనగణనలో ఓబీసీ కాలమ్ ఏర్పాటు చేయాలనే డిమాండ్‌ను సాధించే క్రమంలో సెప్టెంబర్ 11న హనుమకొండలోని ఏకశిలా పార్క్ (జయశంకర్ పార్కు) వద్ద ప్రత్యేక నిరసన దీక్షను చేపట్టాలని సమావేశంలో ఏకగ్రీవంగా నిర్ణయించారు. ఈ దీక్షకు బీసీ వర్గాలు పార్టీ లకు అతీతంగా పెద్ద ఎత్తున హాజరుకావాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ కె. మురళీ మనోహర్, తిరునాహరి శేషు, వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్, తాడిశెట్టి క్రాంతికుమార్, డా. సంగాని మల్లేశ్వర్, సాయిని నరేందర్, గొల్లపల్లి వీరస్వామి, చింతం ప్రవీణ్ కుమార్, రాజకొండ ప్రవీణ్, జనార్దన్, కృష్ణ, రమేష్ పాల్గొన్నారు.

ఏఐసీసీ ఏస్సి సెల్ జాతీయ కమిటీ ని సన్మానించిన మడికొండ

పరకాల సెప్టెంబర్ 6 (ప్రభాత వార్త)ఏఐసీసీ ఏస్సి సెల్ జాతీయ కమిటీ సభ్యులను ఎస్సీ సెల్ రాష్ట్ర వైస్ చైర్మన్ డాక్టర్ మడికొండ శ్రీను సన్మానించారు. ఆదివారం టీపీసీసీ ఎస్సీ సెల్ రాష్ట్ర కమిటీ ఎగ్జిక్యూటివ్ సమావేశంలో పాల్గొన్న శ్రీను ఏఐసీసీ ఏస్సి సెల్ జాతీయ కమిటీ ఇంచార్జి కొప్పుల రాజు , ఏఐసీసీ జాతీయ కో ఆర్డినేటర్లు సిద్దార్థ హత్తింబర్, మల్లికార్జున్, రాష్ట్ర కమిటీ చైర్మన్ డా. కవ్వంపల్లి సత్యనారాయణ లను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా డాక్టర్ మడికొండ శ్రీను మాట్లాడుతూ తెలంగాణ పీసీసీ ఎస్సీ సెల్ విభాగం బలోపేతానికి కృషి చేస్తూ రాష్ట్ర వ్యాప్తంగా పార్టీని ప్రజల్లోకి తీసుకెళ్లడమే లక్ష్యంగా పని చేస్తానని రానున్న రోజుల్లో రాష్ట్రంలో మరోసారి కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయ్యే విధంగా తన వంతుగా కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ వైస్ చైర్మన్ బండెల రాజభద్రయ్య, అర్షం అశోక్, గోవిందు శ్వేత, చేపూరి చిరంజీవి, ప్రధాన కార్యదర్శి దళిత రత్న దబ్బేట రమేష్, చేపూరి వినోద్, కార్యదర్శి పుల్యాల గాంధీ, వరంగల్ జిల్లా చైర్మన్ సిలువేరు శ్రీనివాస్, హన్మకొండ జిల్లా చైర్మన్ ఆరూరి సాంబయ్య, రాష్ట్ర కమిటీ నాయకులు కొరివి అరుణ్, చంద్రశేఖర్, పరశురాం, కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

గురువు సేవకు గౌరవం

ఉత్తమ ఉపాధ్యాయురాలిగా ధనలక్ష్మి బోధనలో ప్రతిభ

పరకాల సెప్టెంబర్ 6 (ప్రభాత వార్త)

విద్యార్థుల భవిష్యత్తుకు బలమైన పునాది వేస్తూ, పాఠశాల అభివృద్ధికి దిశానిర్దేశం చేస్తూ సాగిన సేవలకు మండల స్థాయిలో గుర్తింపు లభించింది. పరకాల పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల ఉపాధ్యాయురాలు దాసరి ధనలక్ష్మి మండల ఉత్తమ ఉపాధ్యాయురాలిగా ఎంపికై మండల స్థాయి పురస్కారాన్ని అందుకున్నారు.స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఉపాధ్యాయ దినోత్సవంలో ధనలక్ష్మిని మండల విద్యాశాఖ అధికారి సిహెచ్ సురేందర్ సన్మానించారు. తమ పాఠశాలకు చెందిన ఉపాధ్యాయుడు బంగారు స్వామి జిల్లాస్థాయిలో, ఉపాధ్యా యురాలు ధనలక్ష్మి మండల స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయురాలిగా, ఎంపిక కావడం పట్ల పి ఎం సిశ్రీ జడ్పీహెచ్ఎస్ ఉపాధ్యాయ బృందం విద్యార్థులు హర్ష వ్యక్తం చేశారు.తరగతి గదిలో సమర్థ బోధకురాలిగా.. పాఠశాలలో విద్యార్థుల ప్రగతికి మార్గదర్శిగా ధనలక్ష్మి అందించిన సేవలకు గుర్తింపుగానే ఈ పురస్కారం దక్కింది. ఆమెకు అవార్డు లభించడంపై పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు నామని సాంబయ్య, చక్రవర్తుల మధు, వి భాస్కర్, ఉపాధ్యాయ సంఘాల బాధ్యులు పాల్గొన్నారు.

ముప్పారంలో ఘనంగా బోనాల పండుగ

ధర్మసాగర్, సెప్టెంబర్ 6 (ప్రభాతవార్త): ధర్మసాగర్ మండలం ముప్పారం గ్రామంలో ఆదివారం శ్రావణ మాస బోనాల పండుగ ఉత్సవాలు ఘనంగా ముగిశాయి. స్థానిక సర్పంచ్ గుంటిపల్లి రేణుక ఆధ్వర్యంలో గ్రామంతో పాటు బీసీ కాలనీలో జరిగిన ఈ ఉత్సవాలలో గ్రామ మహిళలు ఐక్యంగా పాల్గొని బోనమెత్తి గ్రామ సమైక్యతను చాటారు. ఈ సందర్భంగా సర్పంచ్ రేణుక మాట్లాడుతూ బోనాల పండుగ నిర్మాణ కోసం ఆలయ శుద్ధికరణతో పాటు గ్రామంలో అన్ని వీధుల్లో ప్రత్యేక ఏర్పాట్లు చేశామని చెప్పారు. గ్రామాభివృద్ధికి గ్రామ దేవతల ఆశీర్వాదలే కీలకమని భావించి పోచమ్మ పండుగ ఉత్సవాలను ఘనంగా నిర్వహించామని చెప్పారు. బోనాల స్ఫూర్తితో వచ్చే బతుకమ్మ దసరా ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ తాళ్లపల్లి కుమారస్వామి గౌడ్ స్థానిక వార్డు సభ్యులు శ్వేతా సాగర్, గడ్డం గణేష్ ,నరేడ్ల రాజేష్ శోభ మల్లయ్యలతో పాటు వివిధ కుల సంఘాల పెద్దలు పాల్గొన్నారు.

ఎల్ఎస్కో ఎలక్ట్రిక్ వాహనాల షోరూమ్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి

ప్రభాత వార్తా సుబేదారి: హనుమకొండ శాయంపేట లో ఉదయం ఎలాస్కో ఎలక్ట్రిక్ వాహనాల షోరూమ్ ని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి తాజా మాజీ కార్పొరేటర్ మామిండ్ల రాజు ప్రారంభించారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే నాయుడు మాట్లాడుతూ రానున్న యుగము గ్రీన్ పొల్యూషన్ ఉండేవిధంగా ఎలక్ట్రిక్ వాహనాల వినియోగం పెరుగుతుందని తదనుగుణంగా మనం కూడా మారాల్సిన పరిస్థితిని ఏర్పడుతున్నాయని దీనివల్ల పర్యావరణాన్ని పరిరక్షించుకునే బాధ్యత అందరిపై ఉందన్నారు ఈ కార్యక్రమంలో షోరూం చైర్మన్ హుస్సేన్, అలియాన్ సార్ తో పాటు షో రూమ్ సిబ్బంది కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు

మూడు నెలలైనా... డ్రైనేజీ మట్టి తరలింపేదెప్పుడు..?

ఆరో వార్డులో రోడ్డుపైనే మట్టి కుప్పలు..

బాటసారులకు నరకయాతన

హామీలకే పరిమితమైన పాలకవర్గం..

ప్రజల సమస్యలపై ఇంత నిర్లక్ష్యమా..?

గణపతి ఏర్పాటు చేస్తామని

చెప్పినా పట్టించుకోరా..?

గోవిందరావుపేట ప్రభాతవార్త

పస్రా నాగారం గ్రామపంచాయతీలోని ఆరో వార్డు ప్రజలకు డ్రైనేజీ మట్టి కష్టాలు తప్పడం లేదు. మూడు నెలల క్రితం డ్రైనేజీ కాలువల్లో పేరుకుపోయిన మట్టిని తొలగించినప్పటికీ.. రోడ్డుపై పోసిన ఆ మట్టిని మాత్రం ఇప్పటివరకు,తరలించకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇళ్లలోకి వెళ్లే దారుల వెంట మట్టి కుప్పలు పేరుకుపోవడంతో బాటసారులు నడిచేందుకు కూడా అవస్థలు పడుతున్నారు. తీసిన మట్టి.. తరలింపు మరిచారా..?డ్రైనేజీ కాలువలను శుభ్రం చేసి మట్టిని రోడ్డుపై పోసి వదిలేయడంతో సమస్య పరిష్కారం కాకుండా మరింత ఇబ్బందిగా మారింది. వర్షం పడితే మట్టి బురదగా మారి రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నెలలు గడుస్తున్నా మట్టి కుప్పలను తొలగించక పోవడంపై పాలకవర్గం, అధికారుల తీరుపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.హామీలకే పరిమితమా..?ఆరో వార్డు గ్రామస్తుడు సప్పిడి యాదిరెడ్డి పాలకవర్గం, అధికారుల తీరుపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఆయన మాట్లాడుతూ..మా వీధిలో డ్రైనేజీ మట్టి తీసి రోడ్డుపై పోసి సుమారుగా మూడునెలల దాటి పోయింది. మట్టి తీసేయాలని పాలకవర్గానికి, అధికారులకు ఎన్నిసార్లు చెప్పినా పట్టించు కోవడం లేదు. ప్రతిసారీ తీస్తాం.. చేస్తాం అంటూ మాటలు చెబు తున్నారు తప్ప.. ఇంతవరకు మట్టి కుప్పలను తొలగించలేదు. ప్రజలు నడిచే రోడ్డుపై మట్టి పోసి నెలల తరబడి అలాగే వది లేయడం పాలకవర్గం నిర్లక్ష్యానికి నిదర్శనం" అని ఘాటుగా అన్నారు.మా వీధిలో ప్రతి సంవత్సరం గణపతిని ఏర్పాటు చేస్తాం. ఈసారి కూడా మా వీధిలో గణపతిని ఏర్పాటు చేస్తామని ముందుగానే పాలకవర్గానికి, అధికారులకు ఎన్నిసార్లు చెప్పాం. అయినా రోడ్డుపై ఉన్న మట్టిని తొలగించకుండా అలాగే వదిలేశారు. గణపతిని ఏర్పాటు చేసుకునే పరిస్థితి కూడా ఇబ్బందికరంగా మారుతోంది. ప్రజల సమస్యను పరిష్కరించడానికి కూడా ఇంత నిర్లక్ష్యమా?" అని ప్రశ్నించారు. మాటలు చెప్పడం కాదు.. చేతల్లో చూపించాలి. ప్రజలు ఇబ్బందులు పడుతున్న విషయం తెలిసి కూడా మట్టిని తరలించకుండా కాలయాపన చేయడం సరికాదు. ఇప్పటికైనా పాలకవర్గం, అధికారులు స్పందించి రోడ్డుపై ఉన్న డ్రైనేజీ మట్టిని వెంటనే తొలగించాలి. లేదంటే ప్రజల సమస్యల పట్ల పాలకవర్గానికి ఉన్న శ్రద్ధ ఏంటో స్పష్టమవుతుందిఅని యాదిరెడ్డి ఘాటుగా వ్యాఖ్యానించారు.ప్రజల ఇబ్బందులు కనిపించవా..? ఆరో వార్డులో రోడ్డుపైనే మట్టి కుప్పలు పేరుకుపోయి నెలలు గడుస్తున్నా సంబంధిత పాలకవర్గం, అధికారులు స్పందించక పోవడంపై స్థానికులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఇళ్లకు వెళ్లే దారులు సైతం సరిగా లేక ప్రజలు అవస్థలు పడుతున్నా పట్టించుకునే వారు కరువయ్యారని మండి పడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు, పాలకవర్గం స్పందించి డ్రైనేజీ మట్టిని తక్షణమే తరలించి రహదారిని ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని, గణపతి ఏర్పాటు చేసుకునేలా వీధిని శుభ్రంగా ఉంచాలని ఆరో వార్డు ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

ఏటూర్‌నాగారం వార్త

పిడుగుపాటుకు వ్యవసాయ కూలీ మృతి

ప్రభాత వార్త వాజేడు

పిడుగుపాటుకు వ్యక్తి మృతి చెందిన సంఘటన ఆదివారం చోటు చేసుకుంది. ములుగు జిల్లా వాజేడు మండల పరిధిలోని చింతూరు గ్రామానికి చెందిన ములకల ఆనందరావు (50)సంవత్సరాలు అనే వ్యక్తి చెరుకూరు గ్రామంలో వ్యవసాయ పని చేస్తుండగా గ్రామంలో వర్షం కురుస్తూ పిడుగు పడటంతో అక్కడికక్కడే మృతి చెందాడు. పిడుగుపాటుకు గురై మృతి చెందిన ఆనందరావు మృతి దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఏటూరు నాగారం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కుటుంబ పెద్ద దిక్కు కోల్పోవడం తో ఆనందరావు భార్య పిల్లలు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. దీనితో చింతూరు గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి పిడుగుపాటుకు గురై మృతిచెందిన బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలని పలువురు కోరుతున్నారు.

మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన

170 మందికి ఉచితంగా వైద్య పరీక్షలు ,

మందుల పంపిణీ

వెంకటాపూర్ (రామప్ప) ప్రభాతవార్త :: హనుమకొండ జిల్లా కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర మల్టీ స్పెషాలిటీ క్లినిక్ వారిచే ఆదివారం మండలంలోని లక్ష్మీదేవి పేట గ్రామంలో నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. వైద్య శిబిరాన్ని సర్పంచ్ బొమ్మకంటి వంశావతి రమేష్ ,ఉపసర్పంచ్ కొండ తిరుపతి ప్రారంభించగా డాక్టర్ శివాని రెడ్డి ఎంబిబిఎస్ డి ఎన్ బి జనరల్ మెడిసిన్ ఆధ్వర్యంలో 170 మందికి ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించడంతో పాటు మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రి నిర్వాహకులు రంగిశెట్టి శివకుమార్, లడే మధుకర్ మాట్లాడుతూ ప్రజలకు ఉచితంగా సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతోనే ఈ మెగా వైద్య శిబిరం నిర్వహించినట్లు తెలిపారు. వైద్య శిబిరంలో పరీక్షలు చేయించు కున్న వారికి వ్యాధుల అప్రమత్తత, జాగ్రత్తల గురించి అవగాహన కల్పించారు. అనంతరం వైద్య సిబ్బంది సర్పంచ్, ఉప సర్పంచ్ లు వైద్య బృందాన్ని సన్మానించారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది సత్య వర్ధన్, శ్రవణ్ ,సాయి ,దిలీప్, అఖిల ,రవళి గ్రామస్తులు పాల్గొన్నారు.

కష్టకాలంలో కాంగ్రెస్ చేయూత..!

38 కుటుంబాలకు సీ.ఎం.ఆర్.ఎఫ్. భరోసా..

రూ.18.15 లక్షల చెక్కుల పంపిణీ

గోవిందరావుపేట ప్రభాతవార్త ఆపదలో ఉన్న బాధిత కుటుంబాలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా నిలుస్తుందని, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పాలడుగు వెంకటకృష్ణ అన్నారు. మంత్రి సీతక్క ఆదేశాల మేరకు, ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడాకుల అశోక్ సూచనలతో గోవిందరావుపేట మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 38 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) చెక్కులను ఆయన పంపిణీ చేశారు.గోవిందరావుపేట మండల కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో మొత్తం రూ.18,15,500 విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను 38 మంది బాధిత కుటుంబాలకు అందజేశారు .ఈ సందర్భంగా పాలడుగు వెంకటకృష్ణ మాట్లాడుతూ.. అనారోగ్యంతో వైద్యం చేయించుకుని ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేద, మధ్యతరగతి కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి ఎంతో భరోసా కల్పిస్తోందన్నారు. ఆపదలో ఉన్న ప్రతి కుటుంబానికి ప్రభుత్వం అండగా నిలుస్తుందని తెలిపారు.మంత్రి సీతక్క ప్రత్యేక చొరవతో నియోజకవర్గంలోని అర్హులైన బాధితులకు సీఎంఆర్ఎఫ్ ద్వారా ఆర్థిక సహాయం అందేలా కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. ప్రజల సమస్యలను పరిష్కరించడంతో పాటు, కష్టకాలంలో వారికి తోడుగా నిలవడమే కాంగ్రెస్ ప్రజాపాలన లక్ష్యమన్నారు.ప్రజల కష్టాల్లో తోడుగా నిలవడమే కాంగ్రెస్ ప్రభుత్వ విధానం. అర్హత ఉన్న ప్రతి బాధిత కుటుంబానికి ప్రభుత్వ సహాయం అందేలా నిరంతరం కృషి చేస్తాం" అని పాలడుగు వెంకటకృష్ణ తెలిపారు.సీఎంఆర్ఎఫ్ సహాయం పొందిన లబ్ధిదారులు మంత్రి సీతక్క, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడాకుల అశోక్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పాలడుగు వెంకటకృష్ణకు కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో కార్మిక శాఖ జిల్లా అధ్యక్షులు కొంపెల్లి శ్రీనివాస్‌రెడ్డి, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు మద్దాలి నాగమణి, జిల్లా అధికార ప్రతినిధి జెట్టి సోమయ్యతో పాటు కాంగ్రెస్ పార్టీ జిల్లా, మండల, గ్రామ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

ప్రజా ప్రభుత్వంపై నిందలు వేయడం సరికాదు

మల్లంపల్లి ఉప సర్పంచ్ అంకం సురేష్ ముదిరాజ్

మల్లంపల్లి, ప్రభాతవార్త: ప్రజా సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుంటే ప్రతిపక్షాలు అనవసర విమర్శలు, ఆరోపణలు చేయడం సరికాదని మల్లంపల్లి ఉప సర్పంచ్ అంకం సురేష్ ముదిరాజ్ అన్నారు. ఈ మేరకు ఆయన శనివారం మీడియాతో మాట్లాడుతూ ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ ప్రభుత్వం ముందుకు సాగుతోందని తెలిపారు.మల్లంపల్లి మండల అభివృద్ధితో పాటు గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందన్నారు. ప్రజలకు అవసరమైన తాగునీరు, రహదారులు, పారిశుధ్యం, విద్య, వైద్యం, సంక్షేమ పథకాల అమలుపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తోందని పేర్కొన్నారు. గతంలో మండల ఏర్పాటుతో ప్రజల్లో ఉన్న ఆశలను నెరవేర్చే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. ప్రజలకు మేలు జరుగుతున్న సమయంలో రాజకీయ ప్రయోజనాల కోసం ప్రభుత్వంపై నిందలు వేయడం సరికాదని సురేష్ ముదిరాజ్ అన్నారు. సమస్యలు ఉంటే వాటిని ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చి పరిష్కారానికి సహకరించాల్సింది పోయి విమర్శలు చేయడం వల్ల ప్రజలకు ఎలాంటి ప్రయోజనం ఉండదన్నారు. ప్రజల సమస్యలను స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తున్నారని చెప్పారు.ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో, మంత్రి దనసరి అనసూయ సీతక్క ప్రత్యేక చొరవతో ములుగు జిల్లా, మల్లంపల్లి ప్రాంత అభివృద్ధికి మరిన్ని నిధులు, ప్రాజెక్టులు తీసుకురావడానికి కృషి జరుగుతోందన్నారు. అభివృద్ధి పనులకు ప్రజలు, అన్ని వర్గాల నాయకులు సహకరించాలని ఆయన కోరారు. ప్రభుత్వంపై తప్పుడు ప్రచారం చేయకుండా వాస్తవాలను ప్రజలకు వివరించాలని సురేష్ ముదిరాజ్ సూచించారు.

కరువు నీడలో వినాయక ఉత్సవాలు..

చెరువులు, కుంటల్లో నీటి జాడలేవి?
వినాయక చవితికి తప్పని ఎల్ నినో ఎఫెక్ట్
చిన్న విగ్రహాలకే ప్రాధాన్యం
ఉత్సవ కమిటీల ముందున్న గణనాథుల నిమజ్జనం సవాల్

(పరకాల ప్రభాత వార్త)

ఎల్ నినో ప్రభావం ఈసారి వ్యవసాయాన్నే కాదు.. వినాయక చవితి ఉత్సవాలనూ వెంటాడుతోంది. ఇప్పటికే వర్షాభావ పరిస్థితులతో పరకాల డివిజన్ వ్యాప్తంగా పంటలు ఎండిపోతుండగా రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. చెరువులు, కుంటలు, వాగులు, వంకలు నీటి జాడ లేక వెలవెలబోతుండగా, ఇప్పుడు గణేష్ నిమజ్జనం ఎలా నిర్వహించాలనే ప్రశ్న అధికార యంత్రాంగం, ఉత్సవ కమిటీల ముందున్న ప్రధాన సవాల్ గా మారింది.ప్రతి ఏడాది పరకాల పట్టణంలో వందకు పైగా వినాయక విగ్రహాలను ప్రతిష్ఠిస్తారు. చిన్న, పెద్ద విగ్రహాలను చలివాగు వద్ద నిమజ్జనం చేస్తుంటారు. అయితే ఈసారి పరిస్థితి పూర్తిగా భిన్నంగా కనిపిస్తోంది.

ఎండిపోయిన చలివాగు.

.. గత కొన్నేళ్లలో ఎన్నడూ లేని విధంగా చలివాగు లో నీటి ప్రవాహం దాదాపు కనిపించకుండా పోయింది. దీంతో పట్టణంలోని ప్రధాన నిమజ్జన కేంద్రం నీటి కొరతను ఎదుర్కొంటున్నాయి.సాధారణంగా నిమజ్జన రోజున వందలాది మంది భక్తులు, వందలాది వాహనాలు పాల్గొంటాయి. పెద్ద విగ్రహాలను వాగులో కి తరలించడం కోసం తగినంత నీటి మట్టం అవసరం. కానీ ప్రస్తుతం ఆ పరిస్థితి లేకపోవడంతో ప్రత్యామ్నాయ ఏర్పాట్లపై చర్చ జరుగుతోంది.

చిన్న విగ్రహాలకే ప్రాధాన్యం:

నీటి కొరత దృష్ట్యా ఈసారిభారీ విగ్రహాల కంటే చిన్న పరిమాణంలోని విగ్రహాలను ప్రతిష్ఠించాలని ప్రజలకు సూచిస్తున్నారు. పర్యావరణహిత మట్టి విగ్రహాలను ప్రోత్సహించడమే కాకుండా, కృత్రిమ నిమజ్జన కుంటల ఏర్పాటుపైనా అధికారులు దృష్టి సారిస్తున్నారు. వినాయక ఉత్సవ కమిటీలకు కూడా నిమజ్జన ఏర్పాట్లపై ముందుగానే సూచనలు జారీ చేసే అవకాశం ఉందని తెలుస్తోంది. ముఖ్యంగా పట్టణ పరిధిలో ఎక్కువ విగ్రహాలు ఉండేప్రాంతాల వద్ద ప్రత్యేక ఏర్పాట్లను పరిశీలిస్తున్నారు.

పట్టణానికే కాదు.. గ్రామాలకూ కష్టాలే..!

పరకాల పట్టణమే కాకుండా శాయంపేట, ఆత్మకూరు దామెర,నడికూడ వంటి ప్రాంతాల్లో కూడా ఇదే పరిస్థితి నెలకొంది. ఇటీవల గ్రామీణ ప్రాంతాల్లో కూడా వినాయక ఉత్సవాలు పెద్ద ఎత్తున నిర్వహించడం ఆనవాయితీగా మారింది. తొమ్మిది రోజులు విగ్రహాలను ఉంచి ఘనంగా నిమజ్జనం చేస్తుంటారు.అయితే ఈసారి గ్రామాల్లోని చెరువులు, కుంటలు పూర్తిగా ఎండిపోవడంతో నిమజ్జనానికి అనువైన ప్రదేశాలు కనిపించడం లేదు. కొన్ని గ్రామాల్లో బోర్లు, వ్యవసాయ కుంటలలో దాతాత్కాలిక ట్యాంకులలో నిమజ్జనం నిర్వహించే అవకాశాలను పరిశీలిస్తున్నారు.

కరవు తీవ్రతకు మరో నిదర్శనం:

వ్యవసాయానికి నీరులేదు.. పశువులకు మేత లేదు... ప్రజలకు తాగునీరు కరువైంది.. ఇప్పుడు దేవుడి నిమజ్జనానికీ నీరు వెతుక్కోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఒకప్పుడు సెప్టెంబర్ నాటికి నిండుగా కనిపించే చెరువులు, ప్రవహించే కాలువలు, కళకళలాడే వాగులు ఇప్పుడు వెలవెలబోతుండటం డివిజన్ లో నెలకొన్న కరవు తీవ్రతకు అద్దం పడుతోంది. వినాయక చవితి వేడుకలు ప్రారంభమవుతున్న వేళ నిమజ్జనం కోసం ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయడం అధికార యంత్రాంగానికి పెద్ద సవాల్ గా మారింది. నీటి కొరత మధ్య భక్తుల మనోభావాలు దెబ్బతినకుండా, పర్యావరణానికి హాని కలగకుండా నిమజ్జన కార్యక్రమాలను నిర్వహించేందుకు అధికారులు, ఉత్సవ కమిటీలు, ప్రజలు సమన్వయంతో ముందుకు రావాల్సిన అవసరం ఏర్పడింది.

సల్లంగా సూడు పోచమ్మతల్లి

తెలంగాణా సంస్కృతి, సంప్రదాయాలకు నిలువుటద్దంగ్రామ దేవతలకు బోనాలు సమర్పించిన మహిళలుశివసత్తులు, పోతరాజులతో ఉరేగింపు

పరకాల సెప్టెంబర్ 6 (ప్రభాత వార్త)

బొట్టునే పెట్టినాము.. బోనమే ఎత్తినాము.. చల్లంగా చూడు పోచమ్మతల్లి అంటూ మహిళలు బోనాలతో అమ్మవారిని దర్శించుకోవడంతో పరకాల పట్టణం పోచమ్మతల్లి బోనాలతో పులకించిపోయింది. తెలంగాణ సంస్కృతి సాంప్రదాయం ఉట్టిపడేలా బోనాల సంబురాలు అంబరాన్ని అంటాయి. జోగినిల, పోతురాజు విన్యాసాలతో కుర్రకారు చిందులేశారు. భాజాభజంత్రీలతో బోనాలు ఊరేగింపు నిర్వహించారు. తెలంగాణ సంప్రదాయం ఉట్టిపడేలా అదివారం పరకాల పట్టణంలో పోచమ్మతల్లి బోనాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు పట్టణ వాసులు. భక్తుల సందడితో పోచమ్మ దేవాలయం భక్తులతో కిటకిటలాడింది. మహిళలు , యువతులు బోనాలతో అమ్మవారికి నైవేద్యాన్ని సమర్పించి మొక్కలు తీర్చుకున్నారు.తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు, స్థానిక ప్రజల జీవన విధానానికి సజీవ సాక్ష్యంగా నిలిచే శ్రావణ మాస బోనాల పండుగ పరకాలలో అత్యంత కోలాహలంగా జరిగింది. శ్రావణ మాసాన్ని పురస్కరించుకుని ఆయా కుల సంఘాల ఆధ్వర్యంలో పోచమ్మ తల్లి బోనాల జాతర మహోత్సవాలు కన్నుల పండువగా నిర్వహించారు. మహిళలు పసుపు, కుంకుమలు, వేప మండలతో అందంగా అలంకరించిన బోనాలను తలపై పెట్టుకుని భక్తిశ్రద్ధలతో ఊరేగింపుగా ఆలయానికి చేరుకుని, అమ్మవారికి భక్తిశ్రద్ధలతో నైవేద్యం సమర్పించి, మొక్కులు చెల్లించుకున్నారు.స్థానిక ప్రజలు ఈ ఉత్సవాల్లో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులయ్యారు. పోచమ్మ తల్లి చల్లని చూపుతో పట్టణం అంతా సుఖసంతోషాలతో ఉండాలని భక్తులు ప్రత్యేకంగా పూజలు చేశారు.

గురువు సేవకు గౌరవం

పరకాల సెప్టెంబర్ 6 (ప్రభాత వార్త)

విద్యార్థుల భవిష్యత్తుకు బలమైన పునాది వేస్తూ, పాఠశాల అభివృద్ధికి దిశానిర్దేశం చేస్తూ సాగిన సేవలకు మండల స్థాయిలో గుర్తింపు లభించింది. పరకాల పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల ఉపాధ్యాయురాలు దాసరి ధనలక్ష్మి మండల ఉత్తమ ఉపాధ్యాయురాలిగా ఎంపికై మండల స్థాయి పురస్కారాన్ని అందుకున్నారు.స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఉపాధ్యాయ దినోత్సవంలో ధనలక్ష్మిని మండల విద్యాశాఖ అధికారి సిహెచ్ సురేందర్ సన్మానించారు. తమ పాఠశాలకు చెందిన ఉపాధ్యాయుడు బంగారు స్వామి జిల్లాస్థాయిలో, ఉపాధ్యాయురాలు ధనలక్ష్మి మండల స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయురాలిగా, ఎంపిక కావడం పట్ల పి ఎం సిశ్రీ జడ్పీహెచ్ఎస్ ఉపాధ్యాయ బృందం విద్యార్థులు హర్ష వ్యక్తం చేశారు.తరగతి గదిలో సమర్థ బోధకురాలిగాగా.. పాఠశాలలో విద్యార్థుల ప్రగతికి మార్గదర్శిగా ధనలక్ష్మి అందించిన సేవలకు గుర్తింపుగానే ఈ పురస్కారం దక్కింది. ఆమెకు అవార్డు లభించడంపై పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు నామని సాంబయ్య, చక్రవర్తుల మధు, వి భాస్కర్, ఉపాధ్యాయ సంఘాల బాధ్యులు పాల్గొన్నారు.

రాయపర్తి మండల ఆర్యవైశ్య సంఘం నూతన అధ్యక్షులుగా పుల్లూరు దామోదర్ గుప్తా ప్రమాణ స్వీకారం

రాయపర్తి ప్రభాతవార్త సెప్టెంబర్ 6

సేవా దృక్పథం.. సౌమ్య స్వభావం.. కలిసి నడిపించే నాయకత్వం.. ఈ మూడింటి కలయికే పుల్లూరు దామోదర్ గుప్తా.ఈరోజు రాయపర్తి మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులుగా ప్రమాణ స్వీకారం చేసిన దామోదర్ గుప్తా, వైశ్య సమాజంలో ఎంతోకాలంగా తనదైన ముద్ర వేసుకున్న మంచి మనసున్న వ్యక్తి. వైశ్యులు కూడా రాజకీయంగా బలపడాలని, వైశ్య సమాజం దానధర్మాలలో ముందుంటుందని రాజకీయంగా ఎదగాలని ఆకాంక్షించారు. ఆర్యవైశ్య సంఘం 130 సంవత్సరాల క్రితమే రెండు లక్షల సభ్యత్వాలతో అతిపెద్ద సంఘంగా ఏర్పడిందని గుర్తు చేశారు. ఎమ్మెల్యే యశస్వి రెడ్డి ఈ వేదిక నుండి ఆర్యవైశ్య సంఘం తరపున విన్నపం మాకు వాసవి మాత ఆశీస్సులతో వెయ్యి గజాల స్థలాన్ని మా ఆర్యవైశ్య సంఘానికి కమ్యూనిటీ భవనం నిమిత్తం కేటాయించాలని ఎమ్మెల్యే గారికి విజ్ఞాపన చేశారు.2005 నుండే ప్రజాసేవలోదామోదర్ గుప్తా గారి ప్రస్థానం నిన్న మొన్నటిది కాదు. 2005 సంవత్సరంలోనే సహకార సంఘం డైరెక్టర్ గా పోటీ చేసి తన అదృష్టాన్ని పరీక్షించుకున్నారు. ఫలితం ప్రతికూలమైనా, ఆ ఓటమి ఆయన్ని వెనక్కి లాగలేదు. రాజకీయంగా కాంగ్రెస్ పార్టీలో చురుకుగా ఉంటూనే, సామాజిక సేవను వదలలేదు. ప్రస్తుతం వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్గా ,యశస్వినీ రెడ్డి పాలకుర్తి ఎమ్మెల్యే ఆధ్వర్యంలో రావడం చాలా గొప్ప సంతోషంగా భావిస్తున్నానని తెలియజేశారు.

వైశ్య జాక్ సంఘానికి వెన్నెముకగా..వైశ్య రితిది సంఘానికి ముందుండి నడిపించిన నాయకుడిగా ఆయనకు మంచి పేరు ఉంది. పదవి కోసం కాకుండా, బాధ్యతగా సంఘాన్ని నడిపించారు. ముఖ్యంగా సంఘం తరపున జరిగే వనభోజనాల కార్యక్రమాలలో తన వంతుగా మండల వ్యాప్తంగా అందరినీ ఏకతాటిపైకి తీసుకొచ్చి, వైశ్యుల ఐక్యతను చాటిచెప్పారు.ఎవరికి ఏ అవసరం వచ్చినా నేనున్నానంటూ ముందుకు వచ్చే సహాయగుణం, చిన్నా పెద్దా తేడా లేకుండా అందరితో కలివిడిగా ఉండే మనస్తత్వం ఆయన సొంతం. అందుకే ఈరోజు ఆయన అధ్యక్షుడిగా ప్రమాణం చేయడం అనేది

అన్ని గ్రామాలలో పల్లెల విధ్వంసంపై నిరసన తెలిపిన బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు

ప్రభాతవార్త పర్వతగిరి: వరంగల్ జిల్లా పర్వతగిరి మండల కేంద్రంలో 1000 రోజుల కాంగ్రెస్ విఫల పాలనపై రేపు ఆరు గ్యారెంటీల వైపల్య కార్యక్రమంలో భాగంగా గల ప్రతి గ్రామంలో పల్లెల విధ్వంసం, త్రాగునీరు, పడకేసిన పరిశుధ్యానికి, నిరసనగా ప్రతి గ్రామాల్లో నిరసన కార్యక్రమాల నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పర్వతగిరి మరియు కల్లెడ గ్రామల లో జరిగిన నిరసన కార్యక్రమాల్లో మండల పార్టీ అధ్యక్షులు ఎర్రబెల్లి రాజేశ్వర్ రావు మాట్లాడుతూ గత బీ.ఆర్.ఎస్ పాలనలో పర్వతగిరి మండలనికి జాతీయ స్థాయిలో ఉత్తమ మండల అవార్డు వచ్చేల ప్రజల సంక్షేమం కోసం నిరంతరం పరిపాలన చేసాం..... కానీ ఆరు గ్యారెంటీలు బోగస్ 420 హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ కేవలం 100 రోజుల్లోనే అన్ని పథకాలు అమలు చేస్తామని మాట ఇచ్చి 1000 రోజులు గడిచిన పరిణామములో కూడా హామీలు గాలికి వదిలేసి కనీసం పల్లెల్లో పారిశుద్ధం బ్రష్టు పట్టించే విధంగా కొనసాగుతుందని పేర్కొన్నారు. సొసైటీ

చైర్మన్ యం. మనోజ్ గౌడ్ మాట్లాడుతూ గత ఆరు రోజులుగా 6 గ్యారంటీల వైఫల్య పాలనపై బీ ఆర్.ఎస్ పార్టీ నిరసనలు తెలియజేస్తూ ఉంది, ఇకనైనా ఇచ్చిన హామీలు అమలు చేయకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమించాల్సి వస్తుందని హెచ్చరించారు.

దళిత కుటుంబాల ఆర్థిక స్వావలంబనే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

- పాడి గేదెల పెంపకంతో కుటుంబ ఆదాయం పెంచుకోవాలి

- ఎంఎల్ఏ రేవూరి ప్రకాష్ రెడ్డి

గీసుగొండ సెప్టెంబర్ 6 ప్రభాతవార్త:

గీసుగొండ మండలం కొనాయమాకుల రైతు వేదికలో గీసుగొండ మండలానికి చెందిన దళిత కుటుంబాలకు పాడి గేదెల యూనిట్ల మంజూరు పత్రాలను పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్‌రెడ్డి పంపిణీ చేశారు. మొత్తం 167 యూనిట్ల మంజూరు పత్రాలను లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమానికి ముందు పశువైద్యులు లబ్ధిదారులకు పాడి గేదెల పెంపకం, పశువులకు అందించాల్సిన పోషకాహారం, వ్యాధుల నివారణ, టీకాల ప్రాముఖ్యత, వాతావరణ మార్పుల సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి మాట్లాడుతూ..“ దళిత కుటుంబాలు ఆర్థికంగా అభివృద్ధి చెంది, స్వయం ఉపాధి ద్వారా తమ కుటుంబ ఆదాయాన్ని పెంచుకోవాలన్నదే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యం“ అన్నారు. లబ్ధిదారులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలని సూచించారు. పాడి గేదెల పెంపకం ద్వారా నిరంతర ఆదాయం పొందుతూ కుటుంబ ఆర్థిక పరిస్థితిని

మెరుగుపరుచుకోవచ్చన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం మహిళల సంక్షేమం, ఆర్థిక స్వావలంబనకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేయాలన్నదే ప్రభుత్వ లక్ష్యమన్నారు. పరకాల ఇందిరా మహిళా డెయిరీ అందులో భాగమే అన్నారు. రాబోయే రెండు సంవత్సరాల్లో 40 వేలకుపైగా కుటుంబాలను సభ్యులుగా చేర్చి, ప్రతి కుటుంబానికి రెండు పాడి గేదెలు అందించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. గేదెల పెంపకం కేవలం ఒక పథకం మాత్రమే కాకుండా కుటుంబాలకు దీర్ఘకాలిక ఆర్థిక భరోసాను కల్పించే మార్గమని అన్నారు.

ఘనంగాఇనగాల వెంకట్రామ్ రెడ్డి జన్మదిన వేడుకలు

- ఇనగాల ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 320 మంది రక్తదానం

గీసుగొండ సెప్టెంబర్ 6 ప్రభాతవార్త:

గీసుగొండ మండలం పద్మావతి ఫంక్షన్ హాల్‌లో ఇనుగాల వెంకట్ రామ్ రెడ్డి 58వ జన్మదిన వేడుకలు 15, 16,17 డివిజన్ల కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. జన్మదినాన్ని పురస్కరించుకొని ఇనగాల ఛారిటబుల్ ట్రస్ట్, రెడ్ క్రాస్ సొసైటీ సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భారీ రక్తదాన శిబిరానికి అపూర్వ స్పందన లభించింది. వీరిపై ఉన్న అభిమానంతో 320 మంది కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, యువకులు స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. రక్తదానం చేసిన ప్రతి ఒక్కరికి ట్రస్ట్ తరపున ప్రత్యేకంగా రూపొందించిన టి షర్ట్స్‌ను అందజేసి అభినందించారు. అనంతరం కేక్ కట్ చేసి ఇనగాల వెంకట్రామ్ రెడ్డి మాట్లాడుతూ... తన జన్మదినం సందర్భంగా ఇంతటి భారీ సేవా కార్యక్రమాలు నిర్వహించిన నాయకులకు, కార్యకర్తలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ కార్యకర్తలు, అభిమానులు చూపించే ప్రేమాభిమానాలే తన బలమని, వారి నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ

నియోజకవర్గ అభ్యున్నతికి, పార్టీ బలోపేతానికి నిరంతరం శ్రమిస్తానని పేర్కొన్నారు. సమాజానికి ఉపయోగపడేలా ఇంత పెద్ద ఎత్తున రక్తదానం చేసి ఎందరో ప్రాణాలను కాపాడేందుకు ముందుకు వచ్చిన యువతను ఆయన అభినందించారు. ఈ జన్మదిన వేడుకలకు విచ్చేసిన నియోజకవర్గ ప్రజలు, కాంగ్రెస్ శ్రేణులు, అభిమానులు శుభాకాంక్షలు తెలియజేశారు. తదనంతరం ట్రస్ట్ అన్నఏర్పాటు చేసిన అన్నదానము స్వీకరించారు .

పర్వతగిరి మండలంలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీకి శ్రీకారం!

- ఎమ్మెల్యే కె.ఆర్. నాగరాజు ఆదేశాలతో కార్యక్రమం

- తహసీల్దార్ వెంకటస్వామి, సర్పంచ్ తక్కలపెల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో కార్డుల పంపిణీ

ప్రభాతవార్త పర్వతగిరి: వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం ఆదివారం రోజున మండల పరిషత్ సమావేశ మందిరంలో జరిగిన కొత్త రేషన్ కార్డు పంపిణీ కార్యక్రమం లో పాల్గొన్న కల్లెడ గ్రామ సర్పంచ్ తక్కల్లపల్లి శ్రీనివాస్ మరియు స్థానిక తహసీల్దార్ వెంకటస్వామి మరియు కాంగ్రెస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షురాలు శ్రీమతి ఇస్లావత్ సావిత్రి పర్వతగిరి గ్రామ సర్పంచ్ చిదురు శంకర్ , అన్నారం గ్రామ సర్పంచ్ గాడి పెల్లి మహేందర్ గౌడ్ మరియు వడ్లకొండ ప్రసాద్, నక్క వెంకటేష్ తదితరులు కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మండల పార్టీ అధ్యక్షురాలు శ్రీమతి ఇస్లావత్ సావిత్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొని ఎన్నడూ లేని విధంగా గౌరవనీయులు

ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి మరియు వర్ధన్నపేట శాసనసభ్యులు కేఆర్ నాగరాజు యొక్క ఆధ్వర్యంలో గత పది సంవత్సరాల నుంచి రేషన్ కార్డ్స్ రాక ఇబ్బంది పడుతున్న తరుణంలో కాంగ్రెస్ ప్రభుత్వం నూతన రేషన్ కార్డుల పంపిణీ ప్రతిష్టాత్మకంగా తీసుకొని ఈనాడు రేషన్ కార్డుల పంపిణీ విజయవంతంగా పూర్తి చేయడం జరుగుతుందని అన్నారు.

వరంగల్ వార్త

వృద్ధుల సంక్షేమానికి ప్రత్యేక ప్రాధాన్యత..

- భూపాలపల్లి ఎమ్మెల్యే సత్యనారాయణ రావు

- భూపాలపల్లిలో ప్రణామ్ వయోవృద్ధుల డే కేర్ సెంటర్ ప్రారంభం...

ప్రభాతవార్త ప్రతినిధి, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో:

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో రెడ్ క్రాస్ సొసైటీ, జిల్లా మహిళా, పిల్లలు, వికలాంగులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రణామ్ వయోవృద్ధుల డే కేర్ సెంటర్‌ను స్థానిక శాసనసభ్యులు సత్యనారాయణ రావు ఆదివారం అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..సమాజ నిర్మాణంలో వయోవృద్ధుల పాత్ర, వారి అనుభవం ఎంతో విలువైనవని కొనియాడారు. వృద్ధాప్యంలో వారికి కావాల్సిన ఆరోగ్య సంరక్షణ, ఆప్యాయత, గౌరవం, మానసిక ప్రశాంతత అందించడమే లక్ష్యంగా ఈ కేంద్రాన్ని సక్రమంగా నిర్వహించాలని సూచించారు. నిర్మాణంలో ఉన్న రెడ్ క్రాస్ భవనాన్ని త్వరలోనే పూర్తి చేసి, అందులో వయోవృద్ధుల కోసం అన్ని మౌలిక వసతులతో ప్రత్యేక విభాగాన్ని అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. అలాగే ఈ సెంటర్‌ను మార్గదర్శకాలకు అనుగుణంగా పారదర్శకంగా నిర్వహిస్తూ, వృద్ధులకు వినోదం, ఆరోగ్యం, ఆహ్లాదాన్ని పంచే కార్యక్రమాలు చేపటాలని కోరారు. జిల్లా సంక్షేమ అధికారి శ్రీమతి మల్లీశ్వరి, మున్సిపల్ చైర్మన్ బుర్ర కొమురయ్య, రెడ్ క్రాస్ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ మాట్లాడుతూ... వయోవృద్ధుల సంక్షేమానికి, భద్రతకు పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు. వృద్ధులు ఒంటరితనం దూరమై ఆనందంగా గడిపేలా ఈ కేంద్రం ఎంతగానో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. అనంతరం నాయకులు, అధికారులు డే కేర్ సెంటర్‌లోని సౌకర్యాలను పరిశీలించి, వయోవృద్ధులతో ప్రత్యేకంగా ముచ్చటించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

పోగొట్టుకున్న మొబైల్స్ స్వాధీనం...

- బాధితులకు అందజేసిన కొయ్యూరు ఎస్ఐ మహేందర్ కుమార్

- సీఈఐఆర్ పోర్టల్ ద్వారా ఐదు సెల్ ఫోన్లు రికవరీ...

మల్హర్‌రావు, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త :

మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన ఐదుగురు వ్యక్తులు ఇటీవల వేర్వేరు సందర్భాల్లో తమ సెల్ ఫోన్లను పోగొట్టుకున్నారు. దీనిపై బాధితులు కొయ్యూరు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, పోలీసులు వెంటనే స్పందించి సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించారు. కేంద్ర ప్రభుత్వానికి చెందిన ఖిసీఈఐఆర్ఖి పోర్టల్ ద్వారా నిరంతరం పర్యవేక్షించి, ఆ ఐదు ఫోన్ల ఉనికిని గుర్తించి సురక్షితంగా రికవరీ చేశారు. స్వాధీనం చేసుకున్న మొబైల్ ఫోన్లను కొయ్యూరు ఎస్ఐ పి. మహేందర్ కుమార్ ఆదివారం పోలీస్ స్టేషన్‌లో బాధితులకు స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ.. ఫోన్లు పోగొట్టుకున్న వారు ఆందోళన చెందకుండా వెంటనే సీఈఐఆర్ పోర్టల్‌లో నమోదు చేసుకోవాలని లేదా స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని సూచించారు. పోగొట్టుకున్న తమ ఫోన్లు తిరిగి లభించడంతో బాధితులు పోలీసులకు, ఎస్ఐ మహేందర్ కుమార్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

జనగామ వార్త

కొడకండ్లలో అభివృద్ధి ఎక్కడ...!?

కొడకండ్ల, సెప్టెంబరు 6 ప్రభాతవార్త :

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి వేయిరోజులు గడుస్తున్నా కొడకండ్ల మండలంలో పలుఅభివృద్ధి పనులు కనబడటం లేదని బీఆర్ఎస్ నాయకులు ఆరోపించారు. కాంగ్రెస్ వెయ్యిరోజుల పాలనకు వ్యతిరేకంగా బీఆర్ఎస్ పార్టీ చేపట్టిన నిరసనలు కొనసాగిస్తున్నారు. ఈ సందర్భంగా ఆదివారం వారు మాట్లాడుతూ మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు హయాంలో మంజూరైన టెక్నాల్‌పార్కు ఇప్పటికీ అతీగతీ లేదన్నారు. రామవరం-రామేశ్వరం, కొడకండ్ల పోలీస్‌స్టేషన్, మామిడాల, పాకాల-మంచుప్పుల రోడ్లకు కంకర వేసి రెండేళ్లు గడుస్తున్నా పనులు పూర్తికాలేదని గుర్తుచేశారు.

కొడకండ్ల మండలకేంద్రంలో క్రీడామైదానం లేక యువత ఇబ్బందులు పడుతున్నారన్నారు. టెక్నాల్‌పార్క్ పనులను వెంటనే ప్రారంభించి పూర్తిచేయాలని, రామవరం-రామేశ్వరం రోడ్డుపనులను తక్షణమే పూర్తిచేయాలని, కొడకండ్ల పోలీస్‌స్టేషన్-మామిడాల, పాకాల-మంచుప్పుల రోడ్డు పనులను వెంటనే చేపట్టాలని డిమాండ్ చేశారు. మండలకేంద్రంలో క్రీడామైదానం ఏర్పాటు చేయాలన్నారు. వేయిరోజుల పాలనలో కొడకండ్ల మండలంలో చేపట్టిన అభివృద్ధి పనులపై ఎమ్మెల్యే ప్రజలకు స్పష్టమైన సమాధానం ఇవ్వాలని డిమాండ్ చేశారు. మండలపార్టీ అధ్యక్షుడు సిందే రామోజీ, పేరంరాము, దుబ్బాక భాస్కర్‌రెడ్డి, మసురం వెంకట నారాయణ, పార్టీశ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

మున్సిపాలిటీలో తాత్కాలిక ఉద్యోగాల భర్తీకి రాతపరీక్ష

జనగామ టౌన్, సెప్టెంబరు 6 ప్రభాతవార్త :

జనగామ మున్సిపాలిటీలో తాత్కాలిక ప్రాతిపదికన అన్‌స్కిల్డ్ శానిటేషన్ వర్కర్లు, ఎలక్ట్రీషియన్లు, హెవీ వెహికల్ డ్రైవర్ల పోస్టులభర్తీకి ఆదివారం రాత పరీక్షను ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించారు. జిల్లా సమీకృత కలెక్టరేట్‌లోని మెయిన్ కాన్ఫరెన్స్‌హాల్లో జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా పర్యవేక్షణలో పరీక్ష నిర్వహించారు. మొత్తం 54 పోస్టులకు 126దరఖాస్తులు రాగా, 110మంది అభ్యర్థులు పరీక్షకు హాజరయ్యారు. ఇందులో 30అన్‌స్కిల్డ్ శానిటేషన్ వర్కర్ పోస్టులకు 45దరఖాస్తులు రాగా, 34మంది, 4 ఎలక్ట్రీషియన్ పోస్టులకు 34దరఖాస్తులు రాగా, 32మంది హాజరయ్యారు. 20హెవీ వెహికల్ డ్రైవర్ పోస్టులకు గాను 47దరఖాస్తులు రాగా, 44మంది పరీక్షకు హాజరయ్యారు.పరీక్ష నిర్వహణను అధికారులు పర్యవేక్షిస్తూ ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా ప్రశాంతంగా నిర్వహించారు. అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బెన్‌షాలోం, మున్సిపల్ కమిషనర్ రాజశేఖర్‌రెడ్డి, ఉపాధిశాఖ అధికారి కుమారస్వామి పాల్గొన్నారు.

బీరప్పగడ్డలో నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

- జనగామ టౌన్ ఏఈ బి.సౌమ్య

జనగామ, సెప్టెంబరు 6 ప్రభాతవార్త :

జనగామ పట్టణంలోని బీరప్పగడ్డ ప్రాంతంలో విద్యుత్‌శాఖ ఆధ్వర్యంలో 11కేవీ విద్యుత్ ఫీడర్‌కు సంబంధించిన విద్యుత్ స్తంభాల మార్పిడి, నిర్వహణ పనులను నేడు (సోమవారం) చేపట్టనున్నట్లు జనగామ టౌన్ ఏఈ బి.సౌమ్య ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.పనుల కారణంగా ఉదయం 9:30గంటల నుంచి మధ్యాహ్నం 1:30 గంటల వరకు బీరప్పగడ్డ ప్రాంతం మొత్తం విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు పేర్కొన్నారు. విద్యుత్ లైన్లు, స్తంభాలపై చేపట్టే నిర్వహణ పనులు సురక్షితంగా, అంతరాయం లేకుండా పూర్తిచేసేందుకు సరఫరాను తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు తెలిపారు. పనులు నిర్ణీత సమయానికి పూర్తయిన వెంటనే విద్యుత్ సరఫరాను పునరుద్ధరించేందుకు చర్యలు తీసుకుంటామని వెల్లడించారు.విద్యుత్ శాఖ సిబ్బందికి వినియోగదారులు సహకరించి, తాత్కాలిక విద్యుత్ అంతరాయంవల్ల కలిగే అసౌకర్యాన్ని అర్థం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

తుప్పుపట్టిన విద్యుత్‌స్తంభం తొలగింపు

నర్మెట, సెప్టెంబరు 6 ప్రభాతవార్త :

నర్మెట మండలకేంద్రంలోని ఒకటోవార్డులో తుప్పుపట్టిన స్తంభం ప్రమాదకరంగా మారింది. ఈసందర్భంగా ఏఈ మెట్టురామ్ ఆదేశాలతో ఆదివారం సిబ్బంది ఇనుప స్తంభం తొలగించి అదే స్థానంలో సిమెంట్ పోలు బిగించారు. ప్రమాదకరంగా ఉన్న ఇనుపస్తంభం తొలగించడంపట్ల కాలనీవాసులు విద్యుత్ సిబ్బందికి కృతజ్ఞతలు తెలియచేశారు. సర్పంచ్ గోపగోని శ్రీధర్‌గౌడ్, ఎస్ఎల్ఐ ఎంఎస్ రెడ్డి జె.స్వామి, భూక్యాబాలు, ఏఎల్ఎం ధరావత్ సురేష్ తదితరులు ఉన్నారు.

సర్ నోటీసులు అందుకున్న ఓటర్లు సరిచేసుకునేందుకు హాజరుకావాలి

తరిగొప్పుల, సెప్టెంబరు 6 ప్రభాతవార్త :

స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్) కార్యక్రమంలో భాగంగా 2002 వివరాలు ప్రస్తుత వివరాలతో సరిపోలనందున ఓటర్లకు నోటీసులు జారీచేసినట్లు తరిగొప్పుల మండల తహసీల్దార్ మోసిన్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. సంబంధిత బీఎల్ఓలు ఇంటింటికీ వెళ్లి నోటీసులు అందజేస్తారని, నోటీసు అందుకున్న ఓటర్లు అందులో పేర్కొన్న పత్రాలలో తమవద్ద ఉన్న పత్రాలతో సంబంధిత గ్రామపంచాయతీ కార్యాలయాల్లో ఈనెల 7, 8, 9, 10, 11తేదీలలో నిర్వహించే వివరాల పరిశీలించి, సరిచేసుకొనుటకు తప్పనిసరిగా హాజరు కావాలని సూచించారు. గడువులోపు హాజరైపత్రాలు సమర్పించి వివరాలు ధృవీకరించుకోకపోతే నిబంధనల ప్రకారం ఓటుహక్కు కోల్పోయే ప్రమాదం ఉందని, కావున మండలంలోని అన్నిగ్రామాల ప్రజలు సర్‌కార్యక్రమానికి సహకరించి నోటీసులు అందుకున్న ప్రతీఓటరు విధిగాహాజరు కావాలని తహసీల్దార్ కోరారు.

అంగరంగ వైభవంగా పోచమ్మ - పెద్దమ్మ బోనాలు

తరిగొప్పుల, సెప్టెంబరు 6 ప్రభాతవార్త :

తరిగొప్పుల మండలంలోని అబ్దుల్‌నాగారం గ్రామంలో శ్రావణమాసం చివరి ఆదివారం రోజున పోచమ్మ, పెద్దమ్మ బోనాల ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. స్థానిక సర్పంచ్ కావటి సుధాకర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో గ్రామమహిళలు సంప్రదాయబద్ధంగా బోనాలను ఎత్తుకొని డప్పువాయిద్యాలు, శివశక్తుల ఆటపాటల నడుమ గ్రామవీధుల గుండా ఊరేగింపుగా వెళ్లి అమ్మవారికి సమర్పించారు. గ్రామం సుభిక్షంగా ఉండాలని, పాడిపంటలు సమృద్ధిగా పండాలని భక్తిశ్రద్ధలతో అమ్మవారిని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపెద్దలు, మహిళలు, యువకులు, భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే కోరం

గార్ల, సెప్టెంబర్6, ప్రభాతవార్త:

మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తాళ్లపల్లి కృష్ణగౌడ్ మంజుల దంపతుల కుమారుడు రోహిత్ మేఘన నూతన వధూవరులను వారి సొంత నివాసంలో ఇల్లందు నియోజక వర్గ శాసనసభ్యులు కోరం కనకయ్య సొసైటీ చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్, సర్పంచులు,మండల కాంగ్రెస్ నాయకులతో కలిసి అక్షింతలతో ఆశీర్వదించారు. మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ బానోత్ పార్వతి హథిరాం నాయక్, ఇల్లందు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ భూక్యా నాగేశ్వరావు, జిల్లా ఎగ్జిక్యూటివ్ నెంబర్ శంషాద్ బేగం,సర్పంచులు భూక్యా రాంసింగ్, బానోత్ మోతిలాల్, నాయకులు పల్లా నర్సయ్య, షైక్ యాకూబ్ పాషా, లెనిన్, హతిరాం,సర్వేష్,పృద్వి,రవి,కుటుంబ సభ్యులు రాహుల్, పాల్గొన్నారు.

వినాయక చవితి ఉత్సవాలను ప్రశాంతంగా నిర్వహించాలి

-మండపాల నిర్వాహకులు తప్పనిసరిగా పోలీసుల అనుమతి తీసుకోవాలి

-ఎస్ఐ సతీష్

మరిపెడ,సెప్టెంబర్6,ప్రభాతవార్త:

వినాయక చవితి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని మరిపెడ ఎస్ఐ గంద్రాతి సతీష్ ప్రజలకు సూచించారు. వినాయక చవితి సందర్భంగా మరిపెడ మండలంలోని వినాయక ఉత్సవ కమిటీ నిర్వాహకులతో పోలీస్‌స్టేషన్‌లో సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు.ప్రతి గ్రామం, ప్రతి కాలనీలో వినాయక మండపం ఏర్పాటు చేసే నిర్వాహకులు ముందుగా మరిపెడ పోలీస్‌స్టేషన్‌లో అనుమతి తీసుకోవాలని తెలిపారు. పోలీసుల అనుమతి లేకుండా మండపాలను ఏర్పాటు చేయరాదని స్పష్టం చేశారు. మండపాలను ఏర్పాటు చేసే సమయంలో రహదారులపై ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.మండపాల వద్ద విద్యుత్ వైర్లు వేలాడకుండా చూసుకోవాలని, విద్యుత్ ప్రమాదాలు జరగకుండా తగిన జాగ్రత్తలు పాటించాలని సూచించారు. భద్రత దృష్ట్యా వీలైనంత వరకు మండపాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.

-శబ్ద కాలుష్యానికి దూరంగా ఉండాలి:

డి.జేలు,లౌడ్‌స్పీకర్లను అధిక శబ్దంతో ఏర్పాటు చేసి ప్రజలకు ఇబ్బంది కలిగించరాదని ఎస్ఐ సతీష్ సూచించారు. నిబంధనల ప్రకారం రాత్రి 10 గంటల తర్వాత లౌడ్‌స్పీకర్లు, డి.జేలను నిలిపివేయాలని తెలిపారు. నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఉత్సవాల సందర్భంగా మద్యం సేవించి గొడవలకు పాల్పడడం, రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయడం, మహిళలు, చిన్నారుల పట్ల అసభ్యంగా ప్రవర్తించడం వంటి చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. మండపాల వద్ద దొంగతనాలు జరగకుండా నిర్వాహకులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

మట్టి గణపతులను ప్రతిష్టించాలి:

పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్లాస్టర్ ఆఫ్ పారిస్ (పీఓపీ) విగ్రహాలకు బదులుగా మట్టి గణపతులను ప్రతిష్టించాలని కోరారు. చెరువులు, నీటి వనరులు కలుషితం కాకుండా పర్యావరణహిత రంగులను వినియోగించాలని సూచించారు.

-నిమజ్జనం సందర్భంగా అప్రమత్తంగా ఉండాలి:

నిమజ్జనం రోజున ఊరేగింపులో ట్రాక్టర్లు, డీసీఎంలపై ప్రమాదకరంగా కూర్చోవడం, వాహనాలపైకి ఎక్కి డ్యాన్స్ చేయడం వంటివి చేయరాదన్నారు.పోలీసులు సూచించిన మార్గంలోనే నిమజ్జన ఊరేగింపు కొనసాగించాలని తెలిపారు. చెరువుల వద్ద లోతైన ప్రాంతాల్లోకి వెళ్లకూడదని, ఈత రాని వారు నీటిలోకి దిగరాదని సూచించారు.మరిపెడ మండలంలో వినాయక చవితి ఉత్సవాలు ప్రశాంతంగా, విజయవంతంగా జరిగేందుకు ప్రజలు పోలీస్ శాఖకు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

ఎస్ఐఆర్ స్టేషన్‌ను పరిశీలించిన కలెక్టర్

నర్సంపేట, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త:

మండలంలోని లక్ష్మీపల్లిలో జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో నిర్వహిస్తున్న ఎస్ఐఆర్ పై ప్రత్యేక అవగాహన నిర్వహిస్తున్న పోలింగ్ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా స్పెషల్ కంపెయిన్ డే లో పోలింగ్ కేంద్రాలలో ఎస్ఐఆర్ ప్రక్రియ నిర్వహణ, పనితీరును కలెక్టర్ పరిశీలించారు. ఓటర్లకు అందిస్తున్న సేవలు, సంబంధిత దరఖాస్తులు మరియు ప్రక్రియ పురోగతిపై అధికారులను ఆడిగి తెలుసుకున్నారు.ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని నిబంధనలకు అనుగుణంగా, ఫారం 6,7,8 లను అందుబాటులో ఉండేలా చూడాలని,నిర్దేశించిన సమయంలో ప్రజలకు అందుబాటులో ఉంటూ, ఎలాంటి లోపాలకు తావులేకుండా నిర్వహించాలని సంబంధిత అధికారులకు సూచించారు. ప్రజలకు అవసరమైన సమాచారం అందిస్తూ, వారి సందేహాలను నివృత్తి చేసి ప్రక్రియను సజావుగా పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. శని,ఆదివారాల్లో నిర్వహించినాఎస్ఐఆర్ ప్రత్యేక అవగాహన

కార్యక్రమాలు నిర్వహించనైనదని, మళ్ళీ ఈ నెల 12,13 తేదీలలో కుండా ఎస్ఐఆర్ పై ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వారు పేర్కొన్నారు. ఈ అవగాహాన్ని ఏదేని సందేహాలు ఉన్న ఓటర్లు ఉపయోగించు కోవాలని వారు అన్నారు. ఈ ప్రత్యేక అవగాహన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వెంట నర్సంపేట ఆర్డీవో ఉమారాణి, నర్సంపేట తహసిల్దార్ రవిచంద్ర రెడ్డి తదితరులు ఉన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయులకు ఘన సన్మానం

నర్సంపేట, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త:

ఉపాధ్యాయుల దినోత్సవం సందర్భంగా ఉత్తమ ఉపాధ్యాయులను ఎంపిక చేసి నర్సంపేట మండల పరిషత్ కార్యాలయంలో ఆదివారం వారిని ఘనంగా సన్మానం చేశారు. మండలంలోని జిల్లా పరిషత్తు ప్రాథమిక పాఠశాల లో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులను మండల స్థాయి లో 12 మందిని ఎంపిక చేసి మండల విద్యాధికారి జె భిక్షపతి ఆధ్వర్యంలో మెమెంటో,శాలువా ధ్రువీకరణ పత్రాలతో సన్మానించారు. మండల స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన ఉపాధ్యాయుల వివరాలు పి. అర్పిత ఎస్ఏ గణితం జడ్.పి.హెచ్.ఎస్ గురి జాల, యస్. వాణి ఎస్ఏ గణితం జడ్పిహెచ్ఎస్ బాలికల పాఠశాల నర్సంపేట, జి బుచ్చి రాములు, ఎస్ఏ భౌతిక శాస్త్రం, బాలుర జడ్పీ జిల్లా పరిషత్ పాఠశాల నర్సంపేట, యన్. సదానందం ఎస్ ఏ,సాంఘిక శాస్త్రం, యుపిఎస్, ముతోజిపేట, ఎమ్. అర్చన,ఎస్ ఏ,భౌతిక శాస్త్రం, జడ్.పి.హెచ్.ఎస్ మాదన్నపేట, ఏ. రమేష్, ఎల్ ఎఫ్ ఎల్ హెచ్ ఎం.ఎంపీపీ ఎస్ బాంజీపేట, ఐ. కల్పనా ఎస్జీటీ ఎంపీపీ ఎస్ గురి జాల, బి.శోభన్ కుమార్ ఎస్జీటీ ఎంపీపీ ఎస్ హనుమాన్ దేవల్, నర్సంపేట, ఎన్. అనిరుద్ యాదవ్, ఎస్జిటి.

యూపీఎస్ వల్లబ్ నగర్, కె. రత్నమాల ఎస్ జి టి యుపిఎస్ ఏనుగల్ తండా, ధారావత్ భిక్షం ఎస్జీటీ ఎంపీపీ ఎస్ మాదన్నపేట, మహ్మ ద్ ఇసాక్, ఎస్ ఓ, యు ఆర్ ఎస్ మహేశ్వరం లను ఘనంగా సన్మానించారు. ఈ సన్మాన కార్యక్రమంలో మండల విద్యాధికారి భిక్షపతి, మాదన్నపేట కాంప్లెక్స్ హెచ్ఎం రామచంద్రం, బాలికల జడ్పీ పాఠశాల నర్సంపేట హెచ్ఎం కాంతారావు, పిఆర్టియు మండల అధ్యక్షులు ఎస్, మల్లయ్య, ప్రధాన కార్యదర్శి సాంబయ్య, డి టి ఎఫ్ అధ్యక్షులు ఎస్కే సర్దార్, ప్రధాన కార్యదర్శి కొర్ర రమేష్, టీఎస్ యుటిఎఫ్ బాధ్యులు కే రమేష్, పి కుమారస్వామి, టీ యుటిఎఫ్ బాధ్యులు వెంకటేశ్వరరావు, ఇంద్రారెడ్డి, వివిధ పాఠశాలల హెచ్ఎంలు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆటో డ్రైవర్లకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి

- బిఆర్‌టియు జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు

నర్సంపేట, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త:

ఆటో డ్రైవర్లకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని బిఆర్‌టియు జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు అన్నారు. ఆదివారం పట్టణంలోని నవతెలంగాణ ఆటో యూనియన్ (బిఆర్‌టియు) అనబంధ ఆధ్వర్యంలో పట్టణంలోని మల్లంపల్లి రోడ్డులో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఆటో డ్రైవర్లకు అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చినప్పటికీ, ప్రభుత్వం ఏర్పడి దాదాపు 1000 రోజులు గడిచినా ఒక్క హామీ కూడా అమలు కాలేదని విమర్శించారు. ఎన్నికల మేనిఫెస్టోలో ఆటో డ్రైవర్ల సంక్షేమం కోసం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని, ప్రతి ఆటో డ్రైవర్‌కు సంవత్సరానికి రూ.12 వేల జీవనభృతి అందజేస్తామని, సామాజిక భద్రత కల్పిస్తామని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. అయితే నేటి వరకు ఆ హామీలు అమలుకు నోచుకోకపోవడం బాధాకరమన్నారు. రాష్ట్రంలో వేలాది మంది యువకులు ఉన్నత విద్య చదివినా సరైన ఉపాధి అవకాశాలు లేక ఫైనాన్స్‌లపై రుణాలు తీసుకుని ఆటోలు కొనుగోలు చేసి జీవనోపాధి పొందుతున్నారని తెలిపారు. పెరిగిన డీజిల్, పెట్రోల్, గ్యాస్ ధరలు, విడిభాగాల ధరలు, ఫైనాన్స్ వాయిదాలు, ఇన్సూరెన్స్ చార్జీలు, ఫిటినెస్ ఫీజులు వంటి భారాలతో ఆటో డ్రైవర్లు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు

ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న మహాలక్ష్మిపథకం కింద మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించడం వల్ల ఆటో డ్రైవర్ల ఆదాయం గణనీయంగా తగ్గిపోయిందన్నారు. రోజుకు వచ్చే ఆదాయం సగానికి పడిపోవడంతో అనేక కుటుంబాలు అప్పుల ఊబిలో కూరుకుపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఆటో డ్రైవర్ల సమస్యలను నిర్లక్ష్యం చేయడం తగదని, వారి కుటుంబాల జీవన భద్రత కోసం తక్షణ చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో హమాలి యూనియన్ రాష్ట్ర కార్యదర్శి కొల్లూరు లక్ష్మినారాయణ, నవ తెలంగాణ ఆటో యూనియన్ జిల్లా కార్యదర్శి ఆంజే పెల్లి రాజు, భగత్ సింగ్ ఆటో యూనియన్ బస్టాండ్ అడ్డ అధ్యక్షుడు గి సాయి ,ఉపాధ్యక్షులు గోనెల ప్రేమ్, మెడికల్ కళాశాల అడ్డ అధ్యక్షుడు తోకల కరుణాకర్ ఉపాధ్యక్షులు దిబీ సాగర్, కార్యదర్శి, రీ దేవేందర్, మల్లంపల్లి అడ్డ అధ్యక్షుడు బాబు, జిల్లా కోశాధికారి పెండెం వెంకటేశ్వర్లు, ఆటో డ్రైవర్లు, కార్మిక సంఘాల ప్రతినిధులు, పాల్గొన్నారు.

కార్యకర్తల కుటుంబాలకు అండగా ఉంటా

- మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి

సంగెం, సెప్టెంబరు 6, ప్రభాతవార్త :

బీఆర్ఎస్ కార్యకర్తల కుటుంబాలకు అన్ని వేళలా అండగా ఉంటానని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి స్పష్టం చేశారు. సంగెం మండలంలోని సపావత్ తండా (బిక్కోజనాయక్ తండా), జాటోతు తండా (నర్సానగర్), తిమ్మాపూర్, తీగరాజుపల్లి గ్రామాల్లో ఇటీవల వివిధ కారణాలతో మృతిచెందిన బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తల కుటుంబాలను ఆయన ఆదివారం పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. సపావత్ తండాలో సంగెం సొసైటీ మాజీ చైర్మన్ సపావత్ కిషన్ తండ్రి ధనసింగ్ (నెహ్రూ), జాటోతు తండాలో జాటోతు నరసింహ కుటుంబాలను పరామర్శించి ధైర్యం చెప్పారు. తిమ్మాపూర్ గ్రామంలో మృతిచెందిన కొల్కనూరి మల్లయ్య, తీగరాజుపల్లిలో మృతిచెందిన రంగరాజు సరళ పార్థివదేహాలకు నివాళులర్పించారు. అలాగే తిమ్మాపూర్‌కు చెందిన మెడిద వెంకయ్య, తీగరాజుపల్లికి చెందిన మేకల అయిలయ్య కుటుంబ సభ్యులను పరామర్శించారు.

- బాధిత కుటుంబాలకు భరోసా:

తిమ్మాపూర్ గ్రామంలో ఇటీవల రైలు ప్రమాదంలో గాయపడిన వేల్పుల మనీష్‌ను పరామర్శించి, ఆయన త్వరగా కోలుకోవాలని ఆకాంక్షి ంచారు. అనంతరం అగ్నిప్రమాదంలో ఇల్లు కాలిపోయిన తాటికొండ విష్ణు కుటుంబాన్ని పరామర్శించి, అన్ని వేళలా అండగా ఉంటానని భరోసానిచ్చారు. బాధితునికి తక్షణ సహాయంతో పాటు ప్రభుత్వం నుంచి ఇల్లు మంజూరయ్యేలా చూడాలని సంబంధిత రెవెన్యూ అధికారులతో ఫోన్లో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పి.సారంగపాణి,మాజీ జెడ్పిటిసి సుదర్శన్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ

జిల్లా నాయకులు నిమ్మగడ్డ వెంకటేశ్వరరావు, తీగరాజు పల్లి గ్రామ అధ్యక్షుడు బత్తుల శ్రీనివాస్ యాదవ్, నాయకులు రంగరాజు శ్యాంసుందర్, మాజీ వైస్ ఎంపీపీ బుక్క మల్లయ్య,బీఆర్ఎస్ పార్టీ స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నర్సంపేట వార్త

మృతురాలి కుటుంబానికి పరామర్శ

చెన్నారావుపేట, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త:

మండలంలోని జోజిపేట, నారాయణతండా గ్రామంలో మృతురాలి కుటుంబాన్ని బిఆర్ఎస్ నాయకులు పరామర్శించారు. గ్రామ మాజీ సర్పంచ్ కొండవీటి విజయ బాలజోజి తల్లి కొండవీటి మరియమ్మ ఆదివారం మృతిచెందింది. ఈ మేరకు విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు బాల్నె వెంకన్న గ్రామానికి చేరుకొని మృతి పట్ల విచారం వ్యక్తం చేసి మృతదేహంపై పూలమాల వేసి నివాళ్లర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. వీరి వెంట మాజీ జడ్పిటిసి జున్నుతుల రాంరెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్లు అనుముల కుమారస్వామి, కొండవీటి ప్రదీప్‌కుమార్, మాజీ సర్పంచ్ కుండె మల్లయ్య, నాయకులు ముళుక సాంబయ్య, మీడియా ఇంచార్జి బోడ మురళీనాయక్, కట్టయ్య తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ నూతన గృహాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

నర్సంపేట, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త

మండలంలోని 20వ డివిజన్‌కు చెందిన కొండోజు గీతా-చరణ్ దంపతుల నూతన ఇందిరమ్మ గృహ ప్రవేశ కార్యక్రమంలో నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజలకు సొంతింటి కలను సాకారం చేయాలనే లక్ష్యంతో ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అమలు చేస్తోందని, అర్హులైన ప్రతి కుటుంబానికి గౌరవప్రదమైన నివాసం కల్పించడమే ప్రభుత్వ సంకల్పమని అన్నారు. ప్రజల సంక్షేమం, గ్రామాలు మరియు పట్టణాల అభివృద్ధే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు, పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజాప్రతినిధులు, కుటుంబ సభ్యులు పలువురు స్థానికులు పాల్గొన్నారు.

జిల్లా యువత అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి...

- జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్

- పోలీస్ ఉద్యోగ అభ్యర్థులకు ఉచిత శిక్షణకు ఎంపిక పరీక్షలు...

ప్రభాతవార్త ప్రతినిధి, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో :

రాబోయే పోలీస్ ఉద్యోగ నోటిఫికేషన్‌ను పురస్కరించుకుని జయశంకర్ భూపాలపల్లి జిల్లా నిరుద్యోగ యువత కోసం ఏర్పాటు చేస్తున్న ఉచిత 70 రోజుల శిక్షణ శిబిరానికి ఆదివారం అభ్యర్థుల ఎంపిక పరీక్షలు నిర్వహించారు. జిల్లా వ్యాప్తంగా దరఖాస్తు చేసుకున్న సుమారు 350

మంది అభ్యర్థులకు జిల్లా పోలీస్ కార్యాలయంలో శారీరక దార్ఢ్య పరీక్షలు, అనంతరం సింగరేణి హైస్కూల్‌లో రాత పరీక్షలు పూర్తి చేశారు. సింగరేణి హైస్కూల్‌లోని రాత పరీక్ష కేంద్రాన్ని జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ పరిశీలించి అభ్యర్థులతో మాట్లాడారు. అభ్యర్థులు ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాసి, పోలీస్ శాఖ కల్పిస్తున్న ఈ అవకాశాన్ని ఉపయోగించుకుని బంగారు భవిష్యత్తుకు పునాదులు వేసుకోవాలని, తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పీ నరేష్ కుమార్ మాట్లాడుతూ...ఈ ఎంపిక పరీక్షల్లో అర్హత సాధించిన అభ్యర్థులకు 70 రోజుల పాటు ఉచితంగా డేస్ స్కాలర్ క్లాసులతో పాటు గ్రౌండ్ కోచింగ్ అందిస్తామని తెలిపారు. అభ్యర్థులు శారీరకంగా, మానసికంగా సిద్ధమై ఉద్యోగం సాధించడమే లక్ష్యంగా శ్రమించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ నరేష్ కుమార్, భూపాలపల్లి డీఎస్పీ సంపత్ రావు, భూపాలపల్లి, కాటారం సీఐలు శ్రీనివాస్, నాగార్జున రావు, ఆర్ఐలు రత్నం, సంతోష్ కుమార్, కాశీరాం, ఆర్ఎస్ఐలు, కొయ్యూరు ఎస్సై మహేందర్ కుమార్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి భూమి పూజ...

- విలాసాగర్‌లో మంచినీళ్ల మధుకర్ కుటుంబానికి శుభాకాంక్షలు తెలిపిన నాయకులు...

కాటారం, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త:

పేద, మధ్యతరగతి కుటుంబాల సొంతింటి కలను సాకారం చేసేందుకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకం ఎంతో బృహత్తరమైనదని కాంగ్రెస్ పార్టీ నాయకులు కొనియాడారు. విలాసాగర్ గ్రామంలో మంచినీళ్ల మధుకర్ నిర్మించుకోనున్న ఇందిరమ్మ ఇంటికి ఆదివారం ఘనంగా భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కందికొండ రాజయ్య పాల్గొని భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. ఇందిరమ్మ పథకం ద్వారా నిరుపేదలకు సొంత

ఇల్లు కట్టుకునే ఆసరా లభిస్తుందని తెలిపారు. ఇల్లు నిర్మించుకుంటున్న మంచినీళ్ల మధుకర్ దంపతులకు, వారి కుటుంబ సభ్యులకు ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో విలాసాగర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పూసల శశికాంత్, యూత్ అధ్యక్షుడు రాజనాల నాగరాజు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు చిగురు శ్రీనివాస్, మురుకుట్ల స్వామితో పాటు పలువురు గ్రామస్థులు పాల్గొన్నారు.

జిల్లా స్థాయి యోగా పోటీల్లో కాళేశ్వరం బాలికకు స్వర్ణ పతకం..

- యోగాసనాల్లో అదరగొట్టిన కోల శాన్వి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక..

మహదేవపూర్, సెప్టెంబర్, 6 ప్రభాతవార్త:

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలంలోని ఆదర్శ స్కూల్‌లో ఆదివారం నిర్వహించిన జిల్లా స్థాయి యోగాసన క్రీడా పోటీల్లో కాళేశ్వరం గ్రామానికి చెందిన కోల శాన్వి సత్తా చాటింది. అండర్ 8 10 సంవత్సరాల విభాగంలో అద్భుతమైన యోగాసనాలు ప్రదర్శించి గోల్డ్ మెడల్ సాధించింది. తెలంగాణ యోగా అసోసియేషన్, జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ, జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ పోటీల్లో కోల శాన్వి, పాల్గొని తన ప్రతిభతో స్వర్ణ పతకాన్ని కైవసం చేసుకుంది. చిన్న వయసులోనే జిల్లా స్థాయి పోటీల్లో పాల్గొని స్వర్ణ పతకం

సాధించడంపై తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు, గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు. కాళేశ్వరం గ్రామానికి చెందిన బాలిక జిల్లా స్థాయిలో ప్రతిభ చాటడం గ్రామానికి గర్వకారణమని అన్నారు. ఈ సందర్భంగా యోగ కోచ్ వావిల్ల కిష్టయ్య, కోల శాన్విని అభినందించారు. భవిష్యత్‌లో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. జిల్లా స్థాయి పోటీల్లో స్వర్ణ పతకం సాధించిన కోల శాన్వి ఈ నెల 11న కరీంనగర్‌లో నిర్వహించనున్న రాష్ట్ర స్థాయి యోగా పోటీలకు ఎంపికైనట్లు వారు తెలిపారు . రాష్ట్ర స్థాయిలోనూ ఉత్తమ ప్రతిభ కనబరిచి మరిన్ని పతకాలు సాధించాలని తల్లిదండ్రులు, గ్రామస్థులు ఆకాంక్షించారు.

సూరారంలో వివో భవన నిర్మాణానికి భూమిపూజ..

- మహిళా సంఘాల బలోపేతానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి: సర్పంచ్ మేకల శంకరమ్మ..

మహదేవపూర్, సెప్టెంబర్, 6 ప్రభాతవార్త :

సూరారం గ్రామంలో మహిళా సంఘాల కార్యకలాపాలకు మరింత ఊతమిచ్చేలా వివో భవన నిర్మాణానికి ఆదివారం భూమిపూజ కార్యక్రమం నిర్వహించారు. సర్పంచ్ మేకల శంకరమ్మ కొబ్బరికాయ కొట్టి భూమిపూజ నిర్మాణ పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మేకల శంకరమ్మ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం, ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆధ్వర్యంలో మహిళా సంఘాల అభివృద్ధికి అనేక కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. అందులో భాగంగా సూరారం గ్రామంలో రూ.10 లక్షల వ్యయంతో వివో భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయించినట్లు తెలిపారు. మహిళల సంక్షేమం కోసం ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రూ.500కే గ్యాస్

సిలిండర్, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ వంటి సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని తెలిపారు. అలాగే బీసీ మహిళలకు ఉచిత కుట్టు మిషన్లు అందించే కార్యక్రమాలు కూడా చేపడుతున్నట్లు పేర్కొన్నారు. గ్రామంలో మహిళా సంఘాలకు అవసరమైన మౌలిక వసతులు కల్పిస్తూ వారి ఆర్థిక, సామాజిక అభివృద్ధికి ప్రభుత్వం అండగా నిలుస్తోందని సర్పంచ్ అన్నారు.ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఏఈ, జిల్లా కాంగ్రెస్ సెక్రటరీ మడక ప్రతాపరెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు ఓడేటి లచ్చిరెడ్డి, సీఏ నిర్మల, వందోట గంగక్క, పులి రాజేశ్వరి, సుజన్ తదితరులు పాల్గొన్నారు.

జయశంకర్ వార్త
భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

గణేశ్ మండపాలకు పోలీసు అనుమతి తప్పనిసరి...

మొగుళ్లపల్లి సెప్టెంబర్ 6, ప్రభాతవార్త:

రాబోయే వినాయక చవితి ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో, సురక్షితంగా నిర్వహించేందుకు పోలీసు ముందస్తు అనుమతి తప్పనిసరి అని మొగుళ్లపల్లి ఎస్‌హెచ్‌ఓ ఎం. సురేష్ తెలిపారు. మండపాల అనుమతుల ప్రక్రియను పారదర్శకంగా చేపట్టేందుకు ఈసారి ఆన్‌లైన్ విధానాన్ని అమలు చేస్తున్నట్లు వెల్లడించారు. ఉత్సవ కమిటీ నిర్వాహకులుపోలీస్ పోర్టల్. టిఎస్ పోలీస్. జి ఓ వి.ఇన్ ద్వారా మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.విగ్రహాల ఎత్తు గరిష్టంగా 16 అడుగులు, డీజేలకు అనుమతి లేదని మైకులు సాయంత్రం 6 నుండి రాత్రి 10 గంటల వరకే అనుమతిస్తామని తెలిపారు. స్థల యజమాని ఎన్ఓసి, విద్యుత్ శాఖ అనుమతి పత్రం, వాలంటీర్ల వివరాలు, నిమజ్జన రూట్ మ్యాప్, మండపాల వద్ద సీసీటీవీ కెమెరాలు, అగ్నిమాపక జాగ్రత్తలు తప్పనిసరి ఉండాలని తెలిపారు.అనుమతి లేకుండా మండపాలు ఏర్పాటు చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, వివరాలకు 8712658126 నంబరును సంప్రదించవచ్చని అన్నారు.

ఆకినపల్లిలో రీ సర్వే పనులను పరిశీలించిన ఆర్‌డీఓ...

మొగుళ్లపల్లి సెప్టెంబర్ 6, ప్రభాతవార్త: మండలంలోని ఆకినపల్లి

గ్రామంలో కొనసాగుతున్న భూ రీ సర్వే పనులను ఆర్‌డీఓ పి. హరికృష్ణ పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులకు రీ సర్వే ప్రాముఖ్యతను వివరిస్తూ,సర్వేలో ఏవైనా తేడాలు వస్తే రైతులు గ్రామసభలో తమ అభ్యంతరాలను తెలియజేయాలని, వాటిని పరిశీలించి వెంటనే పరిష్కరిస్తామని ఆర్‌డీఓ స్పష్టం చేశారు. రీ సర్వే ప్రక్రియ వేగవంతంగా పూర్తి కావడానికి అధికారులకు పూర్తి సహకారాలు అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో తహశీల్దార్ సునీత, మండల సర్వేయర్, జీపీఓ, లైసెన్స్డ్ సర్వేయర్లు మరియు ఆకినపల్లి గ్రామ రైతులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి అండగా సర్పంచ్ సరిత..

మహదేవపూర్, సెప్టెంబర్, 6 ప్రభాతవార్త: మహదేవపూర్ మండలం మద్దులపల్లి ఇటీవల అనారోగ్యంతో మరణించిన చికినారపు వెంకయ్య, కుటుంబాన్ని మద్దులపల్లి సర్పంచ్ ఎల్పుల సరిత, పరామర్శించారు. చిత్ర పటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీనుబాబు ఆదేశాల మేరకు. కుటుంబానికి అవసరమైన నిత్యావసర సరుకులను అందజేశారు , కష్టకాలంలో వారికి అండగా ఉంటామని సర్పంచ్ భరోసా కల్పించారు. గ్రామ ప్రజల సమస్యల పరిష్కారంతో పాటు ఆపదలో ఉన్న కుటుంబాలకు తోడుగా నిలవడమే తమ బాధ్యత అని ఆమె అన్నారు . ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ లచ్చిరెడ్డి, నాయకులు సురేందర్, బానయ్య, సమ్మయ్య, బాపు, రవి తదితరులు పాల్గొన్నారు.

ఆయిల్‌ఫామ్ తోటల సాగుతోనే రైతే రాజు

-విజయవంతంగా ముగిసిన ఆయిల్‌ఫామ్ రైతుల సదస్సు

మహబూబాబాద్ టౌన్, సెప్టెంబర్6,ప్రభాతవార్త:

మహబూబాబాద్ మున్సిపాలిటి పరిధిలోని ఆర్తిగార్డెన్‌లో జిల్లా ఆయిల్‌ఫామ్ ఫార్మర్ అసోసియేషన్ సదస్సు జిల్లా అధ్యక్షుడు వల్లూరి కృష్ణారెడ్డి అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వల్లూరి కృష్ణారెడ్డి మాట్లాడుతూ ఆయిల్‌ఫామ్ రైతులు తక్కువ పెట్టుబడితో అధిక లాభాలు పొందవచ్చన్నారు. ఆయిల్‌ఫామ్ పంట సాగుతో రైతు రాజు కావోచ్చని ధీమా వ్యక్తం చేశారు. ఆయిల్‌ఫామ్ తోటలలో అంతర పంటలు సాగు చేసుకొని అధిక లాభాలు సాదించవచ్చన్నారు. ఆయిల్‌ఫామ్ తోటకు క్రిమికిటకాల నుండి తట్టుకునేలా ఉంటుందన్నారు.రైతులు ఒకసారి ఆయిల్‌ఫామ్ తోటలు సాగు చేస్తే 30సంవత్సరాల వరకు పంట దిగుబడి వస్తూనే ఉంటుందని రైతులు అధిక సంఖ్యలో ఆయిల్‌ఫామ్ తోటలు సాగుచేసి లబ్ధి పొందాలని సూచించారు. వరంగల్ ఆర్ఎఆర్ఎస్ డాక్టర్ ఆర్.ఉమారెడ్డి రైతు సంఘాలు, రైతు సోసైటిల గురించి వివరించారు.సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ రామచంద్రు ఆయిల్‌ఫామ్‌సాగుపై పలు సాంకేతిక సలహాలు, సూచనలు చేశారు. కెవికె మల్యాల శాస్త్రవేత్త డా.దిలీప్‌కుమార్, ప్రశాంత్, భవాని ప్రసాద్‌లు రైతులకు డ్రిప్ పరికరాల గురించి వివరించారు. ఈ సందర్భంగా ఆయిల్‌పామ్ తోటలలో 11కెవి విద్యుత్,ఎల్.టి మార్పు, కెబుల్ మార్చుటకు రైతులు ధరకాస్తు చేసుకున్న వెంటనే ప్రభుత్వ ఖర్చులతో చేయాలన్నారు. జిల్లా కేంద్రంలో ఆయిల్‌ఫామ్ గెలల సేకరణ కోసం స్థలం కేటాయించాలన్నారు.ఒక సంవత్సరం లోపు ఆయిల్‌ఫెడ్ ఆధ్వర్యంలో ఫ్యాక్టరీ ఏర్పాటు చేయాలన్నారు. ఆయిల్‌ఫామ్ రైతులకు 50శాతం సబ్సిడితో పరికరాలు ఇవ్వాలన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లా ఆర్ఎఆర్ఎస్ పరిశోధన కేంద్రంలో ఆయిల్‌ఫామ్ పరిశోధన కేంద్రం ఏర్పాటు చేయాలన్నారు. ఈ సదస్సులో అధికారులు,శాస్త్రవేత్తలతో పాటు రైతులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

ఉరివేసుకొని వ్యక్తి ఆత్మహత్య

మహబూబాబాద్ రూరల్, సెప్టెంబర్6,ప్రభాతవార్త:

మహబూబాబాద్ మండలంలోని అయ్యోద గ్రామానికి చెందిన సామకురి వెంకన్న(50) ఆత్మహత్య చేసుకొని మరణించినట్లు పోలీసులు తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మృతుని కుమారుడు సామకురి పవన్ పిర్యాదు మేరకు తన తండ్రి వెంకన్న గత మూడు సంవత్సరాల నుండి తమకునక్క ఏకరం భూమితో పాటు మరో నాలుగు ఎకరాలు కౌలుకు తీసుకొని సాగు చేయగా పంట సరిగా పండక అప్పులు పెరిగిపోవడంతో మనస్థాపం చెంది ఇంటి ఆవరణలో ఉన్న షెడ్డులో ప్లాస్టిక్ తాడుతో ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డట్లు పిర్యాదులో పెర్కొన్నాడు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

ఏఐకెఎంఎస్ సదస్సును విజయవంతం చేయాలి

మహబూబాబాద్ టౌన్, సెప్టెంబర్6,ప్రభాతవార్త:

ఈ నెల 8,9తేదీలలో మంచిర్యాలలో జరిగే అఖిల భారత రైతుకూలీ సంఘం 9వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుజ్జు దేవెందర్ పిలుపునిచ్చారు. మహబూబాబాద్ పట్టణంలోని బట్టు అంజయ్య స్మారక భవనంలో సంబందిత గోడ పత్రికలు ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతాంగం పండించిన పంటల గిట్టుబాటు ధరలు స్వామినాథన్ కమిషన్ సిఫారసులను అమలు చేయాలని కార్పొరేట్ వ్యవసాయ విధానాన్ని వ్యతిరేకంగా ఆదివాసీల చట్టబద్ధ,సాంప్రదాయ హక్కులను పాలకవర్గాలు కాలరాస్తున్నాయన్నారు. ముఖ్యంగా 1/70 చట్టాన్ని సవరించి ఆదివాసీల, గిరిజనుల భూములను,ఎస్సీ,బీసీ పేద రైతుల భూములను కార్పొరేట్ కంపెనీలకు కట్టబెట్టలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో అఖిలభారత రైతుకూలీ సంఘం జిల్లా నాయకులు ఎస్కే బాబు,మండల నాయకులు తెలబోయిన కృష్ణ,అల్లి ఏకాంబరం, మల్లయ్య,కళ్యాణ్,భరత్,రాము తదితరులు పాల్గొన్నారు.

సీనియర్ జర్నలిస్ట్ గోవర్ధన్‌కు మాతృవియోగం

మరిపెడ, సెప్టెంబర్6,ప్రభాతవార్త:

మరిపెడ మండల సీనియర్ జర్నలిస్ట్ పోతుల గోవర్ధన్‌కు మాతృవియోగం కలిగింది. ఆయన తల్లి పోతుల కాంతమ్మ (84) అనారోగ్య కారణాలతో ఆదివారం మరిపెడలో మృతి చెందారు.కాంతమ్మ మృతి విషయం తెలుసుకున్న టీయూడబ్ల్యూజే (ఐజేయూ) రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గంధసిరి రవి, మహబూబాబాద్ జిల్లా యూనియన్ అధ్యక్షుడు చిత్తనూరి శ్రీనివాస్ గౌడ్‌లు గోవర్ధన్‌ను పరామర్శించారు.అనంతరం కాంతమ్మ పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంతమ్మ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని, ఈ విషాద సమయంలో కుటుంబ సభ్యులకు ఆ దేవుడు మనోధైర్యం ప్రసాదించాలని ఆకాంక్షి ంచారు. మరిపెడ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు మూడు శ్రీకుమార్, ఉపాధ్యక్షుడు బానోత్ ప్రవీణ్ నాయక్, సీనియర్ జర్నలిస్టులు రేఖ అశోక్,కారంపురి వెంకటేశ్వర్లు,బోడ శ్రీనివాస్,మూడు విజయకుమార్, ఉప్పల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

రంగాపురం ముత్యాలమ్మ తల్లిని దర్శించుకున్న బయ్యారం సర్పంచ్ దంపతులు

బయ్యారం,ప్రభాతవార్త,సెప్టెంబర్ 6.

బయ్యారం మండల కేంద్రంలోని రంగాపురం ముత్యాలమ్మ బోనాల పండుగ వేడుకలను ఆదివారం భక్తులు ఎంతో భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.మహిళా భక్తులు బోనాలతో దేవతను దర్శించుకొని తమ మొక్కులు చెల్లించుకున్నారు. గ్రామ దేవత అయిన ముత్యాలమ్మ తల్లికి పలువురు నాయకులు, ప్రజాప్రతినిధులు ముత్యాలమ్మ దేవతను దర్శించుకున్నారు.ఈ కార్యక్రమంలో బయ్యారం సర్పంచ్ గూగుల్ శాంతి కిషన్ నాయక్ దంపతులు వారి కుటుంబ సభ్యులు ముత్యాలమ్మ తల్లికి చీర సారతో తమ మొక్కులను చెల్లించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఏనుగుల ఉమ,నాయిని శ్రీనివాస్ రెడ్డి ,పెద్దినేని వెంకటేశ్వరరావు,భవాని,సరోజిని, సరిత,తదితరులు పాల్గొన్నారు.

ముత్యాలమ్మ తల్లికి ఘనంగా బోనమెత్తిన బైండ్ల కులస్తులు

గార్ల, సెప్టెంబర్6,ప్రభాతవార్త:

మండల కేంద్రంలో బైండ్ల కులస్తులు ముత్యాలమ్మ తల్లికి భక్తి శ్రద్ధలతో ఘనంగా బోనమెత్తారు .శ్రావణమాసాన్ని పురస్కరించుకుని ప్రతి యేటా ఆనవాయితీగా మండల కేంద్రంలోని ఇంధిరానగర్ కాలనీకి చెందిన బైండ్ల కులస్తులు ఆచారపరంగా తల్లికి బెల్లం పాలు బియ్యంతో పాయసం,పసుపు అన్నంలతో కుండలో వండి, పసుపు కుంకుమలు అద్ది వేపమండలు కట్టి బోనం తయారు చేసి ఇంటి ఆడపడుచులు, మహిళల నెత్తిన బూని అమ్మవారి డీజే పాటలు, పూనకాలతో బయలు దేరి ముత్యాలమ్మ తల్లిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ బానోత్ పార్వతీ హతిరాంనాయక్ పాల్గొన్నారు. బైండ్ల కులస్థులు తల్లికి భక్తి శ్రద్ధలతో నిష్ఠగా ప్రత్యేక పూజలు నిర్వహించి బోనాలను సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.గ్రామ ప్రజలు సుఖసంతోషాలతో,ఆయురారోగ్యాలతో ఉండాలని,వర్షాలు కురిసి పాడిపంటలు సమృద్ధిగా పండాలని కోరుకున్నారు.కార్యక్రమంలో గార్ల మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ బానోత్ పార్వతి హతిరాం నాయక్,మాజీ సర్పంచ్ గంగావత్ లక్ష్మ ణ్ నాయక్,బైండ్ల కులస్తులు,మహిళలు,యువత,కాలనీ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

వ్యాయామ ఉపాధ్యాయుడికి సన్మానం

బయ్యారం,ప్రభాతవార్త,సెప్టెంబర్6:

క్రీడారంగంలో విద్యార్థులను ప్రతిభావంతులుగా తీర్చిదిద్దుతున్న బయ్యారం మండలానికి చెందిన వ్యాయామ ఉపాధ్యాయుడు బుర్ర యాకయ్య జిల్లా స్థాయి ప్రైవేట్ పాఠశాలల ఉత్తమ వ్యాయామ ఉపాధ్యాయుడిగా వరుసగా మూడోసారి ఎంపికయ్యారు.ఈ సందర్భంగా జరిగిన అభినందన కార్యక్రమంలో మహబూబాబాద్ డీఎస్పీ తిరుపతిరావు యాకయ్యకు మెమెంటోతో పాటు ప్రశంసా పత్రం అందజేసి ఘనంగా సత్కరించారు. శ్రీ చైతన్య స్కూల్ ప్రిన్సిపాల్ మదార్ యాకయ్యను అభినందించారు.విద్యార్థుల్లో క్రీడా ప్రతిభను పెంపొందిస్తూ,శారీరక ఆరోగ్యంపై అవగాహన కల్పిస్తున్న యాకయ్య సేవలను పలువురు ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో ఖమ్మం జోనల్ ఇన్‌చార్జ్ నాగరాజు, మార్గదర్శి కళాశాల ప్రిన్సిపాల్ అరుణ్ కుమార్,యాకయ్య తల్లిదండ్రులు రాజయ్య,సుజాత,ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

జన్మదిన వేడుకలకు హాజరైన ప్రముఖులు

బయ్యారం,ప్రభాతవార్త,సెప్టెంబర్6:

బయ్యారం మండల సీనియర్ రిపోర్టర్ కేస మునీందర్ మనువడు గగన్ దీప్ మొదటి పుట్టినరోజు వేడుక కురవి మండలం కేంద్రం ఓం కన్వెన్షన్ సెంటర్ లో ఆదివారం ఆర్భాటంగా నిర్వహించారు.ఈ జన్మదిన వేడుకలకు మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మూల మధుకర్ రెడ్డి,బయ్యారం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు సంకపల్లి సుమన్ రెడ్డి, బీజేపీ పార్టీ జిల్లా సెల్ కన్వీనర్ తుమ్మల శ్రీనివాస్ రావు,సీనియర్ జర్నలిస్ట్ నాయిని ఇంద్రా రెడ్డి, ఏనుగుల రాకేష్‌తో పాటు ఇతర పార్టీల నాయకులు, బంధువులు,మిత్రులు పాల్గొన్నారు.కేస మునీందర్ సతీమణి స్వప్న,కూతురు శృతి అల్లుడు దిలీప్ అతిథులను,ఇతర కుటుంబ సభ్యులు వేదికపైకి ఆహ్వానించగా వేడుకకు హాజరైన పెద్దలు గగన్ దీప్‌కు ఆశీస్సులు అందజేశారు.

బడుగు బలహీన వర్గాల సంక్షేమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

- ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని అమలు పరచడమే మా ప్రభుత్వ లక్ష్యం

- 10 సంవత్సరాల చేయలేని అభివృద్ధి పనులను వెయ్యి రోజుల్లో మండలాన్ని అభివృద్ధి చేసి చూపించా

- డోర్నకల్ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రనాయక్

నర్సింహులపేట సెప్టెంబర్ 6 ప్రభాతవార్త:

బడుగు బహీన వర్గాల సంక్షేమ కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని గత పది సంవత్సరాలు చేయలేని అభివృద్ధి పనులు వెయ్యి రోజుల్లోనే మండలాన్ని ఆదర్శ మండలంగా తీర్చిదిద్దడం జరిగిందని డోర్నకల్ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రనాయక్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ వెయ్యి రోజుల పాలన సందర్భంగా ఏర్పాటుచేసిన

సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం గత ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు ఇప్పటివరకు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం రైతులకు రెండు లక్షల రుణమాఫీ నిరుద్యోగులకు ఉద్యోగాలు ఉపాధి అవకాశాలు రైతులు పండించిన సన్నరకం దాన్యానికి మద్దతు ధర 500 రూపాయల బోనస్ 200 రూపాయల ఉచిత కరెంట్ 500 రూపాయల సబ్సిడీ గ్యాస్ మహిళలకు రుణాలు ఈ విధంగా ప్రభుత్వ ఇచ్చిన ప్రతి ఒక్కరికి ఇచ్చిన ప్రతిదాన్ని అమలుపరిచే విధంగా ప్రభుత్వం కృషి చేస్తుందని ప్రతిపక్ష పార్టీ కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి పనులు చూసి ఓర్చుకోలేక ప్రభుత్వ విధాలపై విమర్శ చేస్తున్నారని ఆయన అన్నారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బొబ్బ సోమిరెడ్డి మాజీ మండల పార్టీ అధ్యక్షుడు రమేష్ సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు బాబురావు నాయకులు దస్రు నాయక్ రాజశేఖర్ సతీష్ ్ ఏకే ఖాన్ సర్పంచులు యాకయ్య రాజేందర్ రవీందర్ లచ్చు ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రెస్ క్లబ్ నూతన అధ్యక్షులుగా సలుగు నాగన్న

నర్సింహులపేట సెప్టెంబర్ 6 ప్రభాతవార్త:

నర్సింహులపేట మండలం నూతన ప్రెస్ క్లబ్ ఎన్నిక ఆదివారం మండల కేంద్రంలోని ఎంపిక చేశారు అధ్యక్షులుగా సలుగు నాగన్న ప్రధాన కార్యదర్శిగా చెలిమల్ల గణేష్ సహాయ కార్యదర్శిగా భూక్య రమేష్ ఉపాధ్యక్షులుగా నిమ్మల నరేష్ బత్తిని సతీష్ కోశాధికారిగా ఎర్ర వెంకట్రాం నరసయ్య గౌరవ అధ్యక్షులుగా గడ్డి యాకయ్య గౌరవ సదాదారులుగా

చౌదారపు శ్రీనివాస్ దాదులు కమిటీ సభ్యులుగా మందుల యాకూబ్ బేతమల అశోక్ సాయికుమార్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు నాగన్న మాట్లాడుతూ తన ఎంపికకు కృషిచేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేస్తూ విలేకరుల సమస్యల పరిష్కార సాధన కోసం నిరంతరం కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు.

ప్రతి పేదవాడు ఇల్లు నిర్మించుకునేలా కృషి చేస్తాం

- సర్పంచ్ పులి వెంకన్న

నెల్లికుదురు సెప్టెంబర్ 06 ప్రభాతవార్త:

పట్టణ కేంద్రంలో ఉన్న ప్రతి పేదవాడు ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకునేలా చర్యలు తీసుకుంటామని స్థానిక సర్పంచ్ పులి వెంకన్న అన్నారు ఆదివారం మండల కేంద్రంలో నూతన ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమాన్ని ప్రారంభించిన సర్పంచ్ దంపతులు ఇంటి యజమానులకు నూతన వస్త్రాలు బహుకరించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడారు స్థానిక ఎమ్మెల్యే భూక్యా మురళి నాయక్ సహకారంతో నెల్లికుదురు పట్టణ కేంద్రాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని ప్రతి ఒక్కరికి పక్కా గృహం నిర్మించుకునేలా విడుతలవారీగా మంజూరు ఇప్పించేలా కృషి చేస్తానని అన్నారు దళితులు

గిరిజనులు వృద్ధులు వికలాంగులు గుడిసెవాసులు పారిశుద్ధ కార్మికులకు మొదటి ప్రాధాన్యత ఇస్తూ ఇండ్ల మంజూరి కి పాటు పడతామన్నారు ఈ కార్యక్రమంలో మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మద్ది రాజేష్, మద్ది కృష్ణమూర్తి, సలుగు వీరేష్ పులి సాంబయ్య, ఆకుల రాములు, సోమయ్య, రమేష్, రాజు, రాము తదితరులు పాల్గొన్నారు

బిఆర్ఎస్ వైపు.. యువత అడుగులు

- బీఆర్ఎస్ పార్టీలో చేరిన 150 మంది యువకులు..

- ఆహ్వానించిన మాజీ ఎమ్మెల్యే గండ్ర..

భూపాలపల్లి, సెప్టెంబర్ 06, ప్రభాతవార్త: భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 23వ వార్డుకు చెందిన సుమారు 150 మంది యువకులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. మనీష్ అధ్యక్షతన పెద్ద సంఖ్యలో యువత మాజీ ఎమ్మెల్యే గండ్ర సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరగా, వారికీ మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా జీవన్, రుచిత్, వేణు, కిరణ్, ఆకాష్, సంపత్, సోహెల్, కారుణ్య, సంతోష్, శ్రీ చరణ్, సాయి కమల్, సాయి తేజ, శేషాంత్, ఆదిత్య, సాయి కిరణ్, రాజక్, శివ, వంశీ, మనోజ్, కార్తికేయ, సన్నీ, వివేక్, రాఖీ, సందీప్, వికీ, అనిల్ యారా, సాయి శివ, అనిల్, శ్రీకాంత్, అజయ్, చరణ్, సాయి, హరీష్, రాకేష్, బన్నీ, రేవంత్, సిద్ధు, సంజయ్, నిఖిల్, అన్వేష్, భారత్, సూర్య, జయంత్, హర్ష వర్ధన్, జంగంపెల్లి సాయి, సాయి చరణ్ (బ్యారెక్స్) తదితరులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే గండ్ర మాట్లాడుతూ.. యువత

భవిష్యత్‌తో పాటు భూపాలపల్లి నియోజకవర్గ అభివృద్ధి కోసం బిఆర్ఎస్ పార్టీ నిరంతరం పోరాడుతుందని అన్నారు. ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని ప్రశ్నించే గొంతుకగా బిఆర్ఎస్ పార్టీ నిలుస్తోందని పేర్కొన్నారు. యువత పెద్ద సంఖ్యలో బిఆర్ఎస్ పార్టీలో చేరడం ప్రజల్లో, ముఖ్యంగా యువతలో బిఆర్ఎస్‌పై ఉన్న నమ్మకానికి నిదర్శనమని అన్నారు. రాబోయే రోజుల్లో పార్టీని మరింత బలోపేతం చేసేందుకు ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా పనిచేయాలని, ప్రజా సమస్యల పరిష్కారం కోసం ముందుండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, 23వ వార్డు యువత తదితరులు పాల్గొన్నారు.

ప్రీ ప్రైమరీ ఇన్స్ట్రక్టర్ ఉద్యోగిని వెంటనే నియమించాలని ఎమ్మెల్యేకు వినతి

నరసింహుల పేట సెప్టెంబర్ 6 ప్రభాతవార్త :

ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాల బలోపేతం కోసం ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు నాణ్యతమైన విద్య బోధించేందుకు ప్రభుత్వం పాఠశాల అభివృద్ధికి పత్రిక నిధులు ప్రత్యేక బోధన ఉపాధ్యాయులను కేటాయించడం జరిగిందని దీనిలో భాగంగా నరసింహుల పేట మండలం వంతడుపుల గ్రామం ఎంపీ యుపిఎస్ పాఠశాలలో ప్రైమరీ ఇన్స్ట్రక్టర్ను ఎంపిక చేయడం నియమించడం జరిగిందని అయినప్పటికీ ఆగస్టు 17 నుండి అన్ని ప్రభుత్వ పాఠశాలలో ఇన్స్ట్రక్టర్ల విధుల్లో చేరినప్పటికీ నేటి వరకు కూడా మా గ్రామంలో ఇన్స్ట్రక్టర్ విధులకు హాజరు కాలేదని ఇప్పటికైనా విద్యార్థుల సంక్షేమ దృష్టిలో పెట్టుకొని ఇన్స్ట్రక్టర్ తక్షణమే నియమించాలని పేరెంట్స్ కమిటీ తల్లిదండ్రులు ఎమ్మెల్యేకు వినతి పత్రాన్ని అందజేశారు.

గంజాయి నిర్మూలనపై కవితల ఆహ్వానం

- గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో

గీసుగొండ సెప్టెంబర్ 6 ప్రభాతవార్త: తెలంగాణ గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ (సెర్ప్) ఆధ్వర్యంలో యువతపై గంజాయి ప్రభావం డ్రగ్స్ మాఫియా అంశంపై యుద్ధం మొదలైంది అనే శీర్షికతో ఈ నెల 22 ఉదయం 9 గంట లకు వరంగల్ రాష్ట్ర స్థాయి యువ కవి సమ్మేళనం నిర్వహించనున్నారు. 18 45 ఏళ్ల వయసు వారి నుంచి కవితలను ఆహ్వానిస్తున్నట్లు సెర్ప్ కమ్యూనిటీ కోఆర్డినేటర్ బొజ్జ సురేశ్ తెలిపారు. కవితలను ఈ నెల 22 వ తేదీలోగా 20 నుంచి 22 పంక్తుల్లో రాసి 8008200870 నెంబర్ కు పంపాలని కోరారు.

అంబేడ్కర్ విగ్రహానికి భద్రత కల్పించాలి...

- దళిత సంఘాల డిమాండ్

- మహదేవపూర్ సీఐ పేరిట సిబ్బందికి వినతిపత్రం అందజేత..

మహాదేవపూర్, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త :

కాటారం డివిజన్ దళిత సంఘాల ఆధ్వర్యంలో, అన్నారం గ్రామ సర్పంచ్ నీర్ల ప్రభాకర్ నేతృత్వంలో ఆదివారం మహదేవపూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ పేరిట సిబ్బందికి వినతిపత్రం అందజేశారు. అన్నారం మూలమలుపు కాళేశ్వరం ఎక్స్ రోడ్డు వద్ద నెలకొల్పిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేడ్కర్ విగ్రహాన్ని కొందరు దుండగులు తొలగించే లేదా ఎత్తుకెళ్లే అవకాశం ఉందని దళిత సంఘాల నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ విగ్రహానికి తక్షణమే తగిన పోలీసు భద్రత కల్పించాలని, విగ్రహ తొలగింపునకు కుట్ర పన్నుతున్న వారిపై సమగ్ర విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కుట్ర వెనుక పాత్రధారులు బయటకు కనిపిస్తున్నప్పటికీ, సూత్రధారులు మాత్రం దుద్దిల్ల కుటుంబ సభ్యులేనని నాయకులు ఆరోపించారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ తక్షణమే స్పందించి విగ్రహ రక్షణకు అవసరమైన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ నీర్ల ప్రభాకర్, సీనియర్ దళిత నాయకులు వేమూరి జక్కన్న, సంపత్ మహారాజ్, గోల్కొండ కిరణ్, బిఆర్ఎస్ కాటారం మండల అధ్యక్షులు జోడు శ్రీనివాస్, జక్కు శ్రావణ్, దిల్లీ రాజు, మహిళా నాయకురాళ్లు చంద్రకళ, అరుణ, నాయకులు కొండ గొర్ల వెంకటస్వామి, బొడ్డు రాజబాబు, అటుకాపురం మల్లేష్, అటుకాపురం రాజేష్, పాలిక గణపతి, వేమూరి తిరుపతి రెడ్డి, పానుగంటి సంతోష్, పెంచిక గట్టయ్య, చుదారి పోచయ్య, పెంచిక మహేష్, పాగే వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

అరవింద ప్రిన్సిపాల్‌కు అభినందన

గూడూరు, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త: మండల స్థాయి ఉత్తమ

ఉపాధ్యాయ అవార్డుకు ఎంపికైన స్థానిక అరవింద విద్యాలయ ప్రిన్సిపాల్ పింగిలి శ్రీనివాస్ ను బిజెపి నాయకులు అభినందించారు. ఈ మేరకు ఆదివారం ఆయనను కలిసిన నాయకులు శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. భవిష్యత్తులో విద్యారంగానికి మరింత సేవ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు రాస మల్ల వెంకటేశ్వర్లు, గుగులోతు రాంబాబు, చెల్వూరి శ్రీశైలం, పడాల నాగరాజు, దేసు సురేష్, సంపత్, రాజు, అనిల్ పాల్గొన్నారు.

పెయింటర్స్ అసోసియేషన్ కమిటీ ఎన్నిక

కొత్తగూడ, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త: పెయింటర్స్ అసోసియేషన్

మండల కమిటీ ఎన్నికను స్థానిక గ్రామపంచాయితీ ప్రాంగణంలో నిర్వహించారు.గౌరవ అధ్యక్షులుగా తాటి సుదర్శన్ , అధ్యక్ష, కార్యదర్శులుగా మల్లెల సతీష్, గూడెల్లి రవి, ఉపాధ్యక్షులుగా వంక సునీల్, తాటి ప్రవీణ్, కోశాధికారిగా జాడి నవీన్, సహాయ కార్యదర్శులుగా ముత్యాల కిరణ్, చెన్నూరి దేవేందర్, సభ్యులు కుంజ కిరణ్, రాజశేఖర్, ముత్యాల ఉమేష్, వంగురి సాగర్ లను ఎన్నుకున్నారు.

ఉపాధ్యాయురాలికి సన్మానం

కేసముద్రం, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త:

మండలంలోని ఉప్పరపల్లి లాల్ బహుదూర్ స్కూల్ ఉపాధ్యాయురాలు ఏసల్ల స్పందనను ఆదివారం ట్రాస్మా ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. దంతాలపల్లి అక్షర హైస్కూల్లో నిర్వహించిన కార్యక్రమంలో ప్రైవేటు పాఠశాలల ఉపాధ్యాయుల సన్మాన కార్యక్రమంలో భాగంగా జిల్లా అధ్యక్షులు చిర్ర ఏకాంతం గౌడ్ ఉత్తమ ఉపాధ్యాయురాలు గా గుర్తించిన ఏసల్ల స్పందనను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీకి ఆకర్షితులై చేరుతున్న వివిధ పార్టీ నాయకులు

- పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి

సంగెం, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త:

కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బిఆర్ఎస్, బీజేపీ నాయకులు స్వచ్ఛందంగా కాంగ్రెస్ పార్టీలోకి చేరుతున్నారని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు. గ్రేటర్ వరంగల్ 16వ డివిజన్ పరిధిలోని కీర్తి నగర్‌కు చెందిన పలువురు బిఆర్ఎస్, బీజేపీ నాయకులు శనివారం ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి ఆయన పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. అనంతరం ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ... ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని తెలిపారు. ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పాలన సాగుతుండటంతో కాంగ్రెస్ పార్టీపై ప్రజల్లో నమ్మకం రోజురోజుకూ పెరుగుతోందని పేర్కొన్నారు. పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికీ సముచిత గౌరవం, ప్రాధాన్యత కల్పిస్తామని హామీ ఇచ్చారు. రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసేందుకు నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు బొద్దిరెడ్డి ప్రభాకర్, వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు కొండేటి కొమరారెడ్డి, కాంగ్రెస్ పార్టీ 16 వ డివిజన్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి 58వ జన్మదిన వేడుకలు

ప్రభాతవార్త సుబేదారి: హన్మకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి 58వ జన్మదిన వేడుకలు ఆదివారం (ఈరోజు) అత్యంత ఘనంగా జరిగాయి. హనుమకొండ సుబేదారిలోని రామకృష్ణ కాలనీలో గల ఆయన నివాస గృహం వద్ద అభిమానులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఈ వేడుకలను వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనకు పూలమాలలు వేసి, శాలువాలతో ఘనంగా సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

దళిత కుటుంబాల ఆర్థిక స్వావలంబనే లక్ష్యం

- ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి

- పరకాల ఇందిరా మహిళా డెయిరీ ద్వారా 40 వేల కుటుంబాలకు లబ్ధి

- 167 మంది లబ్ధిదారులకు పాడి గేదెల మంజూరు పత్రాల పంపిణీ

సంగెం,ప్రభాతవార్త: దళిత కుటుంబాలు ఆర్థిక స్వావలంబన సాధించి, స్వయం ఉపాధి ద్వారా తమ ఆదాయాన్ని పెంచుకోవడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్‌రెడ్డి అన్నారు. గీసుగొండ సంగెం మండలాలకు చెందిన దళిత కుటుంబాలకు పాడి గేదెల యూనిట్ల మంజూరు పత్రాలను ఆయన ముఖ్య అతిథిగా హాజరై పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మొత్తం 167 యూనిట్ల మంజూరు పత్రాలను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వం మహిళల సంక్షేమం, ఆర్థిక పురోగతికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. రాష్ట్రంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా మార్చాలనే లక్ష్యంతో ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. పరకాల ఇందిరా మహిళా డెయిరీ ద్వారా రాబోయే రెండేళ్లలో 40 వేలకుపైగా కుటుంబాలను సభ్యులుగా చేర్చుకుంటామని, ప్రతి కుటుంబానికి రెండు పాడి గేదెలను అందించేలా చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. పాడి పరిశ్రమ కేవలం ఒక పథకం మాత్రమే కాదని, నిరంతర ఆదాయాన్ని ఇస్తూ కుటుంబాలకు దీర్ఘకాలిక ఆర్థిక భరోసా కల్పిస్తుందని పేర్కొన్నారు. లబ్ధిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలని పిలుపునిచ్చారు. కాగా, కార్యక్రమానికి ముందు పశువైద్యులు లబ్ధిదారులకు పాడి గేదెల పెంపకంపై ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. పశువులకు అందించాల్సిన పోషకాహారం, వ్యాధుల నివారణ చర్యలు, టీకాల ప్రాముఖ్యత మరియు వాతావరణ మార్పుల సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవసరమైన సూచనలు, సలహాలు అందించారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపీడీవో రవీందర్, సంగం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఇంద్ల రవికుమార్, మాజీ అధ్యక్షుడు సిహెచ్ మాధవరెడ్డి, వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కందకట్ల నరహరి, వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ రుద్ర ప్రసాద్,ఏ. నాగరాజు, జిల్లా నాయకులు జనగం రమేష్, సర్పంచులు కరుజుగుత్త గోపాల్, బి.సదయ్య, ఉప సర్పంచ్ ఎస్. ప్రవీణ్,డైరెక్టర్ నరసింహ నాయక్, మాజీ సర్పంచ్ విలాసాగరం, వెంకటేశ్వర్లు, నాయకులు గుండా నాగ మురళి, ఇంటికాల రాములు,స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ నాయకులు మరియు లబ్ధిదారులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఉద్యోగం ఇచ్చి ఆదుకోండి..

- ఓ కళాకారుడి వేడుకోలు

గూడూరు, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త:



తన జానపద కళలతో ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల ప్రచారం చేయడమే కాకుండా తెలంగాణ మలిదశ ఉద్యమంలో చురుకుగా పాల్గొన్న తనను ఉద్యమ కళాకారుడుగా గుర్తించి ప్రభుత్వ ఉద్యోగం కల్పించి తమ కుటుంబాన్ని ఆదుకోవాలని గూడూరుకు చెందిన కళాకారుడు జన్ను సారయ్య విజ్ఞప్తి చేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో కళాకారుడిగా వేదికలెక్కిన సారయ్య అప్పట్లో పలు ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల ప్రచారాల్లో పాల్గొని పల్లె సుద్దులు, పాటలు, నృత్యాలు, ఏకపాత్రాభినయాల ద్వారా ప్రజలను ఆకట్టుకున్నాడు. ఆ తరువాత తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు కోరుతూ కొనసాగిన మలిదశ ఉద్యమంలో జేఏసీల ఆధ్వర్యంలో నిర్వహించిన ధూంధాంలలో పాల్గొని సారయ్య తన ప్రత్యేకతను చాటుకున్నాడు. రాష్ట్ర ఏర్పాటు తర్వాత ఉద్యమ కళాకారులను గుర్తించి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కలిగిస్తున్న క్రమంలో ఉద్యమంలో కళా ప్రదర్శనలతో పాటు రాస్తారోకోలు, ధర్నాలు, పాదయాత్రలు, వంట వార్పు, సకలజనుల సమ్మె, హైదరాబాదులో నిర్వహించిన మిలియన్ మార్చ్, సాగరహారం, రైలు రోకో వంటి కార్యక్రమాలలో పాల్గొన్న తనను ఉద్యమ కళాకారుడిగా జేఏసీ కూడా గుర్తించిందని సారయ్య తెలిపాడు. దీనిని దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం తనకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించి తమ కుటుంబాన్ని అందుకోవాలని సారయ్య విజ్ఞప్తి చేశాడు.

నేటి నుండి ఎస్జిఎఫ్ క్రీడలు

కొత్తగూడ, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త: కొత్తగూడ మండలంలో ఈనెల 7 నుండి రెండు రోజులపాటు స్కూల్ గేమ్ ఫెడరేషన్ క్రీడలు నిర్వహించనున్నట్లు ఎంఈఓ లక్ష్మీనారాయణ తెలిపారు. కొత్తగూడలో నిర్వహించిన మండల వ్యాయామ ఉపాధ్యాయుల కోఆర్డినేషన్ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎస్జిఎఫ్ మండల స్థాయి అండర్ 14, అండర్ 17బాలబాలికల కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ క్రీడా ఎంపికలు 7, 8 తేదీలలో కొత్తగూడ క్రీడా ప్రాంగణంలో ఉదయం 9 గంటల నుండి నిర్వహించడం జరుగుతుందనారు. ఈ ఎంపికలో పాల్గొనే క్రీడాకారులు తమ అర్హతల ధ్రువీకరణ పత్రాలతో హాజరు కావాలన్నారు. సమావేశంలో మండల ఆర్గనైజయింగ్ సెక్రెటరీ విజయలలిత, జోన్ కార్యదర్శి లక్ష్మి, స్పోర్ట్స్ అధికారి కొమ్మాలు, వ్యాయామ ఉపాధ్యాయులు మాధవి, దేవేందర్, వెంకన్న, రజిత, మోనిక, శ్వేత, సుమలత పాల్గొన్నారు.

లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి

కొత్తగూడ, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త :

పోలీస్ స్టేషన్‌లో వివిధ కేసుల్లో నమోదై రాజీ పరిష్కారానికి అవకాశం ఉన్న కేసుల పరిష్కారం కోసం ఈనెల 12న నిర్వహిస్తున్న లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలని ఎస్సై రాజకుమార్ కోరారు.చిన్న చిన్న వివాదాలు జీవితాంతం శత్రుత్వాలకు దారితీయకుండా, ఇరువర్గాలు పరస్పరం మాట్లాడుకుని రాజీ మార్గంలో కేసులను పరిష్కరించుకోవాలని, కోర్టుల చుట్టూ తిరగడం కంటే కక్షలు మరిచి, రాజీపడి, సంతోషంగా జీవించడం ఎంతో మంచిదన్నారు. అర్హత ఉన్న కేసులకు సంబంధించిన ఇరువర్గాలు లోక్ అదాలత్‌కు హాజరై తమ కేసులను పరిష్కరించుకోవాలని ఎస్సై కోరారు.

వినూత్న ఉత్పత్తులతో స్వయం ఉపాధికి అవకాశాలు

యువత ప్రభుత్వ ప్రోత్సాహకాలను సద్వినియోగం చేసుకోవాలి.. జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి..

ప్రభాతవార్త సుబేదారి:

హనుమకొండ గోపాల్ పూర్ లో అరిస్సా గ్రోత్ ఫార్మ్ మిల్లెట్ పన్నీరు మాన్యూఫ్యాక్చరింగ్ ప్రాసెసింగ్ యూనిట్ ను ప్రారంభించిన జిల్లా కలెక్టర్ మిల్లెట్ ఉత్పత్తులను తయారు చేయడం ద్వారా ఆరోగ్యకరమైన ఆహారాన్ని అందించడంతోపాటు స్వయం ఉపాధి అవకాశాలను మెరుగుపరుచుకోవచ్చని జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి అన్నారు. ఆదివారం హనుమకొండ గోపాల్ పూర్ జవహర్ కాలనీలో ఐఐఎంఆర్ న్యూట్రి హబ్ ప్రోత్సాహంతో ఉజ్వల చంద్రగిరి అనే యువతి ఎంటర్ప్రెన్యూషిప్ లో భాగంగా నెలకొల్పిన అరిస్సా గ్రోత్ ఫార్మ్ మిల్లెట్ పన్నీరు మాన్యూఫ్యాక్చరింగ్ ప్రాసెసింగ్ యూనిట్ ను జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఉత్పత్తి యూనిట్ కు సంబంధించిన వివరాలను ఎంటర్ప్రెన్యూరర్ ఉజ్వలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. హనుమకొండలో దేశంలోనే తొలిసారిగా ప్లాంట్ బేస్డ్ మిల్లెట్ పన్నీర్ తయారీ యూనిట్ ఇది అని, ఈ యూనిట్‌లో పాల ఉత్పత్తులతో కాకుండా మొక్కల నుంచి లభించే ప్రోటీన్‌ను ఉపయోగించి నాన్‌డెయిరీ మిల్లెట్ పన్నీర్, మిల్లెట్ బాసుంది తయారు చేస్తామని తెలిపారు. ఆరోగ్యకరమైన, పోషక విలువలతో కూడిన ప్రత్యామ్నాయ ఆహార ఉత్పత్తుల తయారీకి ఈ యూనిట్ దోహదపడుతుందన్నారు. ఈ పరిశ్రమ ఏర్పాటుకు హైదరాబాద్ రాజేంద్రనగర్‌లోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మిల్లెట్ రీసెర్చ్ (ఐలీఆర్) ఆర్కేవీవై రాఫ్తార్ కార్యక్రమం ద్వారా స్థాపించినట్లు పరిశ్రమ నిర్వాహకురాలు ఉజ్వల కలెక్టర్ కు వివరించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి మాట్లాడుతూ మిల్లెట్ ఆధారిత ఉత్పత్తుల తయారీలో ఐఐఎంఆర్ వంటి సంస్థల సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకుని కొత్త ఉత్పత్తులను అభివృద్ధి చేయాలని సూచించారు. ఆహార శుద్ధి (ఫుడ్ ప్రాసెసింగ్) పరిశ్రమలకు ప్రస్తుతం విస్తృతమైన డిమాండ్ ఉందని, నిరుద్యోగ యువత కొత్త పరిశ్రమల ఏర్పాటుతో స్వయం ఉపాధి సాధించాలని తెలిపారు. మిల్లెట్ ఉత్పత్తుల తయారీ రంగంలో మహిళలు, యువతకు స్వయం ఉపాధి, స్వయం ఆర్థిక సాధికారతకు విస్తృత అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు. ప్రభుత్వం అందిస్తున్న వివిధ ప్రోత్సాహకాలు, పథకాలను సద్వినియోగం చేసుకుని ఉపాధి అవకాశాలను సృష్టించుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మిల్లెట్ రీసెర్చ్ న్యూట్రి హబ్ కు చెందిన డాక్టర్ జె.స్టాన్లే , జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ నవీన్ కుమార్, న్యూట్రిహబ్ బృందం, తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఐఆర్ స్టేషన్‌ను పరిశీలించిన కలెక్టర్

నర్సంపేట, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త

మండలంలోని లక్ష్మీపల్లిలో జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో నిర్వహిస్తున్న ఎస్ఐఆర్ పై ప్రత్యేక అవగాహన నిర్వహిస్తున్న పోలింగ్ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా స్పెషల్ కంపెయిన్ డే లో పోలింగ్ కేంద్రాలలో ఎస్ఐఆర్ ప్రక్రియ నిర్వహణ, పనితీరును కలెక్టర్ పరిశీలించారు. ఓటర్లకు అందిస్తున్న సేవలు, సంబంధిత దరఖాస్తులు మరియు ప్రక్రియ పురోగతిపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని నిబంధనలకు అనుగుణంగా, ఫారం 6,7,8 లను అందుబాటులో ఉండేలా చూడాలని, నిర్దేశించిన సమయంలో ప్రజలకు అందుబాటులో ఉంటూ, ఎలాంటి లోపాలకు తావులేకుండా నిర్వహించాలని సంబంధిత అధికారులకు సూచించారు. ప్రజలకు అవసరమైన సమాచారం అందిస్తూ, వారి సందేహాలను నివృత్తి చేసి ప్రక్రియను సజావుగా పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. శని,ఆదివారాల్లో నిర్వహించినాఎస్ఐఆర్ ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించనైనదని, మళ్ళీ ఈ నెల 12,13 తేదీలలో కుండా ఎస్ఐఆర్ పై ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వారు పేర్కొన్నారు. ఈ అవగాహాన్ని ఏదేని సందేహాలు ఉన్న ఓటర్లు ఉపయోగించు కోవాలని వారు అన్నారు. ఈ ప్రత్యేక అవగాహన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వెంట నర్సంపేట ఆర్డీవో ఉమారాణి, నర్సంపేట తహసిల్దార్ రవిచంద్ర రెడ్డి తదితరులు ఉన్నారు.

నాగారం తండాలో మహిళ పుస్తెలతాడు అపహరణ

బయ్యారం,ప్రభాతవార్త,సెప్టెంబర్6:

బయ్యారం మండలంలోని నర్సా తండా గ్రామపంచాయతీ పరిధిలోని నాగారం తండాలో శనివారం ఆరు బయట నిద్రిస్తున్న గిరిజన మహిళ పుస్తెలతాడు దొంగలు అపహరించి నట్లు గ్రామ సర్పంచ్ గుగులోత్ ప్రేమలత సేవాలాల్ తెలిపారు.వారు తెలిపిన వివరాల ప్రకారం బానోత్ కిషన్ నాయక్ భార్య ఉప్పమ్మ శనివారం రాత్రి ఇంటి ముందు రేకుల క్రింద నిద్రిస్తున్న సమయంలో సుమారు రాత్రి 2 గంటల సమయంలో దొంగలు మహిళ మెడలోని బంగారు పుస్తెలతాడును కత్తిరించి అపహరించినట్లు బాధితురాలు ఉప్పమ్మ తెలిపారు.పుస్తెల తాడు మూడు తులాలు ఐదు గ్రాములు ఉంటుందని వారు తెలిపారు.ఆదివారం బాధిత మహిళ ఉప్పమ్మ ఫిర్యాదు మేరకు బయ్యారం పోలీసులు దర్యాప్తు చేస్తున్నట్లు సమాచారం.

గురువులే సమాజ భవిష్యత్‌కు మార్గదర్శకులు

- ఎమ్మెల్యే కడియం శ్రీహరి

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

గురువులే సమాజ భవిష్యత్తును నిర్మించే శిల్పులని, ప్రభుత్వ పాఠశాలలను మరింత బలోపేతం చేయాలని స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. ఆదివారం జనగామ కలెక్టరేట్‌లో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకుని గురుపూజోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందించేందుకు ఉపాధ్యాయులు కొత్త సాంకేతిక పరిజ్ఞానాన్ని నేర్చుకుని విద్యార్థులకు అందించాలని సూచించారు. విద్యార్థుల భవిష్యత్తును కాపాడటంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమన్నారు. అనంతరంజిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా మాట్లాడుతూ విద్యార్థి జీవితంలో నిజమైన మార్పుకు ఉపాధ్యాయుడే మార్గదర్శి అని పేర్కొన్నారు. జనగామ జిల్లా విద్యాశాఖ పనితీరును అభినందిస్తూ, ఉపాధ్యాయుల కృషితో జిల్లాకు మంచి ఫలితాలు

సాధ్యమయ్యాయని తెలిపారు.జిల్లాలో విశిష్టసేవలు అందించిన 25మంది ఉత్తమ ఉపాధ్యాయులను శాలువాలతో సన్మానించి, జ్ఞాపికలు, ప్రశంసాపత్రాలను అందజేశారు. కార్యక్రమంలో విద్యాశాఖ అధికారులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

రైతుల చిరకాల స్వప్నం నెరవేరుతున్న వేళ

-పాఖాల వాగుపై పూర్తికావస్తున్న బ్రిడ్జి, చెక్‌డ్యామ్ నిర్మాణం

-బ్రిడ్జి నిర్మాణంతో పెరిగిన భూముల ధరలు

-పదివేల ఎకరాల ఆయకట్టు రైతులకు మేలు

-తగ్గనున్న దూర భారం, తీరనున్న కష్టాలు

-హర్షాతిరేకం వ్యక్తం చేస్తున్న రైతన్నలు

చెన్నారావుపేట- ప్రభాతవార్త:

శాశ్వత బ్రిడ్జి నిర్మాణం కోసం ఎదురు చూసిన రైతన్నల చిరకాల స్వప్నం నెరవేరుతుండటంతో మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల రైతన్నలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. వర్షాకాలం వచ్చిందంటే ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని వాగు దాటే రైతులకు బ్రిడ్జి నిర్మాణంతో కష్టాలు తొలగిపోనున్నాయి. వాగులో ఎంతో మంది గల్లంతై ప్రాణాలు కోల్పోగా కష్టాలు ఎప్పుడు తీరుతాయో అని ఎన్నో ఏండ్లుగా ఎదురుచూసిన రైతులకు బ్రిడ్జి నిర్మాణం పూర్తి కావస్తుండటంతో కష్టాలు తొలగిపోయి భూముల రేట్లు అమాంతం పెరగడంతో సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

-గతంలో వగు దాటేందుకు రైతుల అష్టకష్టాలు...

కాగా మండల కేంద్రం చెన్నారావుపేట, ఖానాపురం మండలం రంగాపురం గ్రామాలను వేరు చేస్తూ పాఖాల వట్టెవాగు ప్రవహిస్తుంటుంది. పాఖాల నుండి మొదలైన వాగు ముగ్ధంపురం ఊర చెరువు నీటితో పాటు చెన్నారావుపేట

తిమ్మరాయినిపహాడ్ పాపయ్యపేట, గూడూరు, మహబూబాబాద్ మీదుగా మున్నేరువాగులోకి ప్రవహిస్తుంటుంది. కాగా వాగు రెండు వైపుల మొత్తం పంట పొలాలే సాగవుతుంటాయి. ప్రతియేటా వర్షాకాలం వచ్చిందంటే రైతులు అష్టకష్టాలు పడుతుంటారు. ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని వాగు దాటాల్సిన పరిస్థితులు ఉండేవి. దశాబ్దాల క్రితం ఇక్కడ వాగు దాటుతూ గీతా కార్మికులతో పాటు రైతులు పశువులు గల్లంతై ప్రాణాలు కోల్పోయిన పరిస్థితులు ఉన్నాయని రైతులు పేర్కొంటున్నారు.

-గతంలో జీవో వచ్చిన ఎమ్మెల్యే కృషితో నిధులు మంజూరు....

కాగా ప్రభుత్వాలు మారుతున్నా బ్రిడ్జి మంజూరి కాక పోవడంతో రైతులు కష్టాలు తీరవంటూ రైతులు నిట్టూర్చే వారు. కాగా బ్రిడ్జి నిర్మాణం ఇందుకు సంబంధించి గత ప్రభుత్వంలో కేవలం జీవో మాత్రమే వచ్చిందని చెప్పవచ్చు. అలాంటిది ప్రస్తుత ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి బ్రిడ్జి నిర్మాణానికి ప్రత్యేక చొరవ తీసుకున్నారని రైతులు పేర్కొంటున్నారు. ఎమ్మెల్యే కృషితోనే 126 మీటర్ల బ్రిడ్జి చెక్‌డ్యామ్ నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం రూ.14.56 కోట్లు మంజూరి చేసిందన్నారు.

-పదివేల ఎకరాల ఆయకట్టుకు మేలు...

కాగా ఈ బ్రిడ్జి నిర్మాణంతో ఖానాపురం, చెనారావుపేట, మండలాల పరిధిలో సుమారు పదివేల ఎకరాల ఆయకట్టు భూములకు మేలు జరగనుంది. ఈ ప్రాంతంలో చెన్నారావుపేట, జోజిపేట, అక్కలచెడ, ఖాదర్‌పేట, గొల్లబామతండా, కోనాపురం, జోజిపేట పాతముగ్ధంపురం గ్రామాల రైతులు పంటలు సాగు చేస్తుంటారు. అంతేగాక చెన్నారావుపేట సొసైటి పరిధిలో ఉన్నటువంటి రంగాపురం, కొత్తూరు, రాగంపేట గ్రామాల రైతులకు సైతం ఎంతో సౌకర్యంగా ఉండనుంది.

-పూర్తికావస్తున్న నిర్మాణం: ఏఈ సురేష్...

కాగా గత ఏడాది మొదలు పెట్టిన బ్రిడ్జి నిర్మాణ పనులు చెక చెక కొనసాగుతున్నాయి. ప్రస్తుతం చివరి దశకు రాగా మరికొద్ది రోజుల్లోనే పూర్తవుతుందని సంబంధిత ఏఈ సురేష్ ప్రభాతవార్తతో పేర్కొన్నారు. బ్రిడ్జి పూర్తికాగానే వెంటనే చెక్‌డ్యామ్ నిర్మాణ పనులు సైతం చేపడుతామన్నారు. అన్ని పనులు పూర్తికాగానే త్వరలోనే బ్రిడ్జిని ప్రారంభోత్సవం చేస్తామన్నారు.

-పంట భూములకు పెరిగిన డిమాండ్...

కాగా బ్రిడ్జి నిర్మాణంతో ఈ ప్రాంతంలో పంట భూములకు అమాంతంగా ధరలు పెరిగాయని స్థానిక రైతు ఉప్పల వీరస్వామి పేర్కొన్నారు. నిర్మాణ పనులు ఇంత త్వరగా పూర్తవుతాయని అనుకోలేదన్నారు. కాలం అనుకూలిస్తే పాఖాల ఆయకట్టు క్రింద రెండు పంటలు పండిస్తామన్నారు.

-తీరిన రైతుల కష్టాలు....

కాగా బ్రిడ్జి నిర్మాణంతో రైతుల కష్టాలు తీరాయని గ్రామ మాజీ సర్పంచ్ మేకల నర్సయ్య పేర్కొన్నారు. గతంలో వర్షాకాలం వచ్చిందంటే నర్సంపేట ఖానాపురం మీదుగా సుమారు 20 కిలో మీటర్ల ప్రయాణించాల్సి ఉండేదన్నారు. బ్రిడ్జి నిర్మాణంతో ఎంతో సులభంగా పంట భూముల వద్దకు వెళుతున్నామన్నారు.

-ఎమ్మెల్యే దొంతికి ప్రత్యేక కృతజ్ఞతలు....

కాగా బ్రిడ్జి నిర్మాణానికి సహకరించి పట్టుదలతో కృషి చేసిన నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతున్నారని సొసైటి డైరెక్టర్ జున్నుతుల మహేందర్ రెడ్డి పేర్కొన్నారు. బ్రిడ్జి నిర్మాణమే కాక రెండు మండలాలను కలుపుతూ బీటీ రోడ్డు సైతం మంజూరి చేయాలని రైతులు కోరుతున్నారు. రోడ్డు సౌకర్యం లభిస్తే రైతులు ఈ ప్రాంతం నుండి గూడూరు మహబూబాబాద్ వెళ్లేందుకు దూర భారం తగ్గుతుందన్నారు. రైతులు ఈ ప్రాంత ప్రజల సౌకర్యార్థం రోడ్డు మంజూరి అయ్యేలా చూడాలన్నారు.